# వెలమ వైజయంతి

సంపుటి - 29 & 30 సంచిక-6 & 1 నవంబర్ 2019 - ఫిబ్రవరి 2020 వెల రూ.5/-



**శ్రీ కొండూరు రవీందర్ రావు**
చైర్మెన్, టెస్కాబ్



**శ్రీ యాదగిరి సునీల్ రావు**
మేయర్, కరీంనగర్ నగర పాలక మండలి



**శ్రీ తన్నీరు బాపురావు**
సింగిల్ విండో చైర్మెన్, పోతుగల్ సహకార సంఘం



**శ్రీ బల్మూరు ఆనంద్ రావు**
సింగిల్ విండో చైర్మెన్, దుర్శేడ్ సహకార సంఘం



## ఐవా ఆధ్వర్యంలో ...
## జూపల్లి బాలమ్మ కళ్యాణ మండప నిర్వహణ

# శ్రద్ధాంజలి



## శ్రీమతి కల్వకుంట్ల సరోజినీ దేవి గారు

జననం: 1938 మరణం: 12-01-2019

(భర్త: స్వర్గీయ కల్వకుంట్ల అనంత లక్ష్మి కాంతా రావు)

*Retd.Special Public Prosecuter. Anti Corruption Bureau of combined AP.*

మా ఉన్నతిని సదా కాంక్షించిన మా మార్గదర్శికి అశృనివాళి అర్పిస్తూ... మీ

కుమారుడు: ప్రొఫెసర్ కల్వకుంట్ల జీవన్ రావు మరియు కుటుంబ సభ్యులు

**KALVAKUNTLA**

Villa 12 A, Giridhari Villa Onyx, Kismatpur,

Rajendranagar, Hyderabad - 500 086

9652596105 / 9948043048 / 040-29888277

Celebrating
## 26 YEARS OF EDUCATION EXCELLENCE

KIMS Group of Institutions
extends warm wishes to
all the members of
**AKHILA BHARATHA VELAMA SANGHAM**

26 YEARS OF EXCELLENCE

# KIMS GROUP OF INSTITUTIONS

(SPONSORED BY SWETHA & SRIRAMA EDUCATIONAL SOCIETIES)

ESTD.1993

KARIMNAGAR

## KIMS P.G COLLEGE

## KIMS DEGREE & P.G COLLEGE

## SAHAJA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES FOR WOMEN

## KIMS COLLEGE OF HOTEL MANAGEMENT

## KIMS COLLEGE OF LAW

## ROUSSEAU GROUP OF INSTITUTIONS

www.kimscolleges.com



**Dr. PERIYALA RAVINDER RAO**
CHAIRMAN
KIMS GROUP OF INSTITUTIONS



**PERIYALA SAKETH RAMA RAO**
MS (USA), MBA (UK)
VICE CHAIRMAN, KIMS GROUP OF INSTITUTIONS

సంపుటి : 29 & 30 సంచిక : 6 & 1 నవంబర్ 2019 - ఫిబ్రవరి 2020

**Email:** allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
**Website :** www.aiva.org.in


## సంపాదక మండలి

శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు: ప్రధాన కార్యదర్శి ✆ 9581781234
శ్రీ బల్మూరి జగన్మోహన్ రావు : కన్వీనర్ ✆ 9989556804
శ్రీ అర్రాడి దివాకర్ రావు : సభ్యులు ✆ 9391372407
శ్రీ చెన్నమనేని కళ్యాణ్ : సభ్యులు ✆ 9290077444
శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు : సభ్యులు ✆ 9440927917

## కార్యాచరణ కమిటీ

శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC : అధ్యక్షులు
శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు : ఉపాధ్యక్షులు
శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు : ఉపాధ్యక్షులు
శ్రీ గోన రవీందర్ రావు : ఉపాధ్యక్షులు
శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు : ప్రధాన కార్యదర్శి
శ్రీ తన్నీరు బాపు రావు : కోశాధికారి
శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీమతి పుల్లూరు పద్మ : కార్యనిర్వాహక కార్యదర్శి
శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు : మాజీ అధ్యక్షులు

## కార్యవర్గ సభ్యులు

1. శ్రీ రామడుగు సీతారామా రావు
2. శ్రీ వద్దేపల్లి కొండల్ రావు
3. శ్రీ సురభి రవీందర్ రావు
4. శ్రీ మణికొండ కేశవ రావు
5. శ్రీ జువ్వాడి అశోక్ కుమార్
6. శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు
7. శ్రీ సురభి చలపతి రావు
8. శ్రీమతి పానుగోటి జ్యోతి
9. శ్రీమతి కోట్ల వీణ
10. శ్రీ పీచర రామ్మోహన్ రావు
11. శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు
12. శ్రీ బల్మూరి ఆనంద్ రావు
13. శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు
14. శ్రీ చీటి అశోక్ రావు
15. శ్రీ కొత్త భూపతి రావు
16. శ్రీ అయిలేని నర్సింహా రావు
17. శ్రీమతి గోన శ్రీలత
18. శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు



### ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

వెనుక కవర్ : రూ. 9,450/-; 2,3 లోపలి కవర్లు : రూ. 7,350/-; లోపలి పేజి సాదా : రూ. 2,100/-; అరపేజి : రూ. 1,050/-; పావు పేజి : రూ. 525/-; కలర్‌లో పెళ్ళి ఫోటోలు: పేజికి రూ. 4,200/- జిఎస్‌టి 5%తో కలుపుకొని.. (కనీసం నాలుగు కలర్ పేజీలకు ప్రకటనలు లభిస్తే తప్ప కలర్ ప్రింటింగ్ సాధ్యం కాదు)

*D.T.P & Designing:- Upakar 8106130524*


## ముఖచిత్రం : శుభాభినందనలు

### సంచిక- 6&1 / నవంబర్ 2019 - ఫిబ్రవరి 2020


అధ్యక్షులవారి అభిలాష .................... 5
కార్యదర్శిగారి ఆకాంక్ష .................... 6
వైజయంతీయం .................... 7
జూపల్లి బాలమ్మ కళ్యాణ మండపం .................... 8
ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ .................... 9
సంక్రాంతి సంబరాలు .................... 11
వివాహ పరిచయ వేదిక .................... 13
గణతంత్ర దినోత్సవాలు .................... 14
వసతి గృహ వార్షికోత్సవ వేడుకలు .................... 15
ప్రేరణ పుస్తకావిష్కరణ .................... 19
అన్నదాత సుఖీభవ .................... 20
మన రచయితలు .................... 24
జీవన గమనంలో .................... 27
టెస్కాబ్ ఛైర్మెన్‌గా కొండూరి రవీందర్ రావు .................... 28
కరీంనగర్ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు .................... 30
పోతుగల్ సింగిల్ విండో ఛైర్మెన్‌గా తన్నీరు బాపురావు ..... 33
దుర్శేడ్ పరపతి సంఘం ఛైర్మెన్‌గా బల్మూరి ఆనంద్ రావు.. 35
పాస్కల్ పిసిసిఎస్ ఛైర్మెన్‌గా చిక్యాల హరీష్ రావు .......... 36
ఆధ్యాత్మికం .................... 37
ఆణిముత్యం పైడిపల్లి ప్రణయ్ రావు .................... 38
కూచిపూడితో అలరించిన ఐల్నేని త్రిష .................... 39
టిటిడిలో మనవారు .................... 40
గిరిజనుల ఆశాజ్యోతి కమలామనోహర్ రావు .............. 44
సాహితీ-సౌరభం .................... 46
నీలగిరి దివాకర్ రావు దాతృత్వం .................... 47
వార్తలు-విశేషాలు .................... 48
చిరస్మరణీయులు కొండపల్లి అచ్యుత రావు .............. 53
ఆరోగ్య విజ్ఞానం .................... 76
వాస్తు శాస్త్రం .................... 79



### ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

ముద్రించిన వారు : **సూర్యా గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 9849022838, 040-2760 3339
e-mail : jk.suryagraphics@gmail.com



**చిరునామా:**
**'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.



## అధ్యక్షులవారి అభిలాష

**వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ**
**మకర సంక్రాంతి శుభాకాంక్షలు...**

ఇటీవల సంఘపరంగా చేపట్టిన ప్రధాన కార్యక్రమాలలో సంక్రాంతి సంబరాలు, పద్మనాయక వివాహ పరిచయవేదిక కార్యక్రమానికి వెలమ బంధుమిత్రుల నుండి అనూహ్య స్పందన లభించడం నాకెంతో ఆనందాన్ని కలిగించింది.

సంఘ కార్యకలాపాలు పారదర్శకంగా ఉండటానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నాము. నూతన ప్రాజెక్టుల విషయంలో ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో ముందడుగు వేస్తున్నాము. దాతల సంపూర్ణ సహకారాన్ని ఆశిస్తున్నాము. గతంలో మాదిరిగానే ఐవా కార్యక్రమాలకు దాతలు సహకరించే విధంగా కార్యవర్గం తన వంతు కృషి చేస్తూనే ఉంది. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి నరసింహస్వామి దివ్య సన్నిధానంలో చౌల్ట్రీ నిర్మాణం కొరకు శ్రీ తానిపర్తి ప్రశాంత్ రావు విరాళంగా ఇచ్చిన స్థలంలో నిర్మించనున్న వెలమ చౌల్ట్రీకి వైటిడిఏ అనుమతులు సాధించి నూతన భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాము.

అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విదేశాలలోని వెలమ సంఘాలు, వెలమ బంధువుల ఆర్థిక సహకారాన్ని అర్థించేందుకు మా కార్యవర్గం విదేశీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతుందని తెలుపుటకు సంతోషిస్తున్నాను. అలాగే ఈ విద్యాసంవత్సరంలో అడాప్ట్ ది స్టూడెంట్ పథకంలో భాగంగా వెలమ సామాజిక వర్గానికి చెందిన పేదవిద్యార్థుల దరఖాస్తుల స్క్రూటిని కార్యక్రమం పూర్తయ్యింది. దాదాపు 200 మందికి ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరనుంది. 'ఐవా' నుండి ఆర్థిక సహకారం పొందిన విద్యార్థులు వారి విద్యాభ్యాసం పూర్తయి ఉద్యోగాలలో స్థిరపడిన తర్వాత సంఘం ద్వారా తోటి విద్యార్థులకు కూడా వారు తమ సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నాను. వా ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మనాయక వెలమ వివాహ పరిచయవేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెద్దలు వివాహ విభాగం ఛైర్మెన్ శ్రీ తిరుపతి పోతన్ రావు మరియు సబ్ కమిటీ సభ్యులు, వధూవరుల తల్లిదండ్రులు, బంధువులకు నా అభినందనలు.

ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలలో జయకేతనం ఎగురవేసిన వెలమ బంధువులందరికీ నా హృదయపూర్వక శుభాభినందనలు. కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్‌గా ఎన్నికైన శ్రీ యాదగిరి సునీల్ రావు, రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన శ్రీ నడిపెల్లి అభిషేక్ రావు, తూముకుంట మున్సిపాలిటీ ఛైర్మెన్‌గా ఎన్నికైన శ్రీ కారంగుల రాజేశ్వర్ రావులకు నా హార్థిక శుభాభినందనలు.

సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలన్నీ దానగుణం, దయాగుణం కలిగిన దాతల సహకారంతోనే ముందుకు సాగుతాయన్నది నిర్వివాదాంశం. సంఘ మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ బోనాల నిర్మలాదేవి గారి జ్ఞాపకార్థం శ్రీ కాసుగంటి వామన్ రావు ప్రతినెల వివిఎన్ఆర్, బాలికల వసతి గృహానికి ఇతోధిక విరాళాన్ని అందించి, ప్రోత్సహిస్తున్నందులకు వారికి సంఘ కార్యవర్గం తరపున నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మీ తానిపర్తి భానుప్రసాద్ రావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం



## ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలతో ...

ప్రత్యక్ష దైవమయిన శ్రీ సూర్యభగవానుడు మకర రాశిలోకి సంక్రమించే పర్వదినాన్ని మనం మకర సంక్రాంతిగా జరుపుకుంటున్నాము. అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంక్రాంతి సంబరాల' కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి ధన్యవాదాలు. ఈ సందర్భంగా రంగవల్లుల పోటీ కార్యక్రమాలు పద్మనాయక వెలమ మహిళల సృజనాత్మకతను, ఐక్యతను ఇనుమడింపజేశాయనటంలో ఎలాంటి సందేహం లేదు.

వెలమ సంఘాన్ని బలోపేతం చేయడానికి విదేశీ పర్యటనలు చేయడం జరిగింది. ఈ పర్యటనలలో భాగంగా ఆస్ట్రేలియాలోని సిడ్నీ, అమెరికాలోని న్యూజెర్సీ, సీటెల్, బోస్టన్ నగరాలను సందర్శించి వెలమ బంధువులతో ఐవా పటిష్టతకు చేపట్టవలసిన చర్యల గురించి చర్చించడం జరిగింది. ముఖ్యంగా వెలమ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు అండగా నిలువాలన్న సదుద్దేశంతో 'వానా', 'వారధి', 'వా'లాంటి సంస్థలతో సంప్రదింపులు జరిపాము. ఈ సంవత్సరంలో యూకె, న్యూజిలాండ్ దేశాల వెలమ అసోసియేషన్ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించాము.

ఐవా అనుబంధ సంఘాల నుండి అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమానికి వచ్చిన దరఖస్తుల మేరకు 200 పైబడి విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. విద్యాదాన నిధి నుండి దాతల సహకారంతో దాదాపు 35 నుండి 40 లక్షల రూపాయల వరకు ఉపకార వేతనాలు ఇవ్వాలన్న ఆలోచనలో మా కార్యవర్గం ఉంది. విద్యాదాననిధికి తమ దాతృత్వాన్ని ప్రకటిస్తున్న వెలమ బంధుదులందరికీ 'ఐవా' కార్యవర్గం పక్షాన నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మినర్సింహాస్వామి సన్నిధానంలో నిర్మించనున్న వెలమ చౌల్ట్రీ కోసం వై.టి.డి.ఏ. అనుమతులన్నింటిని పొందడం జరిగింది. ప్రసిద్ధశైవ క్షేత్రం, జ్యోతిర్లింగ, శక్తిపీఠం శ్రీశైలంలో ప్రహారి గోడ నిర్మాణం, సంప్ నిర్మాణం పూర్తిచేయటం జరిగింది. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం శ్రీశైలం చౌల్ట్రీ ప్రాంగణంలో 100 కేవి ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించడం జరిగింది.

జూపల్లి బాలమ్మ కళ్యాణ మండపంలో కూడా నూతనంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. హకీంపేటలోని జూపల్లి బాలమ్మ కళ్యాణ మంటపాన్ని మన వెలమ బంధువుల వివాహాది శుభకార్యాలకు నామమాత్రపు అద్దెపై ఇస్తూ ఐవా ఆధ్వర్యంలో నడిపించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

వివాహ పరిచయవేదికల ద్వారా వెలమ బంధువులందరినీ ఒకచోట చేర్చి మన సామాజికవర్గ యువతీ, యువకులకు మంచి సంబంధాలను వెతికి పెట్టడంలో వయోభారాన్ని సైతం లెక్కచేయకుండా శ్రమిస్తున్న వివాహ పరిచయవేదిక ఛైర్మెన్ శ్రీ తిరుపతి పోతన్ రావుగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

నవతరం నేత శ్రీ యాదగిరి సునీల్ రావు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా ఎన్నికైన శుభసందర్భంగా వారికి ఐవా కార్యవర్గం పక్షాన శుభాభినందనలు. అలాగే రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన శ్రీ నడిపెల్లి అభిషేక్ రావు, తూముకుంట మున్సిపల్ ఛైర్మెన్‌గా ఎన్నికైన శ్రీ కారంగుల రాజేశ్వర్ రావు, శ్రీ జమ్మికుంట మున్సిపల్ ఛైర్మెన్ శ్రీ తక్కళపల్లి రాజేశ్వర్ రావులతో పాటు మున్సిపల్ కార్పోరేటర్లు, కౌన్సిలర్లందరికీ నా హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ...

సదా సంఘసేవలో... మీ

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి

# చరిత్ర ఆనవాళ్ళు చెరగొద్దు



తెలంగాణ ప్రాంతంలో పద్మనాయక వెలమ జాతి సంస్కృతి, సంప్రదాయం, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించిన వెలమ సామ్రాజ్యాలు రాచకొండ, దేవరకొండ వీటిపై చరిత్ర పరిశోధన చేయడం సాహసంతో కూడుకున్నది. పైగా చారిత్రక ఆధారాలను సేకరించే క్రమంలో నేర్పు, ఓర్పు ఎంతో అవసరం. వృత్తిరీత్యా వైద్యులుగా ఉంటూ క్షణం తీరికలేని పనిభారంలో మునిగి తేలుతు చరిత్ర పరిశోధన పట్ల ఆసక్తి కనపర్చడం నిజంగా అభినందనీయం. ప్రవాస భారతీయులు పెద్దలు డా॥ పేరాల సుధాకర్ రావు రాచకొండ, దేవరకొండ సామ్రాజ్యాల చరిత్రను వెలమ సామాజిక వర్గ భావితరాలకు గ్రంథరూపంలో అందించి ధన్యజీవులయ్యారు. వారికి శిరస్సు వంచి నమస్కరించక తప్పదు.

దానగుణం, దయాగుణం, పరోపకారానికి ప్రతీకలు పద్మనాయక వెలమలు. పద్మనాయక వెలమ జాతి చరిత్రను శోధించి పుస్తక రూపంలో సాధించిన శ్రీ కోటగిరి బుచ్చినాయన, డా॥ పేరాల సుధాకర్ రావులకు వెలమ వైజయంతి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తుంది.

చరిత్ర ఆనవాళ్ళు కాలగర్భంలో కలిసిపోకుండా ఉండే విధంగాను, రాచకొండ, దేవరకొండ కోటలను మంచి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపాలని సవినయంగా కోరుకుంటున్నాను.

వెలమ వైజయంతి ద్వైమాసిక పత్రిక అనివార్య కారణాల వల్ల జరిగిన ఆలస్యానికి చింతిస్తూ, పెద్ద మనస్సుతో వెలమ బంధువులంతా ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

పత్రికాభివందనాలతో...
మీ
శ్రీకాంత్ రావు పూస్కూరు

**మీ చిరునామా మారితే ఈ క్రింది విధంగా కార్యాలయానికి మీ మారిన చిరునామా తెలుపగలరు.**

ఎల్.ఎమ్. నెంబర్ :
1) పేరు :
2) తండ్రి పేరు :
3) ఇంటి. నెంబరు :
4) వీధి :
5) పట్టణము/గ్రామం :
6) మండలం :
7) జిల్లా / పిన్ కోడ్ :
8) ఫోన్ నెంబరు :

**చిరునామా:**

**'వెలమ వైజయంతి'**

అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి
ఫోన్: 9581781234



# అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో...

# జూపల్లి బాలమ్మ కళ్యాణ మండప నిర్వహణ

అఖిల భారత వెలమ సంఘం ఏర్పడినప్పటినుండి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఎన్నో శాశ్వత ప్రాజెక్టులు చేపట్టి నిర్వహిస్తున్నది. అందులో భాగంగా మనకంటూ ఒక మంచి కళ్యాణ మండపం ఉండాలన్న ఉద్దేశంతో 2008లో హైదరాబాద్, హకీంపేట సమీపంలో ఒక కళ్యాణ మండపాన్ని నిర్మింపజేసింది. అప్పుడు అది పట్టణానికి దూరంగా ఉన్నందున ఆ చుట్టు ప్రాంతాల వారికి అందుబాటులో ఉంటుంది కాబట్టి అక్కడి వారికి బాధ్యత అప్పగిస్తే బాగుంటుందన్న ఉద్దేశంతో గత కొంతకాలంగా లీజుకు ఇవ్వడం జరిగింది. అయితే ఈ మధ్య మనవారు వెళ్లినా అధిక రెంట్ డిమాండ్ చేస్తున్నందున పేద వెలమలకు అందుబాటులో లేకుండా పోయింది. అందుకొరకు దానిని పేద వెలమలకు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచనతో సంఘ అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు తన అభిప్రాయాన్ని సంఘ సమావేశంలో తెలుపగా దానిని సంఘం ఆధ్వర్యంలోనే నడిపిస్తే పేద వెలమలకు సరైన న్యాయం జరుగుతుందని అధ్యక్షుల అభిప్రాయంతో అందరూ ఏకీభవించారు.

అందువలన వెంటనే కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్‌పల్లి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు, శ్రీ గన్నమనేని కృష్ణప్రవీణ్ రావు, శ్రీ మణికొండ కేశవ రావు మరియు శ్రీ పీచర రామ్మోహన్ రావులతో ఒక కమిటీని వేసి బాధ్యతలు అప్పగించారు. మరో కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు ఈ కమిటీకి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు.

ముఖ్యంగా పేద,మధ్య తగరతి వెలమ వారికని ఒక ప్యాకేజీ కూడా నిర్ణయించబడింది. దాని ప్రకారం హాల్ కిరాయి 50,000/-, ఇక చిన్న చిన్న కార్యాలకు మాత్రం కేవలం 25,000/-ల వరకు అవుతుంది. మండపాలు పూర్తి కమర్షియల్‌గా రేట్లు పెంచుతున్నారు. అందుకని ఆ భారం కూడా పేదవారిపై పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో సంఘం సంబంధిత వారితో మాట్లాడి ఒప్పందం చేసుకుంది. దాని ప్రకారం మండపం (3 డిజైన్స్‌లలో) ఇతర అలంకరణలతో కేవలం 45,000/-లకే అవకాశం కల్పిస్తున్నది. ఇంకా ఈ ప్రాంగణంలో కొన్ని ఏసి రూములు కూడా ఉన్నాయి. అవసరమనుకున్న వారు వాటి రెంట్ విడిగా చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో తక్కువ ఖర్చుతో వివాహాన్ని జరిపించుకొని ఆనందంగా తిరిగి వెళ్ళవచ్చు.

*గమనిక:*

ఈ ప్యాకేజి ఇతర సామాజిక వర్గాల వారికి వర్తించదు. వారి రెంట్ వివరాలు ఫోన్ ద్వారా తెలుసుకోగలరు. అయితే ఎవరైనా హాల్‌ను 15 రోజుల ముందే అడ్వాన్స్ ఇచ్చి బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.




## జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ విద్యార్థులకు...

# 2020లో నూతన లక్ష్యాలపై ప్రత్యేక కార్యక్రమం

జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ విద్యార్థులు నూతన సంవత్సరం 2020లో మంచి విజయాలు సాధించేలా చూడాలనే లక్ష్యంతో ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్‌లో భాగంగా డిసెంబర్ 29, 2019న జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఆధ్వర్యంలో "నూతన సంవత్సరం 2020-నూతన లక్ష్యాలు" అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో లైఫ్ కోచ్ మరియు కార్పోరేట్ ట్రైనర్ శ్రీ ఏ. సంగమేశ్వర స్వామి, జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ సబ్ కమిటి ఛైర్మెన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావులు పాల్గొన్నారు. విద్యార్థులు నూతన సంవత్సరం 2020 లో మంచి విజయాలు సాధించాలంటే అందుకు నూతన లక్ష్యాలతో పాటు అందుకు తగిన లక్షణాలను కూడా పెంపొందించుకోవాలని దానికై ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు అన్నారు.

లైఫ్ కోచ్ మరియు కార్పోరేట్ ట్రైనర్





శ్రీ ఏ. సంగమేశ్వర స్వామి విద్యార్థులకు నూతన సంవత్సరం 2020 నూతన లక్ష్యాలు అనే అంశంపై మంచి అవగాహన కల్పించారు. ప్రస్తుత జనరేషన్ విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని, చాలా చిన్న వయసులోనే ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని అన్నారు.

ఏదైనా కంపెనీకి సిఇఓగా పని చేయాలంటే ఒకప్పుడు 40 లేదా 50 సంవత్స రాల వయస్సువచ్చేదాకా వేచి చూడాల్సి వచ్చేదని, కానీ నేటితరం విద్యార్థులు 30 సంవత్సరాలలోపే ఆ స్థాయికి చేరుకుంటున్నారన్నారు.

నాణానికి రెండు వైపులు ఉన్నట్లు గానే ఇలా ఓ వైపు అద్భుత విజయాలు సాధిస్తున్నవారు కనిపిస్తుంటే మరో వైపు ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ వంటి ఉన్నత చదువులు చదివినప్పటికీ సరైన ఉపాధి అవకాశాలు లభించని వారు కూడా గణనీయమైన సంఖ్యలో ఉంటున్నారని గుర్తు చేశారు. సరైన లక్ష్యాలు పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా కష్టించి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చని అనేక ఉదాహారణలతో వివరించారు.

జీవితంలో గొప్ప గొప్పవిజయాలు సాధించాలంటే గొప్ప గొప్ప సూత్రాలను కూడా పాటించాలని అన్నారు. ఇందుకు 4 సి టెక్నిక్కు ఎంత గానో ఉపయోగ పడుతుందని అన్నారు.

4సి అంటే... క్లారిటీ, కాన్ఫిడెన్స్, ఛాయిస్, కంపెనీ.. అని వివరించారు. తాము ఏమి కాదలచుకున్నామనే దాని పై స్పష్టత ఉండాలని, లక్ష్యం అనేది నిర్దిష్టంగా, వాస్తవికంగా ఉండాలని, నిర్ణీత సమయంలో సాధించేలా ఉండాలని తమతమ శక్తి సామర్థ్యాలు గుర్తించి తదనుగుణంగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లక్ష్యాలను సాధించగలమనే ఆత్మవిశ్వాసం, నమ్మకం ఎంతో ముఖ్యమని అన్నారు. తాము ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలకు తగ్గట్లుగా తమ ప్రవర్తన ఉండేలా నిరంతరం ప్రయత్నించాలని అన్నారు. అప్పుడే కలలు వాస్తవ రూపం దాలుస్తాయని అన్నారు.

ఏ లక్ష్యాన్ని సాధించాలన్న అందుకు తగినట్లుగా స్నేహితులను ఎంచుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో కష్టించి పనిచేసే వారి మధ్య ఉన్నప్పుడు లక్ష్యాలను చేరటం సులభమవుతుందని అన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. సమున్నత లక్ష్యాలను నిర్దేశించుకోవటం వాటిని చేరాలని కలలు కనటం అందుకు తగ్గట్టుగా కష్టపడినా వారే జీవితంలో గొప్ప గొప్ప విజయాలు సాధించారని గుర్తు చేశారు.

తమ తమ జీవితాల్లో గొప్ప గొప్ప విజయాలు సాధించిన వారు అందరు నడిచే దారులు గాక కొత్త దారులు వెతుక్కున్న వారేనని, అందుచే సృజనాత్మకంగా ఆలోచించి పని చేయటాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జలగం వెంగళరావు బాలుర వసతి గృహ సబ్ కమిటీ కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు మాట్లాడుతూ విద్యార్థులుగా ఉన్నప్పుడు చెడు స్నేహాలు, అలవాట్లకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకోవాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్‌లో భాగంగా అఖిల భారత వెలమ సంఘం తరపున విద్యార్థులకు అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని నూతన సంవత్సరం 2020లో మంచి విజయాలు సాధించి అటు తల్లిదండ్రులకు ఇటు వెలమ సామాజిక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

చివరగా లైఫ్ కోచ్ మరియు కార్పోరేట్ ట్రైనర్ శ్రీ ఏ. సంగమేశ్వర స్వామిని జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు, కన్వీనర్, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ సురభి చలపతి రావు, వార్డెన్ శ్రీ పొన్నమనేని జగన్‌మోహన్ రావు, విద్యార్థులు శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. •



### ఐవా ఆధ్వర్యంలో నిర్వహించిన...

# మకర సంక్రాంతి సంబరాలు

**మకర సంక్రాంతి రోజున సూర్య భగవానుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. ప్రతి ఏటా జనవరి 14వ తేదీన మకర సంక్రాంతి పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. ఈ పండుగను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో సంక్రాంతిగాను, తమిళనాడులో పొంగల్‌గా జరుపుకొంటారు. అన్నదాతలకు ఇష్టమైన పండుగ. రైతన్నల ఇంట సిరులు కురిపించే పంట చేతికి వచ్చిన తరుణమిది. సంక్రాంతికి ముందు రోజు వచ్చేది భోగి. తర్వాత కనుమ పండుగ. ఈ మూడు రోజులను హిందువులంతా పవిత్రంగా జరుపుకొంటారు. 'ఐవా' ఆధ్వర్యంలో మహిళా సబ్ కమిటీ నేతృత్వంలో ఈ పర్వదినాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.**

సంక్రాంతి పండుగకు ఒక విశిష్టత ఉంది. నూతన సంవత్సర ఆరంభానికి నెల రోజుల ముందునుండే పండుగ హడావిడి ప్రారంభం అవుతుంది. ప్రతి ఇంటిముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో స్వాగతం పలుకుతారు. హరినామ సంకీర్తనలతో హరిదాసులు వేకువ ఝామున ఇంటి గడప తడతారు. గంగిరెద్దులు, కోడి పందాలు, ఎండ్ల పందాలు ఈ పండుగకు కొత్త శోభనిస్తాయి. ఇంటిల్లిపాది తమ జీవనయానంలో ఎక్కడ ఉన్నా పండుగ నాటికి స్వంత ఊర్లకు చేరుకుంటారు. పిండి వంటల తయారీకి నెల రోజుల ముందునుండే హడావిడి మొదలవుతుంది. అరిసెలు, పాకుండలు, సకినాలు, మిఠాయిలు లాంటి ప్రత్యేక వంటకాలను సిద్ధం చేసుకొంటారు. పిల్లాపాపలు పతంగులు ఎగురవేస్తూ కేరింతలు కొడుతుంటారు.





ఒకరకంగా మన తెలంగాణ ప్రాంతంలో పతంగుల పండుగ అని కూడా పిలుస్తారు. సంక్రాంతి రోజు వేకువ ఝామున లేచి తలంటుకుని స్నానం చేసి తెలుగింటి ఆడపడుచులు ముగ్గులు పెడుతుంటే పెద్దవాళ్ళు ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరిస్తారు. కొత్త అల్లుళ్లకు ఈ పండుగ మరీ ప్రత్యేకం. భార్యతో అత్తవారింటికి వెళ్ళడం ఆనవాయితి. పితృదేవతలకు పితృతర్పణాలు కూడా సమర్పిస్తారు. తెలంగాణలోని పల్లెల్లో గోవులను అలంకరించి పూజించటం ఆనవాయితి.

**భోగభాగ్యాల భోగి :** భోగభాగ్యాలు ఇచ్చే పండుగ కనుక దీనిని భోగి అంటారు. మన దేశం ఎక్కువగా వ్యవసాయం పైన ఆధారపడిన దేశం. ఈ పండుగ సమయానికి కొత్త ధాన్యం ఇంటికి చేరుతుంది. డబ్బు కూడా సమకూరుతుంది. దీంతో ఆరుగాలం శ్రమించిన రైతులు సేద తీరి ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకొంటారు. పూర్వకాలం నుండి వస్తున్న కొన్ని ఆచారాల్లో బొమ్మల కొలువు, భోగి మంటలు, భోగిపళ్లు ఇలా ప్రతి దానికి ఓ ప్రత్యేకత ఉంది.

**ఐవా ఆధ్వర్యంలో...** అఖిల భారత వెలమ సంఘం, మహిళా సబ్ కమిటీ సంయుక్తంగా ప్రతి ఏటా 'ఐవా' ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది సైతం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఐవా ప్రాంగణంలో భోగిపళ్ళతో చిన్నారులను ఆశీర్వదించడమే కాకుండా, పాలు పొంగించటం లాంటి కార్యక్రమాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈ పర్వదిన సందర్భంగా 'ఐవా' ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో 'ఐవా' ముగ్గుల పోటీలు కూడా నిర్వహించింది. 'ఐవా' మహిళా సబ్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐవా ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, శ్రీమతి పుల్లూరు పద్మలతో పాటు ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీసురభి చలపతి రావు, శ్రీ మణికొండ కేశవ రావు, శ్రీమతి గోన శ్రీలత, శ్రీమతి కోట్ల వీణ, మహిళా విభాగం ఛైర్‌పర్సన్ శ్రీమతి పడకంటి శర్మిల, శ్రీమతి జగ్గన్న గారి పద్మ, శ్రీమతి మునగాల అరుణ, ఐవా కార్యాలయ సిబ్బంది మరియు జెవిఆర్ బాలురత వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు. •






## అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ...

# వివాహ పరిచయ వేదికకు అనూహ్య స్పందన

అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో చెలికాని అచ్యుతరావు హాలులో నిర్వహించిన వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన లభించింది. జనవరి 19న ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ వేదికలో దాదాపు 70 మంది నూతన వధూవరులు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. నూతన వధూవరుల పరిచయ కార్యక్రమం ఆహుతులను ఆకర్షించింది.

అంతకుముందు వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఐవా అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, వివాహ విభాగం ఛైర్మెన్ శ్రీ తిరుపతి పోతన్ రావు, వైస్ ఛైర్మెన్ శ్రీ జె. సత్యనారాయణ రావు, కన్వీనర్ శ్రీమతి కోట్ల వీణ, కో–ఆర్డినేటర్ శ్రీమతి పుల్లూరి పద్మ, సభ్యులు శ్రీ బి. జగపతి రావు, శ్రీ శాంతపు రావు, శ్రీ వై. ప్రతాప్ రావు, శ్రీమతి హరిప్రియ, శ్రీమతి రమాదేవి, శ్రీమతి డి. అరుణలు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐవా అధ్యక్షులు మాట్లాడుతూ వివాహ సంబంధాలు వెతకటానికి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులకు పద్మనాయక వెలమ వివాహ పరిచయ వేదిక చక్కటి మార్గ నిర్దేశనం చేయడం అభినందనీయమన్నారు. వయోభారాన్ని సైతం లెక్క చేయకుండా సేవాభావమే ఊపిరిగా వివాహ విభాగం ఛైర్మెన్ శ్రీ తిరుపతి పోతన్‌రావు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ విభాగం సబ్ కమిటీ పని తీరు కూడా చాలా బాగుందని కితాబు నిచ్చారు. వివాహ పరిచయ వేదికకు వెలమ బంధువులు స్వచ్ఛందంగా తరలి వచ్చి వారి పిల్లల వివరాలను నమోదు చేయడం నాకెంతో సంతృప్తినిచ్చిందని అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు తెలిపారు.

వివాహ విభాగం ఛైర్మెన్ శ్రీ తిరుపతి పోతన్ రావు, సబ్ కమిటీ కృషిని ఐవా ప్రధానకార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు ప్రశంసించారు. సభ్యత్వం తీసుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచుతున్నామని తమ వద్ద నమోదు చేసుకొన్న వధూవరులు సంబంధాలు కుదిరిన తర్వాత ఆ సమాచారాన్ని వివాహ విభాగానికి అందించాలని కోరారు.

ఈ కార్యక్రమానంతరం దాదాపు 300 మంది ఆహుతులకు భోజన వసతిని కల్పించారు. •





# "ఐవా" ఆధ్వర్యంలో...
# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

హిమాయత్‌నగర్‌లోని 'ఐవా' ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐవా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు జాతీయ పతాకావిష్కరణ గావించి జెవిఆర్ బాలుర వసతి గృహ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఋజువర్తన కలిగి తమ నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా శ్రమించాలన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్యసాధన దిశగా పయనించాలన్నారు. భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథమని, రాజ్యాంగాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాలన్నారు. చట్టం పట్ల గౌరవం, న్యాయంపట్ల విశాసం చూపడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.

అనంతరం జూపల్లి బాలమ్మ బాలికల వసతి గృహంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐవా ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు జాతీయ పతాకావిష్కరణ గావించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో మెలుగుతూ జాతిసేవలో తరించే ప్రయత్నం చేయాలన్నారు. తమ లక్ష్యాల సాధనకు అహర్నిషలు శ్రమించాలన్నారు.

ఈ కార్యక్రమాలలో ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావుతో పాటు ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, శ్రీమతి పుల్లూరు పద్మ,జెబి బాలికల వసతి గృహ సబ్‌కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీమతి తాళ్ళపల్లి విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు శ్రీ సురభి చలపతి రావు, శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు, శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు, శ్రీబల్మూరి జగన్మోహన్ రావు, శ్రీ చీటి అశోక్ రావు, శ్రీమతి పానుగోటి జ్యోతిలతోపాటు పెద్ద ఎత్తున జెవిఆర్ బాలుర, జెబి బాలికల వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిపంపిణీ చేసి పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. •






## కన్నుల పండుగగా.. జెవిఆర్ బాలుర, జెబి బాలికల

# వసతి గృహ వార్షికోత్సవ వేడుకలు-2020

**ఎందరో మేధావులకు ఆశ్రయం కల్పించిన సరస్వతీ నిలయం. మరెందరో జాతి రత్నాలను ఈ పుణ్యభూమికి అందించిన పవిత్ర ప్రదేశం. కుల మతాలకు అతీతంగా, సమానత్వమే ధ్యేయంగా బీదా, బిక్కి విద్యార్థినీ, విద్యార్థులకు లాభాపేక్ష లేకుండా వసతి సౌకర్యం, భోజన వసతి కల్పిస్తు, నగర నడిబొడ్డున ఉన్న జెవిఆర్ బాలుర, జెబి బాలికల వసతి గృహాల వార్షికోత్సవ వేడుకలను 'ఐవా' ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.**

జెవిఆర్ బాలుర జెబి బాలికల వసతి గృహాల వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 15, 2020న ఐవా ప్రాంగణంలో కన్నుల పండుగగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధన అనంతరం జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు తన స్వాగతోపన్యాసంలో భాగంగా అతిథులకు ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతూ 2019-2020 బాలుర వసతి గృహ నివేదికను సమర్పించారు. 21వ శతాబ్దంలో అన్ని రంగాలలోను విపరీతమైన పోటీ నెలకొన్నదని, ఈ పోటీని తట్టుకొని నిలబడాలంటే సబ్జెక్టు జ్ఞానంతో పాటు ఎన్నో నైపుణ్యాలు అవసరమని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్ విద్యార్థులకు వివిధ అంశాలపై ప్రేరణ అందించేలా ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లుగా తెలియజేశారు. ఆయా కార్యక్రమాలలో బాలుర వసతి గృహంతో పాటు బాలికల వసతి గృహ విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రముఖులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ 2020-2021 విద్యా సంవత్సరంలో మరిన్ని స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలకు నాంది పలుకనున్నట్లు తెలియజేశారు.

జూపల్లి బాలమ్మ బాలికల వసతి గృహ సబ్ కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీమతి తాళ్ళపల్లి విజయలక్ష్మి బాలికల వసతి






గృహ నివేదికను సమర్పించారు. విద్యార్థులు భోజన మరియు వసతి సౌకర్యంతో పాటు క్రమశిక్షణతో, కష్టపడి చదువుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లుగా తెలియజేశారు. అఖిల భారత వెలమ సంఘం ఇందుకు అన్ని విధాలుగా సహకరించటాన్ని గుర్తు చేస్తూ అటు సంఘం అభివృద్ధికి ఇటు వసతి గృహాల అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన స్వర్గీయ జలగం వెంగళ్ రావు మొదలు స్వర్గీయ బోనాల కిషన్ రావు వరకు అనేక మందిని ప్రత్యేకంగా గుర్తు చేస్తూ వారి అడుగు జాడల్లో నడుస్తూ వెలమ జాతి అభ్యున్నతికి మనమందరం పునరంకితం కావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ సబ్‌కమిటీ కన్వీనర్, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ సురభి చలపతి రావు మాట్లాడుతూ కృషి, పట్టుదల అనేవి ఆయుధాలుగా చేసుకుంటే జీవితంలో ఓటమి అనేదే ఉండదని, విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి లక్షణాలను అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. వసతి గృహాల అభివృద్ధికి కృషి చేస్తున్న వారందరికీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సంఘం అభివృద్ధికి చేయూతనందిస్తున్న 'వానా'కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ప్రతిష్ఠాత్మకమైన జెవిఆర్ బాలుర వసతిగృహంలో 1991-94 మధ్యకాలంలో విద్యార్థిగా ఉండటంతోపాటు హాస్టల్ సబ్ కమిటీ తరపున విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో పాలు పంచుకొనే అవకాశం దక్కటం తన అదృష్టంగా భావిస్తున్నాని, ఈ ప్రత్యేక కార్యక్రమాల స్ఫూర్తి విద్యార్థుల భావి జీవితాలపై మంచి ప్రభావం చూపుతుందని ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి, జెవిఆర్ హాస్టల్ సబ్‌కమిటీ కో ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు తన సందేశంలో పేర్కొన్నారు.

జూపల్లి బాలమ్మ బాలికల వసతి గృహ సబ్ కమిటీ కన్వీనర్, ఐవా కార్య వర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత మాట్లాడుతూ వెలమ హాస్టల్ చరిత్రలో 2019-2020 విద్యాసంవత్సరం ఒక ప్రత్యేకమైనదిగా అభిప్రాయపడ్డారు. వసతి గృహాలలో ఉంటూ రకరకాల కోర్సులు చదువుకుంటున్న విద్యార్థులకు ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ పేరుతో ప్రతినెలా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీకి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. పర్సనాలిటీకి సంబంధించిన విషయాల్లో విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇప్పించటం ఎంతో సముచితమైనదని వారు అన్నారు. గ్రూప్స్, సివిల్స్ ఇలా రకరకాల పోటీ పరీక్షలలో విజయం సాధించటానికే గాక జీవితంలో మంచి వ్యక్తిత్వ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు పునాది వేస్తాయని అన్నారు.

ఈ సందర్భంగా వసతిగృహాల వార్షికోత్సవ ముఖ్య అతిథి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని రకరకాల సమస్యలపై అవగాహనను పెంచుకోవాలని అన్నారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల లోని సమస్యలు అర్థం చేసుకోవాలని,






ఆయా సమస్యల పరిష్కారానికి తమ జ్ఞానాన్ని, తెలివితేటలను జోడించి సృజనాత్మకమైన పరిష్కా రాలు సూచించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని తెరాస ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యంతోపాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లుగా ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఐఏఎస్ వంటి ఉద్యోగాల గురించే గాక రాజకీయాల గురించి కూడా విద్యార్థులు ఆలోచించాలని సూచించారు. సమాజంలోని పలు సమస్యలపై రాజకీయ నాయకులకు విస్తృతమైన అవగాహన ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

వసతి గృహ వార్షికోత్సవ గౌరవ అతిథి శ్రీ వొలిమినేని నిరంజన్ రావు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో కష్టపడితే ఎదగటానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్నారు. కేవలం పాలనా సంబంధమైన ఉద్యోగాల గురించే ఆలోచించటం సరి కాదని, ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ నిబద్ధతతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, అందుకు తాను కూడా ఒక ఉదాహరణని తెలియజేశారు.

ఈ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొన్న శ్రీమతి కాట్రగడ్డ రంజిత రావు ప్రసంగిస్తూ విద్యార్థి దశలో పొందే జ్ఞానం, నైపుణ్యాలను మించిన సంపద మరొక్కటి ఉండదని, వెలమజాతికి ఎంతో విశిష్ట సేవలందించిన వారిని అనునిత్యం గుర్తుంచుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.

వసతి గృహాల వార్షికోత్సవంలో ఐవా అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు ప్రసంగిస్తూ పట్టుదల, నిబద్ధతతో పని చేసినపుడు అవకాశాలనేవి వాటంతటవే వస్తాయని, అందుకు ఎన్నో దృష్టాంతాలు ఉన్నాయని అన్నారు. తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆకాంక్ష వల్లే శ్రీ నిరంజన్ రావు వంటి ఎందరో వ్యక్తులు మంచి స్థాయికి చేరుకోగలిగారని, శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ లాంటివారు తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొని ప్రత్యేక రాష్ట్ర సాధనలో గౌరవ కేసిఆర్‌తో కలిసి నడవటమే గాక బంగారు తెలంగాణ సాధనలో అలుపెరుగకుండా కృషి చేస్తు






న్నారని, అది మనకెంతో గర్వకారణమైన విషయమని అన్నారు. విద్యార్థులు అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు.

అదేవిధంగా వెలమజాతి అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన పెద్దలందరినీ మనం అనునిత్యం గుర్తుకు తెచ్చుకుంటూ మన జాతి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

వివిధ క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది. అదే విధంగా హాస్టల్‌లో చదివే ప్రతి విద్యార్థి వెలమజాతి గొప్పతనాన్ని తెలుసుకోవాలనే ఆలోచనతో "పద్మనాయక వెలమల చారిత్రక ప్రాధాన్యత" అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక క్విజ్ మరియు వ్యాస రచన పోటీలలో విజేతలకు డాక్టర్ పేరాల సుధాకర్ రావు సమకూర్చిన గ్రంథాన్ని బహుమతిగా అందించారు. సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ అధినేత శ్రీ సి. జగదీశ్వర్ రావు నగదు బహుమతులు స్పాన్సర్ చేశారు.

ఈ కార్యక్రమంలో అతిథులతో పాటు 'ఐవా' అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ గోన రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, ఐవా కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్, శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, శ్రీమతి పుల్లూరు పద్మలతో పాటు జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు, జెబి బాలికల వసతి గృహ సబ్ కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీమతి తాళ్ళపల్లి విజయలక్ష్మి, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ పీచర రామ్మోహన్ రావు, శ్రీ గన్నమనేని క్రిష్ణ ప్రవీణ్ రావు, శ్రీ మణికొండ కేశవరావు, జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు, శ్రీ రామడుగు సీతారామా రావు, శ్రీ ఐల్నేని నర్సింహా రావు, శ్రీమతి కోట్ల వీణ, శ్రీమతి పొనుగోటి జ్యోతి, జెబి బాలికల వసతిగృహ సబ్ కమిటీ కన్వీనర్, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోనె శ్రీలత, జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ సభ్యులు శ్రీ గుడిబండ వినోద్ కుమార్, శ్రీ సురభి వాసుదేవ రావు, శ్రీ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, జెవిఆర్ బాలుర వసతి గృహ కెప్టెన్ అజయ్ బృందం, జెబి బాలికల వసతి గృహ కెప్టెన్ కుమారి జీవన బృందం పాల్గొన్నారు.

చివరగా హాస్టల్ సబ్ కమిటీ తరపున అతిథులకు సన్మానం జరిగింది. శ్రీ రాజా రంగినేని, 'వానా' మెంబర్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు లేదా ఉపాధి కోసం అమెరికాకు వచ్చే విద్యార్థులకు 'వెలమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా' (వానా) తరపున అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

అనంతరం విద్యార్థులు తమ డ్యాన్సులతో సభా ప్రాంగణాన్ని హోరెత్తించారు.

చివరగా బాలికల వసతి గృహ సబ్ కమిటీ కోఆర్డినేటర్, ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి పుల్లూరు పద్మ వందన సమర్పణ చేశారు. తదుపరి హాజరైన సంఘ పెద్దలకు, అతిథులకు, విద్యార్థినీ విద్యార్థులకు షడ్రసోపేతమైన విందు భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది. •






## జెవిఆర్ బాలుర, జెబి బాలికల వసతి గృహ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ...

# 'ప్రేరణ-2020' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఆధ్వర్యంలో 2019-2020 విద్యా సంవత్సరంలో ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ పేరుతో విద్యార్థులకు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాలలోని విషయాలను ఒక ప్రత్యేక సంచిక రూపంలో తీసుకురావటం జరిగింది. హాస్టల్ డే వార్షికోత్సవ ముఖ్య అతిథి శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్ చేతుల మీదుగా ఈ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కన్నుల పండుగగా జరిగింది.

పర్సనాలిటీకి సంబంధించిన అనేక విషయాలలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో విద్యార్థులకు ప్రేరణ, మార్గదర్శకత్వం ఇచ్చి వారిలో స్ఫూర్తిని నింపటం వల్ల జీవితంలో ఏ రంగంలో ప్రవేశించినా అందులో విజయాలు సాధించటానికి అవసరమైన పునాదిని ఇలాంటి కార్యక్రమాలు వేస్తాయని ఈ సందర్భంగా జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలోని విషయాలు విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమైనవిగా భావించి ఒక ప్రత్యేక సంచికగా ముద్రించాలని సంకల్పించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాలన్నింటికి వెన్నుతట్టి ప్రోత్సహించిన ఐవా అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, ఐవా కార్యవర్గ సభ్యులకు జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా ఈ ప్రత్యేక సంచిక ముద్రణకు ఆర్థిక సహాయం చేసిన సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ అధినేత శ్రీ సి.జగదీశ్వర్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమ విలువైన సమయాన్ని వెచ్చించి ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రముఖులందరికీ ఐవా మరియు జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ 2020-2021 విద్యా సంవత్సరంలో మరిన్ని స్ఫూర్తిదాకమైన కార్యక్రమాలకు నాంది పలుకనున్నట్లు తెలిపారు.

21వ శతాబ్దంలో పోటీని తట్టుకొని నిలబడాలంటే ఎంతో జ్ఞానం మరియు నైపుణ్యాలు అవసరమని ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు 'పద్మనాయక వెలమల చారిత్రక ప్రాధాన్యత' అనే అంశంపై ప్రత్యేక క్విజ్, వ్యాస రచన పోటీ నిర్వహించటం, అందులో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొనటం ఎంతో అభినందనీయమని ఐవా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు తమ సందేశంలో పేర్కొన్నారు.

మన జాతి గొప్పతనాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసను విద్యార్థులలో కలిగించేలా 'పద్మనాయక వెలమల చారిత్రక ప్రాధాన్యత'పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం సంతోషించదగిన విషయమని, ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ పేరుతో జెవిఆర్ సబ్‌కమిటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఉపయోగించుకొని ప్రతి విద్యార్థి జీవితంలో విజయం సాధించి వెలమ జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయాలనీ ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు తమ సందేశంలో పేర్కొన్నారు.

'ప్రేరణ 2020'సంచికలోని అంశాలు విద్యార్థులకు అనునిత్యం ప్రేరణను ఇస్తూ తమ జీవితాల్లో సమున్నత విజయాలు సాధించేలా చేయుతనిస్తాయని ఆశిద్దాం.

# 'అన్నదాత సుఖీభవ..!'



ప్రసిద్ధ శైవక్షేత్రం, జ్యోతిర్లింగ శక్తిపీఠం ఒక చోట ఉన్న పుణ్యధామం శ్రీశైలం. ఈ పవిత్ర సన్నిధానంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 20, 21, 22 తేదీలలో దానగుణం, దయాగుణం మూర్తీభవించిన దాత శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు తాంద్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ ప్రాంగణంలో దాదాపు 10 వేల మంది శివభక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం వారి గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనం.

– పొనుగోటి జనార్ధన్ రావు
ఛైర్మెన్, తాంద్రపాపారాయ వెలమ చౌల్ట్రీ

– చెన్నమనేని రామ్మోహన్ రావు
కన్వీనర్,తాంద్రపాపారాయ వెలమ చౌల్ట్రీ

– జువ్వాడి అశోక్‌కుమార్ రావు
కార్యవర్గ సభ్యులు, ఐవా

మహా శివరాత్రి పర్వదినం రోజున ప్రసిద్ధ శైవక్షేత్రం, జ్యోతిర్లింగ, శక్తిపీఠం ఒకేచోట ఉన్న పుణ్యధామం, పావన కృష్ణానది తీరం (పాతాలగంగ)లో ఉన్న ఈ క్షేత్రంలో ప్రతి ఏటా వేలాది మంది శివభక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్న అన్నదాత శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు సామాజిక సేవాతత్ప రులు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి వాస్తవ్యులైన వీరు ప్రతి ఏటా తాంద్ర పాపారాయ వెలమ చౌల్ట్రీలో బస చేసే శివభక్తులకు అన్న ప్రసాద వితరణ కోసం తన స్వంత డబ్బులతో బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. పేద విద్యార్థుల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న శ్రీ కూర్మయ్యగారి కొండల్‌రావు 'ఐవా' అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సైతం తనవంతు సహకారం అందిస్తున్నారు. వీరి కుమారుడు శ్రీ నవీన్‌కుమార్ శాసన మండలి సభ్యునిగా కూకట్‌పల్లి వాసులకు ప్రజాహిత సేవలందిస్తున్నారు. శ్రీ కూర్మయ్య గారి కొండల్‌రావు కుటుంబానికి కూకట్ పల్లి ప్రాంతంలో మంచి పేరుంది.

తాంద్ర పాపారాయ వెలమ చౌల్ట్రీకి రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా కర్నా టక, మహారాష్ట్ర నుండి కూడా శివ భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. శ్రీశై లం సన్నిధానంలో, తాంద్ర పాపారాయ వెలమ చౌల్ట్రీలో శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు సహకారంతో ఉచిత అన్న దాన సౌకర్యాన్ని కల్పిస్తున్నారు.

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్య క్రమంలో శ్రీశైలం చౌల్ట్రీ సబ్ కమిటీ ఛైర్మెన్ శ్రీ పొనుగోటి జనార్ధన్ రావు, 'ఐవా' మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బొంగు సంజీవ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు, శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు కన్వీనర్, వైస్ ఛైర్మెన్ శ్రీ ములుగు శ్రీనివాస్‌రావుతోపాటు శ్రీ రంగినేని నర్సింగ రావు, శ్రీ జువ్వాడి అమరేందర్ రావు, శ్రీ కర్తాల సురేష్ రావులు పాల్గొన్నారు.



# వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి వారి ఆధ్వర్యంలో...
# ఆత్మీయ సర్వసభ్య సమావేశం

ఆ దేవదేవుడు కొలువైన కలియుగ పుణ్యక్షేత్రం తిరుపతిలో వెలమజాతి ఐక్యత, సంక్షేమం కొరకు తిరుపతి వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ అహర్నిషలు కృషి చేస్తున్నది. నవంబర్ 3, 2019న తిరుపతిలో పూజిత రెసిడెన్సీ హాల్లో తిరుపతి వెలమ సంఘ అధ్యక్షులు శ్రీ రంగినేని గోపాల్ రావు అధ్యక్షతన అంగరంగ వైభవంగా నలుదిశల నుండి విచ్చేసిన వెలమ బంధువుల ఆత్మీయఅనురాగాల కలయికతో వెలమ వెల్ఫేర్ అసోసియేషన్, తిరుపతి వారి ఆత్మీయ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్ర, తెలంగాణ ప్రాంత వెలమవారి హృదయాలను ఆకుట్టుకుందనుటలో అతిశయోక్తి లేదు.

శ్రీ కల్లా నాగేశ్వర్ రావు ప్రార్థనా గీతంతో ప్రారంభమైన సభలో ప్రథమంగా స్థానిక శాసన సభ్యులు శ్రీ భూమన కరుణాకర రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి వెలమజాతి ఔన్నత్యాన్ని గురించి తనదైన శైలిలో ప్రశంసించడం చాలా ఆనందాన్ని కలిగించింది.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ముఖ్య అతిథులు అఖిల భారత వెలమ సంఘ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భాను ప్రసాద్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు, కార్యవర్గ సభ్యులు శ్రీ ఐల్నేని నర్సింహా రావు, హైదరాబాద్లోని కూకట్పల్లి శాసన సభ్యులు శ్రీ మాధవరం కృష్ణారావు,





గేయధారావధాన చక్రవర్తి, మాజీ శాసన సభ్యులు, వెంకటగిరి సంస్థానాధీశులు శ్రీ వెలగోటి భాస్కరసాయి కృష్ణ యాచేంద్ర, గ్రేటర్ హైదరాబాద్ వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ రామలింగేశ్వర రావు తదితర ప్రముఖులు వెలమ సామాజికవర్గం యొక్క గొప్పతనాన్ని, ప్రస్తుతం వెలమలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని వాటి పరిష్కార మార్గాల్ని సభికులందరికీ వివరించి వారిని ఆలోచించే విధంగా ఉత్తేజపరిచారు.

పైవారి ఉత్తేజభరితమైన ఉపన్యాసాలతో ఆనాటి వేదిక రసవత్తరంగా సాగింది. అఖిల భారత వెలమ సంఘం అధ్యక్షులు, శాసనమండలి విప్ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు మాట్లాడుతూ తిరుపతిలోని వెలమలు అందరూ కలిసి ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించడం ఇరు రాష్ట్రాల వెలమలు గర్వించాల్సిన విషయమంటూ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వెలమ సంక్షేమ మండలికి 2 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో వెలమ భవనం, కళ్యాణ మండప నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. స్థలం కేటాయించిన వెంటనే అత్యున్నతంగా భవనాన్ని దాతల సహకారంతో నిర్మిస్తామని స్పష్టం చేశారు. వెలమ సంఘం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. దీనిపైన స్పందించిన అక్కడి ఎమ్మెల్యే, టిటిడి మాజీ ఛైర్మెన్ శ్రీభూమన కరుణాకర్ రెడ్డి స్థలం కేటాయింపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కూకట్‌పల్లి శాసనసభ్యులు శ్రీ మాధవరం కృష్ణారావు అసోసియేషన్ వారి ఆత్మీయ ఆహ్వానాన్ని మన్నించి సభకు విచ్చేసి తమ అమూల్యమైన సంభాషణలో భాగంగా... మన రాష్ట్రాలు వేరైనా మనమంతా ఆత్మీయ సోదరభావంతో ముందుకు పయణిస్తూ మన వెలమ జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుపుతూ ఈనాడు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ద్వారా వెలమ జాతి ప్రతిష్ట ప్రపంచానికి తెలిసివచ్చిందని సగర్వంగా వివరిస్తూ, మనమందరమూ చేయి-చేయి కలిపితే తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో వెలమ సంక్షేమ భవనం నిర్మించి తీరుతాం అంటూ అభయమిస్తూ అందరి హృదయాలను రంజింప చేశారు.

గేయధారావధాన చక్రవర్తి, వెంకటగిరి సంస్థానాధీశులు శ్రీ భాస్కరసాయి కృష్ణయాచేంద్రులు తమ అమూల్యమైన వాక్కులతో నేను సైతం మన వెలమ జాతి అభ్యున్నతి కొరకు తనవంతు సహాయ మందిస్తానన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ వెలమ సంఘ అధ్యక్షులు శ్రీ సిహెచ్ రామలింగేశ్వర





రావు ఆంధ్ర-తెలంగాణ వెలమ వారికి అనుసంధాన కర్తగా వ్యవహరించి అందరితో ఆత్మీయ కలయిక ఏర్పరచి నాటి సభావేదికకు మెండైన నిండుదనం సమకూర్చారు. భాగ్యనగరంలోని ప్రముఖులైన ఆత్మీయ బంధువులందరినీ తిరుపతి సమావేశానికి ఆహ్వానం పలుకుటలో ప్రముఖపాత్ర పోషించిన శ్రీ జలగం బాలమురళి, రమేష్‌ల కృషి అభినందనీయం.

తిరుపతి పట్టణంలోని వెలమ కుల ప్రముఖులైన మహామహోపాధ్యాయ డా॥ శ్రీ సముద్రాల లక్ష్మణయ్య వెలమజాతి ప్రాభా వాన్ని ఐకమత్యంలోని విశిష్టతను గూర్చి చక్కగా వివరించడం జరిగింది. శ్రీయుతులు శ్రీ ఆర్.వి. జగ్గారావు, డా॥ శ్రీ రంగినేని కృష్ణయ్యలచే వెలమకులం పుట్టుపూర్వోత్తరాలు మరియు తిరుపతి లో వెలమ సంక్షేమ భవన నిర్మాణ ఆవశ్యకతను గురించి ప్రముఖులందరికి సవివరంగా తెలియజేయడం జరిగింది.

పై కార్యక్రమంలో ప్రముఖులందరి చేతుల మీదుగా తిరుపతి వెలమ సంక్షేమ సంఘ వార్షిక గ్రంథాన్ని ఆవిష్కరించడం జరిగింది. తదుపరి వెలమ కులంలో 2018-19 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమగ్రేడులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందించడం జరిగింది. అందుకుగాను కార్యనిర్వాహక సభ్యులు శ్రీ గోల్కొండ గోవర్ధనం, శ్రీ ఎంవిఎస్ నాగేంద్ర కుమార్, శ్రీ ఆర్.వి. జగ్గారావు,శ్రీమతి సముద్రాల అంజమ్మ, శ్రీ వెలుగులేటి వెంకటేశ్వర్ రావు, శ్రీ సముద్రాల పార్థవనాయుడు తదితరులు నగదును బహుకరించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సముద్రాల విజయబాబు అందించిన సహకారం ఎంతైనా కొనియాడదగినది. ఆంధ్ర-తెలంగాణ, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వెలమ బంధువులకు ఆహ్వానం, ఆతిథ్యం అందించుటలో కోశాధికారి శ్రీయుతులు వెలుగులేటి మురళీరావు, ఉపాధ్యక్షులు శ్రీ కె. జితేంద్ర, సంయుక్త కార్యదర్శి శ్రీ రంగినేని రవిచంద్రల కృషి అనిర్వచనీయం. సభకు విచ్చేసిన దాదాపు 800 మంది సభ్యులకు మధ్యాహ్న విందు భోజనం అందించిన అన్నదాత శ్రీ పాటూరి ధనుంజయ మరియు రుచికరమైన వంటకాలతో వేడివేడిగా తయారు చేయించిన శ్రీ టి. భాస్కర్ రావు సదా అభినందనీయులు.

అధ్యక్షులు శ్రీ రంగినేని గోపాల్ రావు ఆధ్వర్యంలో జరిగిన వార్షిక గ్రంథ ముద్రణలో విషయ సేకరణ గావించుటలో అవిశ్రాంతంగా కృషి చేసిన శ్రీ కల్లా నాగేశ్వర్ రావు, శ్రీ చింతపట్ల శాంతా రావులు సదా ప్రశంసనీయులు. శ్రీ చింతపట్ల శాంతారావు - శ్రీమతి వేముల అరుణల ఆహ్లాదకరమైన యాంకరింగ్ ఉల్లాసంగా సాగింది. ఈ కార్యక్రమం శ్రీ డిఎస్‌పి కల్లా జనార్ధన నాయుడు, శ్రీ కల్లా నాగేశ్వర్ రావు వందన సమర్పణతో ముగిసింది.

**- రంగినేని గోపాల్ రావు**

*అధ్యక్షులు, తిరుపతి వెలమ వెల్ఫేర్ సంఘం*



అఖిల భారత వెలమ సంఘం అధ్యక్షులు, శాసనమండలి విప్ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు మాట్లాడుతూ తిరుపతిలోని వెలమలు అందరూ కలిసి ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించడం ఇరు రాష్ట్రాల వెలమలు గర్వించాల్సిన విషయమంటూ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వెలమ సంక్షేమ మండలికి 2 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో వెలమ భవనం, కళ్యాణ మండప నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. స్థలం కేటాయించిన వెంటనే అత్యున్నతంగా భవనాన్ని దాతల సహకారంతో నిర్మిస్తామని స్పష్టం చేశారు. వెలమ సంఘం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.




# జువ్వాడి దేవీప్రసాద్ గారి ప్రపంచ పర్యాటక కేతనం... విశ్వవిహారం...!

- అయినంపూడి శ్రీలక్ష్మి
కవయిత్రి, ఆకాశవాణి వ్యాఖ్యాత

పుస్తకం హస్తభూషణమే కాదు.. సమస్తప్రపంచ ఆరోగ్య సమాజ పోషకం కూడా. ఒక్కో సిరాచుక్క లక్ష మెదళ్ళను కదిలించగలిగిన శక్తిని అక్షరం మాత్రమే అందించగలుగుతుంది. అలాంటి అక్షరమే విశ్వపర్యాటక చేతనాన్ని కవిత్వంగా అందిస్తే ఎలా ఉంటుందో శ్రీ జువ్వాడి దేవీప్రసాద్ గారి విశ్వవిహార యాత్రా కవితల పుస్తకాన్ని చూస్తే అర్థమవుతుంది.

మనందరికీ తెలుసు.. యాత్రానుభవాల్ని అన్ని భాషల్లోనూ అందరూ అందించారు. దృశ్యమానం చేశారు కూడా. ట్రావెలన్ లైఫ్ గురించి ప్రత్యేకంగా ఓ ఛానలే ఇప్పుడుంది. అప్పట్లో ప్రజల్ని పరిపాలించాలంటే సామాన్య జనాల జీవితాల్ని చూడాలి అంటూ గురుకుల విద్యలో భాగంగా యువరాజుల చేత దేశ సంచారం చేయించేవారు. శ్రీ ఏనుగుల వీరాస్వామి కాశీ యాత్ర, బౌద్ధ జాతక కథలు మనందరికీ తెలిసినవే. 3వ శతాబ్దంలోనే మెగస్తనీస్ 'ఇండికా'ని, గుప్తుల కాలం గురించి హ్యూమాన్ త్సాంగ్ రాసిన విశేషాల్ని కేవలం వారి పర్యాటక ఆసక్తుల వల్లనే మనం తెలుసుకోగలిగాము. అంతెందుకు రామాయణం, భారతంలో కూడా స్వర్గారోహన పర్వం, అరణ్యపర్వాలు అంతా ప్రయాణాలే కదా! గణాధిపత్యం కోసం కుమారస్వామి, వినాయకుడి పోటీ అంతా ప్రయాణమయమే.

మొదటి ప్రయాణికుడు త్రిలోక సంచారి నారదుడుగా మనం చెప్పుకుంటే కోలంబస్ కొత్త అమెరికాని, జేమ్స్ కుక్ ఆస్ట్రేలియాని, వాస్కోడిగామా ఇండియాను పర్యటన వల్లనే కదా కనుక్కున్నారు. అనుకుంటాం కానీ పర్యాటకులు విశ్వప్రేమికులు మాత్రమే కాదు. ప్రపంచ సౌందర్యాన్ని ప్రజలకు అందించే అక్షర సారధులు కూడా. అలా ఇండియాకి వచ్చి బిబిసి కరస్పాండెంట్‌గా పని చేస్తూనే మార్క్‌టుల్లీ ఇండియా అంతా తిరిగి "నో ఫులిస్టాప్ ఇన్ ఇండియా" అనే పుస్తకం రాసి భారత్ గొప్పతనాన్ని కొనియాడారు.

మన భారతదేశంలో మన తెలంగాణ వాసి శ్రీ దేవీప్రసాద్ ఇంతవరకు తెలుగు సాహిత్యంలో ఎవ్వరూ చేయలేనివిధంగా సరికొత్త చరిత్రను సృష్టిస్తూ వచనంలో యాత్రానుభవాల్ని వివరించటమే కాకుండా కవిత్వంలో తన అనుభవాల్ని అక్షరబద్ధం చేశాడు. ఇది సరికొత్త రికార్డ్, ప్రయోగంగా భావించాల్సి ఉంది.

మూడు దేశాల్లో చదువుకొని ఆరు దేశాల్లో ఉద్యోగంచేసి 36 దేశాలు పర్యటించి గత 15 సంవత్సరాలుగా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైదరాబాద్‌లో డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న




ఈ పర్యాటక ప్రేమికుడు అక్షరాన్ని పూజిస్తూ కవిత్వాన్ని శాసిస్తూ రాసిన చక్కటి పుస్తకం ఇది. కానీ ఖర్చు లేకుండా కాలి నొప్పులు రాకుండా, వీసా లేకుండానే అక్షరాల విమానాలెక్కి విశ్వవిహారం చేస్తూ విదేశాలన్నీ చూడాలంటే, విశ్వానుభూతి పొందాలంటే ఈ విశ్వవిహారం చదవాలని ఆచార్య పొట్లూరి సుధాకర్ ముందు మాటలో చెప్పినట్లే.. దృశ్యానుభవంగా అభివర్ణిస్తూ ప్రపంచ విహారిగా తనలోని కవిని పరిచయం చేసిన శ్రీ చీకోలు సుందరయ్య కితాబు ఇచ్చినట్లుగా ఉంటుంది ఈ కవితానుభవం.

నగరాల వర్ణన ఓ వైపు చేస్తూనే అనుబంధాలకు పెద్దపీట వేస్తూ మనవరాళ్ళను, తన ప్రియతమ కవిని తాను తన మనసుతో చూసి మెచ్చిన నాయకులను గురించిన కవితలు కూడా ఇందులో ఉండటం వల్ల ఈ కవి సాహిత్య ప్రయాణం పరిపూర్ణత సంతరించుకుందని నేను భావిస్తాను. కుటుంబం లేనిదే, వ్యక్తిగత ప్రేమానురాగాలు లేనిదే ప్రపంచంలోని ఏ క్రియను మనం ప్రేమించలేము. అందుకే తమ జీవితాల్లోకి అడుగుపెట్టిన 'రేవా'ని ఉద్దేశించి, 'నీ ఆగమనం మామిడి చిగురుల వసంతం.మంచుతెరల చాటు నుండి వచ్చిన నీ కాంతి పుంజం వేల తారల జిలుగులు చూపింది' అంటారు "మిన్నెసోటా స్టార్" కవితలో.

మరో మనవరాలు శ్రీనిఖ మొదటి సారి ఇండియా వచ్చిన సందర్భంలో రాసిన "అమ్మలాంటి సోనారా ఏంజిల్" కవితలో 'మా చిరునవ్వుల చిత్రం ఉషోదయ సుప్రభాతాన వస్తూనే సుగంధాలు పంచింది' అంటారు.

దేశాల కవిత్వంలోకి వెళితే... ప్రతి కవితా ఆణిముత్యమే అనిపిస్తుంది. పిచ్చిరాతలు మసకబారక ముందే రాసుకున్న కాగితాలు చిరిగిపోక ముందే అక్షరబద్ధం చేయాలన్న ప్రయత్నంలో ఈ కవిత్వాన్ని అందిస్తున్నానని కవి ఎందుకు వాంచించాడో కానీ ఇలాంటి అనుభవం మాత్రం తెలుగు పాఠకులకి తొలిసారిగా అనిపిస్తుంది. ప్రతి కవితా ఆలోచింపజేస్తుంది. మనల్ని కూడా ఆ దేశానికి వేలుపట్టి తీసుకెళ్తుంది. ముందే చూసేసిన వాళ్ళకు సైతం మరో మారు కొత్తగా జ్ఞాపకాల తుట్టెను కదిలిస్తుంది.

చైనా గురించి రాస్తూ... "కలానికి పదును పెట్టి కత్తికి పదునుపెట్టి మరో జగత్తుకు బాటలు వేశాడు మీ మావో..! గ్రామ స్వరాజ్యం దిశగా ప్రజాస్వామ్య పంథాలో అడుగులు వేశాడు మా మహాత్ముడు. పిల్లి నల్లదా తెల్లదా అన్నది కాదు ఎలుకలను పడ్తుందా లేదా అన్నది చూడాలి" అంటూ చమత్కారంగా రాశారు.

అమెరికాలో తెలుగు సంఘాల మోత మరో చెంప పెట్టులా హెచ్చరిస్తుంది. 'మొదట తానా అందరూ తానా తందానా అన్నారు. పిమ్మట ఆటా, బాటా, టాటా, నాటా, నాటె పేరేదైనా కులం పేరు లేకున్నా అన్ని సంఘాల కుల రాజకీయాలు, ప్రతి సంఘానికో గాడ్ ఫాదర్ ఎవరి ఉనికి వారు చాటుకునే ప్రయత్నం' అంటూ ఎండగట్టారు.

ఫారిస్‌ను పగలు ఫర్‌ఫ్యూం బాటిల్ గా రాత్రి షాంపైన్ బాటిల్‌గా అద్భుతంగా అభివర్ణిస్తూ ధాత్రిలో ఏ రాత్రి నిద్రపోని నగరం అంటారు. లెబనాన్‌ని కీర్తిస్తూ అరబ్బు రాజ్యాల మధ్య ఏకైక క్రైస్తవ దేశం.. అరబ్బులకే ఆదర్శ దేశం అంటారు. సైప్రస్‌ను వర్ణిస్తూ ఉత్తరాన మసీదులు, దక్షిణాన చర్చ్‌లు దేనిలోనూ సహేతుకత లేదు అంటారు. సూడాన్ గురించి రాస్తూ కన్నీరు పెట్టిస్తారు. గ్రామాల విషాద గాథలను వింటూ రాజధాని ఖార్తూమ్ మీదుగా నైలునది నిశబ్ధంగా ప్రవహిస్తూనే ఉంటుంది అని తాత్వికతని ప్రభోదిస్తారు. సౌది అరేబియా కవిత మనిషిని అశాంతికి గురిచేసేవేవి ఈ దేశంలో లేవు. భూ ఆక్రమణలు, స్వాముల స్కాంలు, లంచగొండితనాలు, గ్యాంగ్‌రేప్‌లు, రౌడియిజం, మైనింగ్ మాఫియాలు ఏవీ లేవు. ఇక ప్రజాస్వామ్యం లేకుంటేనేం అంటారు సగటు సౌదీ ప్రజలు అని రాస్తూ మనల్ని ఆలోచింపచేస్తారు.

రోమ్ గురించి రాస్తూ ఆనాడు సీజర్ నిలబడిన నేలపై ఇప్పుడు నేనున్నానంటూ చెప్తూ లండన్ గురించి మూడు వందలకు పైగా భాషలు మాట్లాడే నగరంగా కీర్తిస్తూనే అత్యంత అధిక కుబేరుల నగరాలు, వేలాది సంగీత ఉత్సవాల నిలయంగా లండన్‌ని మనముందు పరుస్తారు. స్విట్జర్లాండ్ పట్ల తనకున్న ప్రేమ ఆ కవిత నిండా పరిచినట్లు అనిపిస్తుంది. జ్ఞాన ప్రదేశం, భూతల స్వర్గం, శాంతికాముక ప్రజల నిలయంగా ఆ దేశాన్ని మనకు పరిచయం చేస్తారు.

జెనివా గురించి చెప్తూ పలు అంతర్జాతీయ సంస్థలకు ఆలవాలంగా చెప్తూనే బెర్లిన్ వాల్‌ని గురించి ఆవేదనతో పగల గొట్టాలి మనసులు చిద్రం చేస్తున్న ఆ గోడ అంటారు. శతాబ్దాల ఒలింపిక్ చరిత్రకు చేదు జ్ఞాపకాలుగా నిలిచిన మ్యూనిచ్‌ను, పుస్తక ప్రియుల, సీనియర్ సిటీజెన్ల స్వర్గధామంగా కలకత్తాను చూపించినా, సౌత్ ఆఫ్రికాను మనిషి రంగులు నిర్వచించిన దేశంగా 3 రాజధానుల ముచ్చటైన దేశంగా పేర్కొన్నా శ్రీ దేవీప్రసాద్ రావుగారికే చెల్లింది.

'వారణాసి' గురించి రాసిన కవిత అందర్నీ అలరిస్తుంది. అద్యాంతాలు లేని ప్రాచీన నగరం.. దేవుడు తన కోసం నిర్మించుకున్న కుటీరం అంటారు. ఇంతే కాకుండా ఊహకందని ఉత్తేజం, భాషకందని భావోద్వేగం, మరిచిపోలేని జ్ఞాపకం అంటారు నయగారా గురించి.

కరాచి గురించి అద్భుతమైన కవిత రాశారనిపిస్తుంది. 'మొదటిసారి వచ్చినా మొహాలన్నీ పరిచయం ఉన్నట్లే ఉన్నాయి. ఆ మొఖాల్లో సారే జహాసే అచ్ఛా హిందూ సితాహమారా అన్న ఇగ్బాల్ ఉన్నట్టున్నాడు అంటూనే.. అతిథిగా వచ్చిన వాడికేం అవసరం అనుకోకు విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని కాంక్షించే నేను ఎంతయినా నీ సహచరుణ్నే కదా! ఎంతో కష్టపడి వచ్చాను. మళ్ళీ రాకపోవచ్చు. మళ్ళీ వస్తాననే నమ్మకం కూడా లేదు. చతికిల పడ్డ చైతన్యాన్ని లేపు అలసిపోయిన ప్రజాస్వామ్యాన్ని కుదుపు" అంటారు ఆత్మీయంగా...

ఈ కవికి కులాలు, మతాలు, దేశాలు, వాదాలు లేవు. అంతా మానవతావాదమే. అన్నీ దేశాలు తనవే అనుకునే విశాల వాదిగా కన్పిస్తాడు. ప్రపంచ దేశాలమీద భౌగోళికంగా, సామాజికంగా, ఆర్థికంగా, హార్ధికంగా, కాంక్ష, ఆలోచన, మమత ఉండగలిగితేనే ఇలాంటి కవితలు రాయగలుగుతారు. విశాల ఆలోచనా దృక్పథం ఉంది కాబట్టే ఇలా "విశ్వవిహారం" చేయగలిగారు అన్పిస్తుంది.

మరో కవితలో రేవా, రూహిలను మనవరాళ్ళుగా మనకి పరిచయం చేస్తూ వారిని చూసిన అనుభవాల్ని, ఆనాటి అనుభూతిని ఆరాఫత్ గురించి కూడా రాస్తూ కొందరికి తీవ్రవాది అని చెప్తూ దేశంలేని దేశాధినేతా అంటారు. ప్రముఖ కవి ఫైజ్ గురించి రాస్తూ ప్రేమ కవిత్వం నుండి ప్రజా కవిత్వం వైపు సాగిన భగ్న ప్రేమికుడుగా చెప్తూ ప్రజాస్వామ్య ఆర్తి వినిపించిన కర్మజీవి.. ప్రజాక్షేమం కాంక్షించిన ప్రజాకవి అంటూనే అవిభక్త భారత సృజనసారధి అంటారు. పాలస్తీనా నేత జార్జ్ హబాష్ గురించి చెప్తూ బంధూక్ భుజాల్లో వేసుకున్న ధీశాలి. అరబ్బులు ఆప్యాయంగా పిల్చుకునే 'ఆల్ హకీం' అంటారు.

"నా మదికి తోచేలా రాసినా.. మీ మదిని దోచాలన్నదే నా ఆకాంక్ష" అంటూ చెప్పుకున్న ఈ కవి ఇంతక్రితం ఆంగ్ల పుస్తకాల ద్వారా కెసిఆర్‌గారు, ఎంఎస్ స్వామినాథన్‌గారి చేతుల మీదుగా పుస్తకావిష్కరణలు జరుపుకొని ఈ మధ్య హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో 29వ తేదీన తెలంగాణ జర్నలిజపు దిక్సూచి తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీ అల్లం నారాయణ, తెలంగాణ సినిదిగ్గజం శ్రీ బి. నర్సింగ రావు (మా భూమి) చేతుల మీదుగా ఈ పుస్తకావిష్కరణ జరిపించారు. డా॥ ఎస్ రఘు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ వారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో కాళోజి పురస్కార గ్రహీత నిరంతర ప్రవాహ కవి శ్రీ కోట్ల వెంకటేశ్వర్ రావు, విచ్చుకున్న పుస్తకం లాంటి కవి శ్రీ జూలూరు గౌరిశంకర్, నడిచొచ్చు కథ శ్రీ నవీన్ వాసిరెడ్డి, సాహితీవేత్త శ్రీమతి అన్నపూర్ణ హర్షవర్ధన్‌లు పాల్గొన్నారు.

ఈ పుస్తకాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎం.ఏ తెలుగు యాత్ర చరిత్రలు కోర్సులో పాఠ్యాంశంగా చేర్చ దానికి రికమండ్ చేస్తున్నామని ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారు అన్నారంటే ఈ కావ్యం విశిష్టత తెలుస్తుంది.

చదివింది వ్యవసాయ శాస్త్రమైనా వీరి నాన్నగారు స్వర్గీయ యశ్వంత్ రావు గారు చెప్పినట్లు విశ్వ పర్యాటనకు వీరు పెట్టిన డబ్బులే భూముల మీద పెడితే హైదరాబాద్‌లో 100 ఎకరాల భూమికి ఆసామి అయ్యివుండేవారే కానీ తెలుగు సాహిత్యంలో ఇంత మంచి కవితా పుస్తకం "విశ్వవిహారం"గా అందించే అవకాశం మాత్రం ఉండేది కాదు. అవును శ్రీ దేవీప్రసాద్ రావు అక్షర పూజారి. కవితా దీపధారి. ప్రపంచ పర్యాటక విహారి. వారిని తెలుగు కవిత్వ ప్రపంచంలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాము. •

# ప్రేమ పెళ్లిళ్ళు .. పేరెంట్స్ చేదు అనుభవాలు



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

భారతదేశ సంస్కృతీ సాంప్రదాయాలకు శతాబ్దాల చరిత్ర ఉన్నది. దానిని ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు గౌరవిస్తూ అనుసరించే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో అతి ముఖ్యమైనది కుటుంబ వ్యవస్థ. ఈ దేశం ఒక లౌకికరాజ్యమని చెప్పుకుంటున్నా, అందులో వివిధ కులాలు, మతాలు ఎవరి ఆచార వ్యవహారాలను వారు పాటిస్తూ వస్తున్నారు. ఎప్పుడైతే కులవ్యవస్థ ఉత్పన్నమైందో ఆనాటినుండి వివాహబంధాలు వారివారి కులాలకు మాత్రమే పరిమితమై పెళ్లిళ్ళు కుదుర్చుకొని జరుపుకోవడం వల్ల 'విడాకులు' అనే మాటకు తావుండేది కాదు.

కాలక్రమేణ సమాజంలో అడ్డదిడ్డమైన మార్పులు సంభవించాయి. రిజర్వేషన్స్ కులాల ప్రాతిపాదికన ఉండాలి కానీ కుల ప్రసక్తి ఉండకూడదన్న రాజకీయ స్వార్థపరుల నినాదం ప్రచారమైంది. ఇదిలా ఉండగా సినిమాల ప్రభావం యువతను ప్రేమ, లవ్, ప్యార్..అంటూ ప్రలోభ పెట్టింది. ప్రతి సినిమాలో ప్రేమ పెళ్లి సక్సెస్ అన్నట్టుగా చూపెట్టడం, వీటిని చూసి నిజజీవితంపై కలలు కనడం, తాత్కాలిక సుఖాలను శాశ్వతమని ఆశలు పెంచుకొని ప్రేమలో పడిపోవడం వలన అక్కడక్కడ **'ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్'** అన్న పదాలు వెలుగులోకి వచ్చాయి.

తల్లిదండ్రులు కన్నబిడ్డల గురించి ఎన్నో ఆశలు... వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు చిన్ననాటి నుండే అనిర్వచనీయమైన ప్రేమను పంచి, పెద్దచేసి వారి కోరికలన్నీ తీరుస్తూ ఉన్నత్స్థితికి చేరుకునేలా చేసి 'పర్‌ఫెక్ట్ పేరెంట్స్'గా తమ కీర్తిని నిలబెడతారని తాపత్రాయ పడతారు. ఆ ప్రయత్నంలో ఎన్ని ఆటంకాలు, కష్టాలు ఎదురైనా వాటిని తమలో తామే అనుభవిస్తారు తప్ప కన్న బిడ్డలకు కనిపించనీయని గొప్ప మనష్కులు.

పిల్లలకు బుడిబుడి అడుగులు మొదలు అన్నీ నేర్పేటి ఆది గురువు అమ్మే. అడుగు అడుగున అమ్మవన్నీ త్యాగాలే. కన్న బిడ్డలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలని శ్రీవారికి గుర్తు చేస్తూ అహర్నిషలు తనవంతు కృషి చేస్తుంది. తన ఉన్నతికి బాటలువేసిన తండ్రి యుక్తవయసు రాగానే అందరూ హర్షించే విధంగా అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు జరిపించి ఆ తర్వాత మనవలు, మనవరాండ్ల ముద్దుమురిపాలతో గడిపి పరిపూర్ణమైన ఒక తండ్రిగా మిగిలిపోవాలని ఆశతో కాంక్షిస్తాడు.

పేరెంట్స్ ఆశలు, ఆలోచనలు ఇలా ఉంటే, ఉన్నట్టుండి అకస్మాత్తుగా కూతురో, కొడుకో లవ్ మ్యారేజ్ అంటే ఆ తల్లిదండ్రుల పరిస్థితి ఎలా ఉంటుంది? ఊహకందని విధంగా హృదయం కొట్టుమిట్టాడుతుంది. ఉన్నత కుటుంబంలో ఉండి, సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తిగా గుర్తింపబడి మంచి పేరున్న తండ్రి ఏంచేయాలి? కులంగాని కులంవారితో వియ్యమందాలంటే కాళ్లు కాడిగి కన్యాదానం చేయాలంటే.. జరగబోయే పరిణామాలు కళ్లముందు సుడులు సుడులుగా తిరుగుతుంటే ఆ కళ్ల నుండి ఉబికి వస్తున్న కన్నీటిని వత్తిపట్టి ఓదార్చే వారెవ్వరు ఒక్క అర్ధాంగి తప్ప. ఆ తర్వాత ఆ తండ్రికి నిద్రపట్టని రాత్రులు ఎన్నని చెప్పలేరు. ఆశల పల్లకిలో ఆనందంగా జరుపుకోవాల్సిన శుభకార్యానికి బదులు క్షోభకు గురికాక తప్పదా? మీ ప్రస్తుత స్థితికి కారకులైన తల్లిదండ్రులకు మీరిచ్చే బహుమానం ఇదా? మీరు పెళ్లికిముందు మీ జీవితభాగస్వామి హృదయాన్ని గెలుచుకున్నామని ఉప్పొంగడం కాదు. తల్లిదండ్రుల హృదయాన్ని గాయపరచొద్దన్నది ముఖ్యమని అనుకున్నప్పుడే నీ గొప్పతనం అందరికి ఆదర్శవంతమవుతుంది. కాబట్టి ప్రేమికులారా..! ఒక్కసారి ఆలోచించండి. జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఇలాంటి క్షోభకు గురిచేయడానికి మించిన పాపం మరోటి ఉండదనిపిస్తుంది. వారు కష్టపడి సంపాదించింది ఎవరి కొరకు? ఎందుకొరకు? "పెళ్ళంటే కేవలం ఇద్దరి కలయిక మాత్రమే కాదు. ఇరు కుటుంబాల సంబంధ బాంధవ్యాలని మరువకండి."

దీనికంతటికీ ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోవడం ప్రధాన కారణం. ఆనాడు కుటుంబ సభ్యులు కలిసి ఉండడం వలన అందరి సమక్షంలో చర్చించుకొని ప్రపోజల్స్ నిర్ణయాలు జరిగేవి. ఇక చిన్న కుటుంబాలుగా తల్లిదండ్రులు బిజీ లైఫ్ అంటూ పిల్లల్ని చదువుల పేరిట హాస్టల్స్‌కు పంపి అటాచ్‌మెంట్ లేకుండా చేసుకోవడం రెండవ కారణంగా భావించవచ్చు. గతంలో ఒక అమ్మాయి అబ్బాయితో మాట్లాడ్డం అంటే విడ్డూరంగా అనిపించేది. అది ఈ రోజుల్లో ఎవరేమనుకున్నా మాకేంటి? అన్నట్టుగా స్వేచ్ఛగా చెట్టాపట్టాలతో తిరగడం. ఎందుకంటే వయసు ప్రభావం వెనకాముందు ఆలోచించనీయదు. ఈ విషయంలో పేరెంట్స్ ఈజీగా తీసుకోవడం మరో కారణమనుకోవచ్చు. కారణాలు ఏవైనా వీటిని ప్రోత్సహించడం తగదని గ్రహించాలి.

వద్దు మనకలాంటి విదేశీ కల్చర్ వద్దు. "మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలే ముద్దు" అన్న నినాదాన్ని కాపాడుకుందాం..!

"సర్వే జనాః సుఖినోః భవంతు"

### టెస్కాబ్ ఛైర్మన్‌గా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన...

# కొండూరి రవీందర్ రావుకు అభినందనల వెల్లువ




*సహకార రంగంలో లబ్ధ ప్రతిష్టులైన శ్రీ కొండూరి రవీందర్ రావు టెస్కాబ్ ఛైర్మన్‌గా మలివిడత బాధ్యతలు స్వీకరించారు. గతంలో వీరు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ సంచాలకునిగా, నెట్‌వర్క్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్‌లో కో ఆపరేటీవ్ బ్యాంకర్స్ సభ్యునిగా, జాతీయ సహకార వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకుల సమాఖ్య ముంబాయి ఉపాధ్యక్షునిగా, జాతీయ చలనచిత్ర లలిత కళల సహకార సంస్థ (న్యూఢిల్లీ) సభ్యునిగా, తెలంగాణ రాష్ట్రంలో సహకార పరపతి వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన కమిటికి అధ్యక్షునిగా, మానవ వనరుల పాలసీ కమిటి నాన్ అఫిషియల్ సభ్యునిగా... వివిధ హోదాలలో అత్యుత్తమ సేవలందించిన సహకార రంగ స్ఫూర్తి ప్రధాత శ్రీ కొండూరు రవీందర్ రావు. అంతర్జాతీయ స్థాయిలో కెనడా, నెదర్లాండ్, జెనివా (స్విట్జర్లాండ్), కిగాలి(రువాండ) దేశాలలో సహకార వ్యవస్థకు సంబంధించిన ఎన్నో సమావేశాలలో పాల్గొని కీలకోపన్యాసాలు ఇచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి. వీరి ప్రతిభ, సహకార రంగంలో తెచ్చిన విప్లవాత్మక సంస్కరణలకు గుర్తింపుగా అంతర్జాతీయ సహకార బ్యాంకుల సమాఖ్య (ఐసిబిఏ) సంచాలకునిగా పనిచేసే అవకాశం లభించింది. శ్రీ కొండూరి రవీందర్ రావు నాయకత్వ, కార్యదక్షత, కృషిని 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందిస్తుంది.*

శ్రీ కొండూరి రవీందర్ రావు రాజన్న సిరిసిల్లా జిల్లాలోని గజసింగవరం గ్రామంలో సంపన్న కుటుంబమైన స్వర్గీయ కొండూరి రాజేశ్వర్ రావు, మంగమ్మ దంపతుల ఏడుగురు సంతానంలో మూడవ పుత్రునిగా 1952 జులై 11న జన్మించారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్యాభ్యాసమంతా భాగ్యనగరంలో జరిగింది. ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి విజ్ఞాన శాస్త్ర పట్టభద్రులై, కమ్యూనికేషన్, జర్నలిజం విభాగాలలో పట్టా పుచ్చుకున్నారు. వీరి జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. సహకార రంగానికి వీరందించిన నూతన జవసత్వాల కారణంగానే ఈనాడు కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నష్టాల ఊబి నుండి బయటపడి లాభాల బాటన పయణిస్తుంది. 2005 నాటికి బ్యాంకు నష్టాలలో కూరుకొనిపోయి మనుగడ ప్రశ్నార్థకమైన తరుణంలో శ్రీ కొండూరి రవీందర్ రావు విప్లవాత్మక సంస్కరణలు బ్యాంకుకు పునరుజ్జీవాన్ని కల్గించాయి. 2005 నవంబర్ 18న కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి బ్యాంకు నాష్టాల ఊబిలో కూరుకుని పోయింది. కరీంనగర్ జిల్లా సహ

కార కేంద్ర బ్యాంకు 2005కు పూర్వం వ్యవసాయదారులకిచ్చే పంట ఋణాలు, భూమి తనఖా ఋణాలు, బావులు, బోర్లు, కరెంటు మోటార్లు, పైపులైన్లు మొదలగు వాటికి మాత్రమే పరిమితమై ఉండేవి. శ్రీ రవీందర్‌రావు పదవీ బాధ్యతలు స్వీకరించాక వ్యవసాయ ఋణాలతో పాటు వ్యక్తిగత, గృహ నిర్మాణ, బంగారు ఆభరణాల తనఖా, వ్యాపార, వాహన, ముద్ర, పాడిపరిశ్రమ, పట్టు పరిశ్రమ, చేపల పెంపకం, చేనేత రంగం, స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహకారంతో పాటు గొర్రెల పెంపకం మొదలగు అనేకానేక రంగాలకు సంబంధించిన ఋణాలను అందించడం జరిగింది. తెలంగాణలో పేరెన్నిక గన్న కరీంనగర్ డెయిరీ వ్యాపార విస్తృతికోసం ఋణ సౌకర్యాన్ని అభ్యర్థించగా నాబార్డు సహకారంతో 60.50 కోట్ల ఋణాన్ని డిసిసిబి ద్వారా అందించారు. వాణిజ్య బ్యాంకులు అందించే సేవలన్నింటిని సహకార బ్యాంకు ద్వారా అందించే మహత్తర అవకాశాన్ని కల్గించారు. బ్యాంకు శాఖలను 27 నుండి 67 శాఖలకు విస్తరింపజేశారు. వీటిలో 11 శాఖలకు స్వంత భవనాలను ఏర్పాటు చేసిన ఘనత శ్రీ కొండురి రవీందర్ రావుకే దక్కుతుంది. సంఘ పరిపాలనా కార్యకలాపాలను, లావాదేవీలను కంప్యూటరీకరణ ద్వారా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించే కృషి చేశారు. ఈ సంస్కరణల ఫలితంగా 2012-13 నాటికి 25.54 సంచిత నష్టం పూరించుకొని నికర లాభాలను ఆర్జిస్తు 2018-19 నాటికి 28.54 కోట్ల లాభాలను ఆర్జించే దిశగా బ్యాంకును తీర్చిదిద్దారు.

దార్శనికత, నిబద్ధతతో వీరు చేసిన కృషి ఫలితంగా బ్యాంకు వ్యాపారం 3 వేల 100 కోట్లకు ఎదిగింది. వాటాదారులకు డివిడెంట్ చెల్లించే స్థితికి డిసిసిబిని తీర్చిదిద్దారు. వీరి కృషి, పట్టుదల, దీక్షా, దక్షతలకు గుర్తింపుగా వీరు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు అధ్యక్షునిగా 2015 మే 22న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి కృషి ఫలితంగా కరీంనగర్ జిల్లాలోని 127 సహకార సంఘాలలో 126 సంఘాలు నష్టాలను పూడ్చుకొని లాభాల బాటలో పయనించడం విశేషం. దేశంలోని 99 వేల సహకార సంఘాలలో అత్యుత్తమ సహకార సంఘంగా చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎన్నిక కావడం గమనార్హం. దేశంలో మొట్టమొదటిసారి సహకార సంఘాలలో కంప్యూటరీకరణకు పూనుకొన్నది శ్రీ కొండూరి రవీందర్ రావు మాత్రమే. వీరి సాహసోపేత నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఐబిపిఎస్ ద్వారా 2012లో పారదర్శకంగా సిబ్బంది నియామకాలను చేపట్టారు. 2015, 2019లలో సిబ్బంది సంఖ్యను 500కు పెంచారు. ఏటిఎంల ద్వారా మారుమూల గ్రామాలకు సేవలందించే ఏర్పాటు చేశారు.

వర్షపాతం అతి తక్కువగా ఉండే గంభీరావుపేట మండల ప్రాంత ప్రజల సాగునీటి ఇక్కట్లను కడతేర్చేందుకు నాబార్డు సహకారంతో 3.50 కోట్లతో వాటర్ షెడ్ పనులను చేపట్టారు. సమీకృత వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టారు. డి క్యాటగిరి ఆడిట్‌లో ఉన్న డిసిసిబి కరీంనగర్ శాఖను ఏ క్యాటగిరి బ్యాంకుగా తీర్చిదిద్దిన ఘనత శ్రీ కొందూరి రవీందర్ రావుకే దక్కుతుంది.

సహకార రంగానికి స్ఫూర్తి ప్రదాత, వినయశీలి, మంచి పరిపాలనా దక్షులు శ్రీ కొండూరి రవీందర్ రావు మలివిడత టెస్కాబ్ ఛైర్మెన్‌గా నియమితులైన సందర్భంగా ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలువగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. •




## అత్యుత్తమ వృద్ధాశ్రమంగా విఎన్ఆర్ హోం

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్, తెలంగాణ భాషా, సాంస్కృతికశాఖ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 12వ తేదీన నిర్వహించిన వయోధికుల వార్షిక సమ్మేళనంలో దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేటలోని విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోంకు ఉత్తమ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు, శాసనమండలి సభ్యులు, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, శ్రీ శ్రీనివాస్ గౌడ్, శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వయోధికులను సన్మానించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున మెమొంటోలు ఇచ్చి గౌరవించారు. •

### కరీంనగర్ నగర పాలక సంస్థ ప్రథమ పౌరుడి (మేయర్) గా ...

# యాదగిరి సునీల్ రావు ఎన్నిక




నిరాడంబరుడు, నిస్వార్థ ప్రజాహిత సేవకులు, యువతకు స్ఫూర్తి ప్రదాత, నవతరంనేత దాదాపు మూడున్నర దశాబ్దాల ప్రజాహిత సేవారంగంలో నైతిక విలువలే పునాదిగా ఎదిగిన శ్రీ యాదగిరి సునీల్ రావు తన కలను సాకారం చేసుకొన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ గంగుల కమలాకర్, మానకొండూరు శాసన సభ్యులు శ్రీ రసమయి బాలకిషన్‌ల ఆశీర్వాదబలం, ప్రజా దీవెనలు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఇచ్చిన మనోబలం శ్రీ సునీల్ రావును కరీంనగర్ నగర పాలక సంస్థ ప్రథమ పౌరునిగా నిలబెట్టింది. ఆప్యాయత, అనురాగాలకు పెద్దపీట వేసిన శ్రీ సునీల్ రావు ప్రతిష్టాత్మక మేయర్ పదవిని చేపట్టిన సందర్భంగా 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి శుభాభినందనలు తెలియజేస్తుంది.

శ్రీ యాదగిరి సునీల్ రావుకు ఇన్ని రోజుల కల నెరవేరింది. వరుసగా నాలుగు పర్యాయాల నుంచి కౌన్సిలర్‌గా, కార్పోరేటర్‌గా గెలుస్తూ వస్తున్న శ్రీ సునీల్ రావును ఎట్టకేలకు మేయర్ పీఠం వరించింది. వీరి పేరు చెబితే కరీంనగర్‌లో తెలియవారు ఉండరంటే అతిశయోక్తి కాదు. 2001 నుంచి వరుసగా కౌన్సిలర్‌గా, కార్పోరేటర్‌గా విజయం సాధిస్తూ వస్తున్నారు. ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీలో గుర్తింపు తెచ్చుకుంటూ కార్యకర్త స్థాయి

నాలుగు పర్యాయాలు కౌన్సిలర్‌గా, కార్పోరేటర్‌గా నగరవాసులకు సేవలందించిన శ్రీ యాదగిరి సునీల్ రావు కరీంనగర్ పట్టణాన్ని స్వచ్ఛ కరీంనగర్‌గా తీర్చిదిద్దగలరని విశ్వాసముంది. నవతరం నేత, యువతకు స్ఫూర్తి ప్రదాత శ్రీ సునీల్ రావు నేతృత్వంలో కరీంనగర్ పట్టణం ప్రగతిపథంలో పయణిస్తుందని ఆశిద్దాం.

**– పూస్కూరు శ్రీకాంత్ రావు**
ప్రధాన కార్యదర్శి, ఐవా





నుండి మేయర్ స్థానానికి ఎదిగారు. ఇంటర్ విద్యను మధ్యలో ఆపి రాజకీయాల్లోకి వచ్చిన శ్రీ సునీల్‌రావు తొలుత 1987లో సిటీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 1992లో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1995 నుండి 2001వరకు సిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా సేవలందించారు. అనంతరం 2001 నుండి 2005 వరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేశారు. 2001 నుండి 2005 వరకు మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. 2005 నుండి 2010 వరకు కార్పోరేటర్‌గా పని చేశారు. 2009లో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌గా సేవలందించారు. 2014-2019 వరకు

> *ప్రజాహిత సేవకులు, సేవాభావమే ఊపిరిగా నగర ప్రజలకు సేవలందించిన శ్రీ యాదగిరి సునీల్ రావు భవిష్యత్‌లో కరీంనగర్ పట్టణాన్ని సుందరనగరంగా తీర్చిదిద్దగలరన్న విశ్వాసముంది. నేటి యువతకు ఆదర్శనేతగా వారికి మంచి భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నాను.*
>
> **– బల్మూరి జగన్మోహన్ రావు**
>
> కన్వీనర్, వెలమ వైజయంతి

కార్పోరేటర్‌గా తిరిగి గెలుపొందారు. ఈ సమయంలో వీరి శ్రీమతి అపర్ణ కూడా కార్పోరేటర్‌గా గెలుపొందారు. 2014 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2020 జనవరి 24న జరిగిన ఎన్నికల్లో కార్పోరేటర్‌గా ఇప్పటి వరకు ఎవరు సొంతం చేసుకోని మెజారిటీని సాధించారు.




శ్రీ యాదగిరి సునీల్ రావు మాజీ శాసన సభ్యులు శ్రీ జగపతి రావు శిష్యుడిగా రాజకీయ అరంగేట్రం చేశారు. అనంతరం సమీప బంధువైన శ్రీ మెన్నేని సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్)తో ఉన్నారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీ ఎమ్మెస్సార్ గెలవడంలో కీలకపాత్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నిర్వహించారు. శ్రీ ఎమ్మెస్సార్‌కు నమ్మిన బంటుగా ఎదిగారు. ఎంపీ శ్రీ పొన్నం ప్రభాకర్‌తో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ 2014 ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిగా ప్రకటించకపోవడంతో తన అనుచరులతో



కలిసి మంత్రి శ్రీ గంగుల కమలాకర్, అప్పటి ఎంపి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో కార్పోరేటర్‌గా చేరి పార్టీ కార్యక్రమాల్లో నిత్యం పాల్గొంటూ చురుకైన నాయకునిగా పేరు తెచ్చుకున్నారు. ప్రతిపక్షం టిఆర్ఎస్ నేతలపై, పార్టీపై విమర్శలు గుప్పించే ప్రతిసారి ధీటుగా కౌంటర్ ఇస్తూ టిఆర్ఎస్ నేతలచే శభాష్ అనిపించుకున్నారు. మంత్రి శ్రీ గంగుల కమలాకర్‌కు కూడా శ్రీ యాదగిరి సునీల్ రావు బ్యాచ్‌మెట్, వీరిద్దరికి మంచి సాన్నిహిత్యం ఉంది. శ్రీ సునీల్ రావు మేయర్ కావడానికి కార్యదీక్షత, పట్టుదలతో కూడిన శ్రమ అన్ని కలిసి వచ్చాయి. ●

# Sadanjana
enterprises

*An Authorized Dealer of*

Berger  Sleek Kitchens by asianpaints  DURO

## OUR SERVICES

- Play wood
- Laminates
- Veneer
- Hard Ware
- Paints
- Modular Kitchen
- Interior Design



### Showroom Address :

Shop No .G3 Prime Lotus Apartment ,Bachupally,Hyderabad . 500070.
**Off Ph :** +91 9010200642

### Reg Office:

**Sadanjana Enterprises PVT Ltd.**
Flat No. G1 Block B, HallMark Tranquil,
Manikonda , Hyderabad- 500089.
**Off Ph :** +91 9100023630,
**Mail :** info@sadanjana.com
**Website :** www.sadanjana.com

**Rao Satya Venkatarao**
**Managing Director**
**+91 9676007564**
**rsvrao@sadanjana.com**

### గౌరవ మంత్రివర్యులు శ్రీ కెటిఆర్ గారి ఆశీస్సులతో... రెండవసారి

# పోతుగల్ సింగిల్ విండో ఛైర్మెన్‌గా ఎన్నికైన తన్నీరు బాపురావు



*నీతి, నిజాయితీ, పారదర్శక పాలనలో సహకార రంగానికి వన్నె తెచ్చిన 'ఐవా' కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు మలి విడత ప్రతిష్ఠాత్మక పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నైతిక విలువల పునాదిపై ఎదిగిన వీరు రైతాంగ పక్షపాతి. "కూడు పెట్టేవాడు కుమిలితే దేశానికి అరిష్టం" అని భావించే సహకార స్ఫూర్తి ప్రధాత శ్రీ తన్నీరు బాపురావు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, పురపాలక శాఖ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్‌లు ఇచ్చిన సహకార స్ఫూర్తితో ముందడుగు వేస్తున్న శ్రీ తన్నీరు బాపురావుకు 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి శుభాభినందనలు తెలియజేస్తుంది.*

రాజన్న సిరిసిల్ల జిల్లా పోతుగల్ గ్రామంలో 1966వ సంవత్సరంలో శ్రీ తన్నీరు బాలకిషన్ రావు, శ్రీమతి సునంద దంపతులకు శ్రీ తన్నీరు బాపురావు జన్మించారు. సెకండరీ విద్యను పోతుగల్ గ్రామంలోను, ఇంటర్మీడియెట్, డిగ్రీ సిద్ధిపేటలో పూర్తి చేసిన వీరు శ్రీ వెంకటసాయి డెవలపర్స్ సంస్థ పేరిట 1993 నుండి స్థిరాస్తి వ్యాపారాన్ని నిర్వహించారు.

మితభాషి, సౌమ్యులు, కార్యదీక్షాపరులు, కరకుదనంలేని చురుకుదనంతో పరోపకార గుణం కల్గిన శ్రీ బాపురావు, రాజకీయ, సామాజిక రంగాలలో తనదైన ముద్ర వేసుకొన్నారు. వెలమ సామాజిక వర్గానికి గత దశాబ్ద కాలం నుండి సేవలందిస్తున్న వీరు తెలంగాణ రాష్ట్రానికే మకుటాయమానంగా నిలిచే పోతుగల్ వ్యవసాయ పరపతి సంఘానికి నూతన జవసత్వాలను ఒసంగారు. 2013లో తొలిసారిగా పోతుగల్ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టేనాటికి 90 లక్షల నష్టాల్లో ఉన్న సంఘాన్ని పన్నెండు కోట్ల టర్నోవర్‌కి చేర్చడం శ్రీ బాపురావు దీక్షాదక్షతలకు ప్రత్యక్ష నిదర్శనం. కేవలం సహకార సంఘాన్ని నామమాత్రం చేయకుండా బహుళ ప్రయోజనాలను అందించే బ్యాంకుగా తీర్చిదిద్దారు. ట్రేనీ ఐపిఎస్, ఐఏఎస్ అధికారులకు ఈ సంఘాన్ని ఒక అద్యాయన కేంద్రంగా మార్చారు. 'అన్నదాత సుఖీభవః' అనే రీతిలో సంఘ పరిపాలనా భవనం ముందు అన్నదాత విగ్రహాన్ని నెలకొల్పిన అన్నదాత ఆప్తులు శ్రీ తన్నీరు బాపురావు. ఋణాల మంజూరిలోను, రికవరీలోను వందశాతం ప్రగతి సాధించిన కార్యదీక్షాపరులు. వీరి ఖాతాలో ఉత్తమ అవార్డులు ఎన్నో ఉన్నాయి. సహనం, సౌశీల్యత మూర్తీభవించిన వీరు రైతాంగ సంక్షేమానికి చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలే పోతుగల్ సహకార స్ఫూర్తిని తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలిపిందనడంలో సందేహం లేదు. వీరికి సామాజిక సేవా తత్పరత కూడా కాస్తంత ఎక్కువే. లయన్స్ క్లబ్ గ్రేటర్ బంజారా అధ్యక్షులుగా ఎన్నో మెగా వైద్య శిబిరాలను నిర్వహించి తాడిత, పీడిత ప్రజానీకానికి మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇప్పించిన మనవతావాది.

2013లో తొలిసారిగా పోతుగల్





వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టే నాటికి పరిపాలనా కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు వీలుగా 2017 సెప్టెంబర్ 18న 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సంఘ పరిపాలనా భవనాన్ని శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (సిరిసిల్ల శాసన సభ్యులు) చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ భవనంలో లాకర్ల సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేశారు. కేవలం వెయ్యి రూపాయల నామమాత్రపు అద్దెపై రైతులకు, ఇతర ఖాతాదారులకు లాకర్ సౌకర్యాన్ని కల్పించారు.

సంఘంలో మైక్రో ఏటిఎం సౌకర్యాన్ని కల్పించిన ఘనత కూడా వీరికే దక్కింది. సహకార సంఘం ప్రాంగణంలో సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు, ఉద్యోగులకు డ్రెస్‌కోడ్ అమలు పరిచిన ఘనత శ్రీ తన్నీరు బాపురావు నేతృత్వంలోని పాలక వర్గానికే దక్కుతుంది. ఈ కార్యక్రమాలన్నింటిని దశల వారీగా చేయడానికి నాలుగేళ్ళ సమయం పట్టింది.

పోతుగల్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 16 గ్రామాల రైతాంగానికి, ఖాతాదారులకు బ్యాంకు సేవలందుతున్నాయి. దాదాపు 7 వేల మంది సభ్యులు కలిగిన ఈ సంఘం ద్వారా వాణిజ్య బ్యాంకులు ఏ సేవలైతే అందిస్తున్నాయో ఆ సేవలన్నీ అందించే ఏర్పాట్లు చేశారు. టూవీలర్, ఫోర్ వీలర్, హార్వెస్టర్, జెసిబి లాంటి వాహనాల ఋణాలకు సంబంధించిన ఋణ దరఖాస్తులను ఒక్క రోజులోనే క్లియర్ చేయడం విశేషం. కేవలం ప్రభుత్వ ఉద్యోగి ఇచ్చే సెక్యూరిటి పైనే ఈ ఋణాలు మంజూరు చేస్తున్నారు. వీటితో పాటు రైతాంగానికి ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాల కొనుగోలుతోపాటు దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట ఋణాలిస్తున్నారు. బంగారు ఆభరణాలను తాకట్టుగా పెట్టుకొని ఋణాలిచ్చే సౌకర్యం కూడా ఈ సొసైటీలో ఉంది.

సొసైటీ పరిధిలో 6 విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాలతో పాటు 7 ధాన్యం కొనుగోలు కేంద్రాలున్నాయి. వీటిద్వారా రైతాంగానికి విస్తృత సేవలందిస్తున్నారు. 2017లో బదనకల్‌లో రైతాంగం తమ పంటలకు గిట్టుబాటు ధర లభించే వరకు గోదాముల్లో నిలువ చేసుకునేందుకు వీలుగా 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గిన గోదాంను 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించారు. 2019 జనవరిలో ఆవునూరుగూడెం గ్రామాల మధ్య భారత్ పెట్రోలియం వారి సహకారంతో పెట్రోలు బంకును ప్రారంభించారు. 90 లక్షల రూపాయల నష్టాలతో ఉన్న బ్యాంకును నష్టాలను పూడ్చుకొని 2 కోట్ల టర్నోవర్‌తో దాదాపు 3 కోట్ల రూపాయల లాభాలలో నడవడం వెనుకాల శ్రీ తన్నీరు బాపురావు నేతృత్వంలోని పాలకవర్గం చేసిన కృషికి ప్రత్యక్ష నిదర్శనం.

### ప్రత్యేక ధన్యవాదాలు:

రాజన్న సిరిసిల్ల జిల్లా పోతుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పురోగతిలో భాగస్వామ్యం వహించిన పాలకవర్గం, సిబ్బంది, గౌరవ శాసన సభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినిపల్లి వినోద్ కుమార్, టెస్కాబ్ అధ్యక్షులు శ్రీ కొండూరి రవీందర్ రావులకు ఛైర్మెన్ శ్రీ తన్నీరు బాపురావు పాలక వర్గం పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. •

**సవరణ:** సెప్టెంబర్-అక్టోబర్ 2019 సంచికలో 'ఐవా ప్రాంగణంలో వైభవంగా శమీపూజా మహోత్సవం' కార్యక్రమంపై ప్రచురించిన వార్తలో ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు కూడా పాల్గొన్నారు. కావున గౌరవ సభ్యులు ఇది గమనించగలరు.

## దుర్శేడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ...

# ఛైర్మెన్‌గా శ్రీ బల్మూరి ఆనంద రావు ఎన్నిక



**పర్యావరణ ప్రియులు, ప్రజాహిత సేవకులు, నిరాండబరుడు, సేవాభావమే ఊపిరిగా, ప్రజాహితమే పరమార్థంగా, అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్న 'అఖిల భారత వెలమ సంఘం' కార్యవర్గ సభ్యులు శ్రీ బల్మూరి ఆనంద రావు ఇటీవల జరిగిన సహకార సంఘ ఎన్నికలలో దుర్శేడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఛైర్మెన్‌గా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందనలు తెలిపింది.**


కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండలం చేగుర్తి గ్రామంలో శ్రీ బల్మూరి కొండల్ రావు, శ్రీమతి బల్మూరి సావిత్రి దంపతులకు 1970 జులై 1న శ్రీ బల్మూరి ఆనంద రావు జన్మించారు.

కరీంనగర్ పద్మనాయక వెలమ సంక్షేమ సంఘంలో రెండు పర్యాయాలు కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. నగునూరు ఎస్‌ఆర్‌ఎస్‌పి డిస్ట్రీబ్యూటరీ కమిటీ ఛైర్మెన్‌గా ఆరేళ్ళపాటు రైతాంగ సేవలో తరించారు. వీరి సతీమణి శ్రీమతి భాగ్యలక్ష్మి 2013 నుండి 2018 వరకు చేగుర్తి గ్రామ సర్పంచ్‌గా ఆ గ్రామ సమగ్రాభివృద్ధికి అలుపెరుగని కృషిచేశారు. గ్రామప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకొని ప్రజా దీవెనలందుకొన్నారు. హరితహారం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శ్రీ బల్మూరి ఆనంద రావు మంచి పర్యావరణ ప్రియులు. ప్రస్తుతం వీరు ఐవా ఆధ్వర్యంలోని వేములవాడ పాలెపు ఆండాళమ్మ రాజేశ్వర్ రావు వెలమ చౌల్ట్రీ సబ్ కమిటీ కన్వీనర్‌గా సేవలందిస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీ బల్మూరి ఆనంద్ రావును వేములవాడ వెలమ చౌల్ట్రీ సబ్ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ సన్మానంలో సంఘ మాజీ ఉపాధ్యక్షులు, సబ్ కమిటీ ఛైర్మెన్ శ్రీ చీటి ప్రకాశ్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ చీటి అశోక్ రావు, శ్రీ గన్నమనేని క్రిష్ణ ప్రవీణ్ రావు, సబ్ కమిటీ సభ్యులు శ్రీ సిహెచ్.ప్రతాప్ రావు, శ్రీ పి. నరేందర్ రావు, శ్రీ బి. వేణుగోపాల్ రావు, శ్రీ సిహెచ్. పురుషోత్తమ రావు, మేనేజర్ శ్రీ సిహెచ్. మనోహర్ రావులు పాల్గొన్నారు.

వీరికి సహధర్మచారిణి శ్రీమతి భాగ్యలక్ష్మితో పాటు ఇద్దరు కుమారులున్నారు. వీరిలో పెద్ద కుమారుడు అభిజిత్ ఇంజనీరింగ్ పట్టభద్రులు. రెండవ కుమారుడు ఆర్మిత్ ఇంకా తన చదువు కొనసాగిస్తున్నారు. శ్రీ బల్మూరి ఆనంద రావుకు ముగ్గురు అక్కయ్యలున్నారు. వీరు శ్రీమతి మాధవి, శ్రీమతి పావని, శ్రీమతి హరిప్రియలు.

*రైతాంగానికి సేవచేసే భాగ్యం:* దుర్శేడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతాంగానికి సేవచేసే భాగ్యం లభించిందన్నారు. తమ సహకార సంఘాన్ని ఆదర్శసంఘంగా తీర్చిదిద్దగలనన్న ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తానని శ్రీ బల్మూరి ఆనంద రావు తెలిపారు. •



### ప్రజాహిత సేవలో మూడున్నర దశాబ్దాలు ...

# పొన్కల్ పిఎసిసిఎస్ చైర్మెన్‌గా శ్రీ చిక్యాల హరీష్ రావు



నిర్మల్ జిల్లా పొన్కల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్‌గా, అదిలాబాద్ డిసిసిబి డైరెక్టర్‌గా శ్రీ చిక్యాల హరీష్ రావు ఎన్నికయ్యారు. వీరు 1964 ఏప్రిల్ 12న శ్రీ చిక్యాల వెంకట నర్సింహా రావు, శ్రీమతి సావిత్రిదేవి దంపతులకు జన్మించారు.

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సంపూర్ణ సహకారంతో ఎన్నో సామాజిక, ప్రజాహిత కార్యక్రమాలను చేపడుతూ ప్రజాదీవెనలందుకొన్నారు. 1982 నుండి నిర్మల్ ప్రాంత ప్రజానీకానికి సేవలందిస్తున్న శ్రీ హరీష్ రావు 1987-1992 వరకు దాదాపు ఐదేళ్ళు మామడ మండల పరిషత్ అధ్యక్షునిగా సేవలందించారు. 2003 నుండి 2009 వరకు ఎస్ఆర్ఎస్‌పి డిస్ట్రిబ్యూటరీ కమిటి చైర్మెన్‌గా రైతాంగానికి సేవలందించారు. 2016 నుండి 2019 వరకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. స్వంత గ్రామం పొన్కల్‌లో దాదాపు 12 వందల మరుగుదొడ్లు నిర్మించారు. దాదాపు కోటి రూపాయల వ్యయంతో శ్రీ వెంకటేశ్వర ఆలయనిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. వీటిలో 50 లక్షల రూపాయలను శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి ప్రభుత్వం నుండి మంజూరు చేయించగా మిగతా 50 లక్షల రూపాయలను విరాళాల రూపంలో సేకరించారు. నిర్మల్ జిల్లాకు తలమానికమైన సాదర్‌మట్ ప్రాజెక్టు నిర్మాణంలో శ్రీ చిక్యాల హరీష్ రావు కీలకపాత్ర పోషించారు.

మామడ మండల సమగ్రాభివృద్ధికి శ్రీ చిక్యాల హరీష్ రావు చేసిన కృషి అనిర్వచనీయం. నిర్మల్ వెలమ అసోసియేషన్ అధ్యక్షులుగా సేవలందించారు. ప్రస్తుతం గౌరవ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి పద్మ. ఈ దంపతులకు ఒక కూతురు శ్రీమతి రాయగిరి శ్రీనిత్య అల్లుడు శ్రీ రాయగిరి అభినవ్‌లున్నారు. వీరి ఎన్నిక పట్ల 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందనలు తెలుపుతుంది. •

# మానవత్వం పరిమళించిన మంచి మనిషి శ్రీ అమరేందర్ రావు



సంపాదించిన సంపదలో కొంతైనా సమాజహితానికి ఉపయోగపడాలని తపించే గొప్ప మానవతావాది, దానగుణం, దయాగుణం కలిగి ఉన్న శ్రీ అమరేందర్ రావు నిరాడంబర వ్యక్తిత్వం, నిజాయితీ, పారదర్శకత భావితరాలకు ఆదర్శం. మితభాషి, సౌమ్యులు, స్నేహశీలి, దాతృత్వం స్వభావం కల్గిన వీరు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావుకు బంధువులు. వీరు పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో పారిశుద్ధ నిర్వహణ కోసం లక్ష రూపాయలు, నంది పేట మండలం బాద్గున గ్రామ పంచాయితీకి లక్ష రూపాయలు విరాళాలు అందించారు. వీరి దాతృత్వ స్వభావాన్ని ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందిస్తుంది. ఇలాంటి దానగుణం, దయాగుణం కలిగిన దాతలు సంఘం ద్వారా నెరపబడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో కూడా భాగస్వాములు కావాలని ఐవా ఆకాంక్షిస్తుంది. •

# అయ్యప్ప పడిపూజా మహోత్సవం



భూతనాథ సదానంద సర్వభూత దయాపర।
రక్ష రక్ష మహాబాహో శాస్తేతుభ్యం నమో నమః॥

**కూకట్‌పల్లి ప్రాంతంలో స్వర్గీయ వద్దేపల్లి నర్సింగ రావు కుటుంబానికి మంచి పేరుంది. సామాజిక సేవాతత్పరునిగా, దీనజన బాంధవునిగా, ఆధ్యాత్మిక చింతనాపరుడైన స్వర్గీయ వద్దేపల్లి నర్సింగ రావు జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. వారు వెలమ సామాజిక వర్గానికి, నాటి వెలమ అసోసియేషన్‌కు అందించిన సేవలు చిరస్మరణీయం. వీరి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వీరి తనయులు శ్రీ వద్దేపల్లి రాజేశ్వర్ రావు. స్వయంగా అయ్యప్ప భక్తుడైన వీరు గత 20 సంవత్సరాల నుండి మాల ధరిస్తూ నియమనిష్టలతో అయ్యప్ప కొండకువెళ్ళి స్వామిని దర్శించడం తన ముఖ్య కార్యక్రమాల్లో ఒకటిగా భావిస్తారు.**



హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రాంతంలో అయ్యప్ప పడిపూజా కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్వర్గీయ వద్దేపల్లి నర్సింగ రావు తనయుడు శ్రీ వద్దేపల్లి రాజేశ్వర్ రావు అయ్యప్ప పడిపూజా కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు.

ఈ పూజలో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మెన్ శ్రీ వై.వి. సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అయ్యప్ప స్వామిసేవలో తరించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది అయ్యప్ప భక్తులు హాజరుకాగా శాసనసభ్యులు శ్రీ అరికెపూడి గాంధీ, ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావులు హాజరయ్యారు. పూజా కార్యక్రమానంతరం అన్నప్రసాద వితరణ చేశారు.



'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ వేలాది భక్తుల గొంతుకలు ఒక్కటైన వేళ ఆ ప్రాంగణం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. టిటిడి ఛైర్మెన్‌తో పాటు మిగతా ప్రముఖులకు శ్రీ రాజేశ్వర్ రావు మెమొంటోలను ప్రధానం చేశారు. •

## షటిల్ గేమ్‌లో ప్రతిభచాటుతున్న ఆణిముత్యం

# పైడిపల్లి ప్రణయ్ రావు



కరీంనగర్ జిల్లా వాసి చి. పైడిపల్లి ప్రణయ్ రావు హైదరాబాద్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీలో బి.టెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. ఈ కళాశాలలో జనవరి 20, 2020న జెఎన్‌టియుసి జోనల్ లెవల్ షెటిల్ గేమ్ టోర్నమెంట్స్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో చి. పైడిపల్లి ప్రణయ్ రావు సింగిల్‌లో ప్రథమ స్థానం సాధించాడు.

ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ వారు పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలతో జూన్ 2019 లో షటిల్ గేమ్‌లో పోటీలు నిర్వహించారు. ఇందులో ఆడి షటిల్ సింగిల్‌లో ప్రథమ స్థానం సాధించి తాను చూపిన ఉత్తమ ప్రతిభకు గుర్తింపుగా సర్టిఫికేట్ మరియు చెక్కును అందుకున్నారు.

చిన్ననాటి నుండి క్రీడారంగంలో తనదైన ముద్రవేస్తు దూసుకెళ్తున్న చి. పైడిపల్లి ప్రణయ్ రావు ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో ఉండగా జులై 2015లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర క్రీడోత్సవాలలో అండర్ 19లో ఆడి షటిల్ సింగిల్‌లో మెరుపువేగంతో రాణించి ప్రథమ స్థానంలో నిలిచాడు. అనంతరం అక్టోబర్ 2015లో ఔరంగాబాద్‌లో జరిగిన జాతీయ షటిల్‌క్రీడలలో తన ప్రతిభను చాటి ప్రత్యేకగుర్తింపు తెచ్చుకున్నాడు.

అలాగే తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లాలో ఓపెన్ టోర్నమెంట్స్‌లలో పాల్గొని విజేతగా నిలిచి చాలా బహుమతులను అందుకొన్నాడు.

శ్రీమతి పైడిపల్లి హరిత, శ్రీ రామ్మోహన్ రావు దంపతుల సంతానం ఈ ప్రణయ్ రావు. శ్రీ రామ్మోహన్ రావు హైదరాబాద్ విద్యుత్ శాఖలో ఏఇగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు కూడా షటిల్ గేమ్‌లో మంచి ప్రావీణ్యులు. వీరు దాదాపు 15 సంవత్సరాల నుండి ఓపెన్ టోర్నమెంట్స్, డిపార్ట్‌మెంట్ టోర్నమెంట్స్‌లో పాల్గొంటు అధికారుల ప్రశంసలతో పాటు అనేక బహుమతులను కైవసం చేసుకున్నారు. తండ్రిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో పయణిస్తున్న చి. పైడిపల్లి ప్రణయ్ రావు షటిల్ గేమ్స్‌లో జాతీయ స్థాయిలో ఆడి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి ఆకాంక్షిస్తున్నది.

**– చీటి అశోక్ రావు**





*మన శరీరంలోకి రోగకారక వైరస్‌లు చేరి మనల్ని అనారోగ్యానికి గురి చేయడానికి గల ముఖ్య కారణం మనలో రోగనిరోధక శక్తి తగ్గడమే. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు నిత్యం ఉదయాన్నే నాలుగైదు తులసి ఆకులు తినడం, ఉదయాన్నే రెండు వెల్లుల్లి రెబ్బలను గోరువెచ్చటి నీటితో తీసుకోవడం, గోరువెచ్చని పాలల్లో పసుపు కలుపుకొని తాగడం, కలబంద ఆకుల నుంచి తీసిన రసాన్ని ఒక టీస్పూన్ మేర నీళ్లతో కలిపి తీసుకోవడం, నిమ్మజాతికి చెందిన పండ్లను.. సి విటమిన్ అధికంగా ఉండే పండ్ల రసాలను అధికంగా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి తోడ్పడుతాయని నిపుణులు సూచిస్తున్నారు.*

## సాంస్కృతిక నృత్యం కూచిపూడితో...

# అలరించిన ఐల్నేని త్రిష

జులై 21, 2018న కుమారి ఐల్నేని త్రిష తన 'రంగప్రవేశం' రవీంద్ర భారతి లో కన్నుల పండువగా ప్రదర్శించటమే కాకుండా ప్రేక్షకుల మన్ననలను అందు కుంది. తన అభినయం, హావభావ ప్రదర్శనతో కూచిపూడి నృత్యానికే వన్నె తెగలిగింది.

రంగప్రవేశం కార్యక్రమానికి పలువురు పుర ప్రముఖులు, బంధుమిత్రులు, నాట్యకోవిధులేకాక త్రిష గురువు గారైన శ్రీమతి యమ్మనూరు లావణ్య కూడా హాజరై చి॥ త్రిషను అభినందించారు. మూడు గంటల ప్రదర్శన అనంతరం శ్రీమతి లావణ్య మాట్లాడుతూ త్రిష తన శిష్యురాలు కావటం తన పూర్వజన్మ సుకృతమని ప్రశంసించటం త్రిష నాట్యరంగ నైపుణ్యానికి ఓ మచ్చుతునక. తన జీవితంలో ఎన్నటికీ మరుపురాని, మరువలేని మధుర ఘట్టం ఇది అంటారు త్రిష.



7 ఏళ్ళ బాల్యంలోనే తన నాట్య ప్రస్థానాన్ని మొదలుపెట్టిన చి॥ త్రిషకు సంగీతం మరియు ఫుట్‌బాల్ ఆటలలో ఆసక్తి మెండు. తన కళలకు పదును పెట్టుకునే ప్రయత్నంలో వయోలిన్ కూడా వాయించ గలదు. రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలలో, రంగారెడ్డి జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొన్న ఈ చిన్నారి కళ, క్రీడలపైనే తన ధ్యాసనంతా నిలుపుతుంది.

అన్ని కళల్లోనూ ఆరితేరిందంటూ, చేపట్టిన ప్రతి పనిలోనూ తన ప్రతిభా పాటవాలను చూపగలిగే ప్రజ్ఞాశాలి అంటూ త్రిష స్నేహితులు ప్రశంసిస్తారు. మిత్రులు, కళలు, వినోదానికి ప్రాణ ప్రదంగా భావించే ఈ చిన్నారి శ్రీ ఐల్నేని రాజశేఖర్‌రావు, శ్రీమతి అనురాగిణి దంపతుల గారాలపట్టి. తండ్రి డాట్ సర్వీసెస్ లిమిటెడ్ అనే మౌళిక రంగ సంస్థ కంట్రీ హెడ్. తల్లి తన ఐటి రంగ కెరి యర్‌ను వదులుకొని పిల్లల భవిష్యత్తే పరమావధిగా నిర్ణయిం చుకున్న మాతృమూర్తి.

అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి చిన్నతనంలోనే క్రీడలు, సాంస్కృతిక నృత్యాలు, విద్య ఇలా పలువిధాలుగా రాణిస్తున్న చిరంజీవి త్రిషకు మరియు తల్లిదండ్రులకు తమ అభినందనలు తెలియజేస్తూ ఈ నాట్య కళా కారిణికి గొప్ప భవిష్యత్తు సాకారమవ్వా లని ఆకాంక్షిస్తోంది. •



## తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో...

# శ్రీ దీవకొండ దామోదర్ రావు

తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తొలినాళ్ల నుంచి నేటి ముఖ్యమంత్రి, నాటి ఉద్యమనాయకుడు కేసిఆర్ వెంట నడిచిన వ్యక్తుల్లో శ్రీ దివకొండ దామోదర్ రావు ముందున్నారు. మలిదశ ఉద్యమంలో క్రియాశీలపాత్ర పోషించిన టి-న్యూస్, నమస్తే తెలంగాణ పత్రికల స్థాపనలో వీరు కీలక పాత్ర నిర్వర్తించారు. ఆనాడు ఉద్యమనేత గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు తెలంగాణకు సొంత మీడియా సంస్థలు ఉండాలన్న ఆలోచన వచ్చిన విషయం తెలిసిందే. గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనలను అనుగుణంగా రెండు మీడియా సంస్థలను నెలకొల్పడంలో శ్రీ దామోదర్ రావు తనవంతు సహకారమందించారు. టి-న్యూస్ ఛానల్ (తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్)కు తొలి మేనేజింగ్ డైరెక్టర్‌గా, ప్రస్తుతం కూడా ఆ సంస్థకు డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.

జగిత్యాల జిల్లా బుగ్గారం (ధర్మపురి) మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన శ్రీ దామోదర్ రావు 1958 ఏప్రిల్ ఒకటవ తేదీన జన్మించారు. వీరు సతీసమేతంగా హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు. వీరికి ఇరువురు సంతానం. వీరు కూడా వివాహానంతరం ఇక్కడే స్థిరపడ్డారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్న సమయంలోనే తెలంగాణ పబ్లికేషన్స్‌ను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్ తలచిన వెంటనే దాని ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ పబ్లికేషన్స్ (నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికల)కు ఛైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. 2001 నుండి టిఆర్ఎస్ పార్టీలో కూడా పలు హోదాలలో వీరు పనిచేశారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా,జనరల్ సెక్రటరీగా, పార్టీ సెక్రటరీ - ఫైనాన్స్‌గా వ్యవహరించారు.

శ్రీ దివకొండ దామోదర్‌రావు మొదటి నుండి ఆధ్యాత్మిక చింతనపై ఆసక్తి కనబరిచేవారు. దైవభక్తితో పాటు సేవా భావం కూడా ఉన్నందున వారి సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా అవకాశం కల్పించి గౌరవించింది. ముమ్ముందు వీరికి ప్రభుత్వం మరిన్ని అవకాశాలు కల్పించి వీరి సేవలను ప్రజాప్రయోజనార్థం వినియోగించుకోవాలని ఆకాంక్షిస్తున్నాము. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన శ్రీ దివికొండ దామోదర్ రావును అఖిల భారత వెలమ సంఘం అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరి శ్రీకాంత్ రావులతో పాటు కార్యవర్గం అభినందించింది.



## తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో...

# శ్రీ గుండవరం వెంకట భాస్కర్ రావు

*ప్రతిష్ఠాత్మక కావేరీ సీడ్స్‌ను శ్రీ గుండవరపు వెంకట భాస్కర్ రావు వారి సహధర్మచారిణి వనజాదేవి సంయుక్తంగా 1976లో కరీంనగర్ జిల్లా, భీమదేవరపల్లి మండలం, గట్ల నర్సింగాపూర్‌లో ప్రారంభించారు. 1986లో కావేరీ సీడ్స్ కార్పోరేట్ స్థాయిని సంతరించుకుంది. ప్రస్తుతం శీఘ్రగతిన వృద్ధి చెందుతున్న విత్తన సంస్థగా కావేరి సీడ్స్‌కి రైతులలో మంచి పేరు ప్రతిష్టలున్నాయి. 15000 మందికి పైగా పంపిణీదారులను కలిగి ఉన్న ఈ సంస్థ 700 మందికి ఉపాధి కల్పిస్తుంది. హైబ్రిడ్ వంగడాలను అందించే దిశగా నిత్యం పరిశోధనా అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్న కావేరి సీడ్స్ సంస్థ దేశంలోని రైతాంగంతో మంచి సంబంధాలను నెలకొల్పుకుంది. విత్తనాల పంపిణీలో నాణ్యతను పాటించడమే కాకుండా, పంపిణీదారులకు సకాలంలో డెలివరీ చేసే బాధ్యతను కూడా కావేరి సీడ్స్ చిత్తశుద్ధితో పాటిస్తుంది. కావేరీ సీడ్స్ అధినేతగా, దానగుణం, దయాగుణం కలిగిన దాతగా తన స్వగ్రామాన్ని దత్తతగా తీసుకొని ఆ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారు. అలాగే వీరికి ఆధ్యాత్మిక చింతనా కూడా ఎక్కువే. మానవసేవే మాధవసేవ అని నమ్మి ఆచరించే వీరి సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం వారికి అభినందనలు తెలియజేసింది.*

నాలుగున్నర దశాబ్దాల క్రితం తన సంస్థ కావేరీ సీడ్స్ ప్రారంభించినప్పుడు పారిశ్రామిక నిపుణులు, వ్యాపారవేత్త శ్రీ గుండవరం వెంకట భాస్కర్ రావు పేరు సార్థకమై మధ్యందిన మార్తాండుడిలా వెలుగుతుందనుకోలేదు. తన స్వంత జిల్లా అయిన కరీంనగర్‌లో రైతుల విత్తనాల అవసరానికి ఆదుకోవాలని 1976 లో ప్రారంభించిన తన సంస్థ 'ఇంతింతై వటుడింతై' అన్న చందాన అభివృద్ధి చెందుతుందని శ్రీ రావుగారు కలలో కూడా ఊహించలేదు.

వ్యవసాయ శాస్త్ర పట్టభద్రుడిగానే శ్రీ భాస్కర్ రావు తన స్వంత పదెకరాల పొలంలో ఉత్పాదకత పెంచాలన్న సదుద్దేశం ప్రయత్నం అనతి కాలంలోనే ఎదిగి దేశవ్యాప్త ఆదరణ పొందింది. పదేళ్ళ ప్రయత్నంలో అంటే 1986 వరకు కావేరీ సీడ్స్ సంస్థను కర్నాటక రైతులే ఎక్కువ ఆదరించారు. అందుకే శ్రీ భాస్కర్ రావు తన సంస్థకు కర్నాటక ప్రజల జీవనది అయిన 'కావేరి'తో అనుసంధానించి "కావేరీ సీడ్స్ కంపెనీ లిమిటెడ్" గా నామకరణం చేశారు. ఈ కంపెనీ అనతికాలంలోనే నాలుగుకోట్ల టర్నోవర్‌కు పెరిగింది. సంకర మొక్కజొన్న విత్తనాలే కాక, వరి, పొద్దు తిరుగుడు విత్తనాల వైపు కూడా తన దృష్టి సారించారు. వీరు పట్టిందల్లా బంగారమై 2013–14 ఆర్థిక సంవత్సరంలో చాలా లాభా

లను తెచ్చి పెట్టింది.

ముందుచూపుగల శ్రీ భాస్కర్ రావు ప్రభుత్వం తరపున సంకర విత్తనాల ఉత్పాదన నుంచి ఎదిగి తనకు తానుగా సంకర విత్తనాల సృష్టికి శ్రీకారం చుట్టారు. 1997లో తాను స్వయంగా 'కావేరి 517' సంకర విత్తనాలను సృష్టించ గలిగారు.

కార్యదీక్ష, పట్టుదల, తన కృషిపై అచంచల విశ్వాసంగల వీరు తన రీసెర్చ్ & డెవలప్‌మెంట్‌లో మిగతా సంకర విత్తనాల కంటే తమ విత్తనాలు 25-30శాతం అధిక దిగుబడినివ్వటమే గాక దుర్భిక్ష పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోగలవని నిరూపించారు. సీజన్ మొదట్లో 10-15 ట్రక్కులు లేదా 150 టన్నుల విత్తనాలను మాత్రమే అమ్మగలిగారు. మూడేళ్ళు తిరిగేసరికి అది 300 ట్రక్కులు అంటే 3000 టన్నులు అమ్మగలిగే సామర్థ్యానికి చేరుకుందంటారు రావుగారు.

గత సంవత్సరం కావేరి సీడ్స్ సంస్థ శ్రీ భాస్కర్ రావు గారి యాజమాన్యంలో 50వంగడాల్ని సృష్టించగలిగింది. ఇందులో 20 వంగడాలు మొక్కజొన్నకు చెందినవి కాగా, 4 పొద్దుతిరుగుడు, 5 వరి, 5 ప్రత్తి, 3 జొన్న, 3 బాజ్రాలే కాకుండా 15 వంగడాలు కాయగూరలు వంటివి అభివృద్ధి పరిచారు. సాధించిన విజయాలతో సంతృప్తి పడటం సాహసవంతుల లక్షణం కాదు ఇందుకు వీరు మినహాయింపు కాదు.ప్రస్తుతం వీరు మరో 50 వంగడాలను అభివృద్ధి పరిచే దిశలో తన కృషిని సారించారు. ఈ ప్రయత్నాలన్నీ ఒకేచోట కాకుండా వివిధ ప్రదేశాలలో నిర్వహించటం వీరి వ్యాపార నైపుణ్యానికి చిన్న ఉదాహరణ మాత్రమే. సరి క్రొత్త వంగడాల్ని సృష్టించడం ఒక్క రోజులో అయ్యే పని కాదు. ముందుచూపు, డిమాండ్‌ను అంచనా వేస్తూ దానికి తగ్గట్టుగా విత్తనాల ఉత్పాదకతను సమాయత్తం చేసుకోవాలి. ఇవన్నీ కనీసం మూడు సీజన్ల ముందు నుండే మొదలుపెట్టాలి. అప్పుడే ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకో గలుగుతారు.

900 మంది ఉద్యోగులు 50 మంది శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు వైద్యులు తమ సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారని గర్వంగా చెబుతారు శ్రీ భాస్కర్ రావుగారు. ఇంతే కాక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కొరకు 600 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నరు. నేడు 30 వేల మంది రైతు సోదరులు 75 వేల ఎకరాలలో కావేరీ విత్తనాలను విశ్వాసంతో వాడుతున్నారంటే ఇదంతా వీరి అవిరళకృషి, అకుంఠిత దీక్ష, జన విశ్వాసం పొందగలగటం వల్లనే సాధ్యపడింది. తన అభివృద్ధి ఫలాలను తనకు మాత్రమే స్వంతం చేసుకోకుండా ఎన్నో మధ్య తగరతి కంపెనీలకు, ఇతర చిన్న వ్యాపార వేత్తలకు అలాగే రైతు కుటుంబాల జీవితాలలో వెలుగుల పంట పండిస్తున్నారు. రైతులకు సరైన విత్తనాన్ని, సరైన ధరకు, సరైన సమయంలో అందించి ఆదుకోవటమే నా ధ్యేయమంటారు శ్రీ భాస్కర్ రావు గారు. వినమ్రత, చిత్తశుద్ధి, కార్యదీక్ష వీరిని దేశంలోనే అతి పెద్ద సంకర పత్తి గింజల ఉత్పాదక సంస్థగా నిలబెట్టింది. ●





## తిరుమల తిరుపతి దేవస్థానం ఎల్ఏసి కమిటీ సభ్యులుగా

# శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలికి సంబంధించి ఇటీవల జరిగిన నియామకాల్లో భాగంగా లోకల్ అడ్వయిజరీ కమిటీలను కూడా టిటిడి ప్రకటించింది. అందులో హైదరాబాద్ సభ్యులుగా శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావును ఎంపిక చేశారు.

టిటిడి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 6నగరాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల ప్రాంగణంలో నడుస్తున్న సమాచార కేంద్రాల్లో ఉంటూ ఈ కమిటీల కార్యనిర్వాహణ బాధ్యతలు నిర్వహిస్తాయి. న్యూఢిల్లీ, బొంబాయి,బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, హైదరాబాద్‌లలో ఈ కేంద్రాలు ఉండగా హైదరాబాద్‌కు సంబంధించి జూబ్లీహిల్స్, హిమాయత్‌నగర్‌లలో ఇవి పని చేస్తున్నాయి. ముఖ్యంగా ఆధ్యాత్మిక చింతన కలిగి ఉన్న వ్యక్తుల అనుభవాలను బట్టి ఈ నియామకం జరుగుతూ ఉంటుంది.

గత రాష్ట్ర వెలమ సంఘం ఆధ్యక్షులు,అందరికి చిరపరిచితులైన స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావుగారు కూకట్‌పల్లి ప్రాంతంలో వివిధ ఆలయాలు నిర్మింపజేసి అందులో సంబంధిత ఉత్సవాలతో పాటు అన్నదానాలు కూడా చేయించేవారు. ఆనాడే వారు దానధర్మాలకు పెట్టింది పేరు. హైదరాబాద్‌లో అతి విలువైన భూమి విరాళంగా రాష్ట్ర వెలమ సంఘానికి ఇవ్వడం వలన ఈనాడు అది వివిఆర్ ఓల్డేజ్ హోమ్‌గా ఎందరో సీనియర్ సిటిజెన్స్‌కు ఆశ్రయం కల్పించిందనడానికి ఓ ఉదాహరణ.వారి ఏకైక కుమారుడు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కూడా తండ్రికి తగ్గ తనయుడుగా వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ఆధ్యాత్మిక సేవలు కొనసాగిస్తున్నారు. కూకట్‌పల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలోని సాయి బాబ, ఆంజనేయ, వినాయక ఆలయాల బాధ్యతలను నిర్వహిస్తూ ప్రతీ ఏట దాదాపు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్వయంగా అయ్యప్ప భక్తుడైన ఈ రాజేశ్వరుడు గత 20 సంవత్సరాల నుండి మాల ధరిస్తూ నియమనిష్టలతో అయ్యప్ప కొండకువెళ్ళి స్వామిని దర్శించడం తన ముఖ్య కార్యక్రమాల్లో ఒకటిగా భావిస్తారు.

కూకట్‌పల్లి వాస్తవ్యులైన వడ్డేపల్లి నర్సింగరావు, శ్రీమతి పుష్పవతి దంపతులకు 1976లో జన్మించిన ఏకైక పుత్రుడు శ్రీ రాజేశ్వర్‌రావు డిగ్రీ పూర్తి చేసిన తర్వాత అదే ప్రాంతానికి చెందిన, శ్రీశైలం వెలమ చౌల్ట్రీకి అన్నదాత శ్రీ కుర్మయ్యగారి కొండల్ రావు (కొండన్న) గారి కుమార్తెయైన యామినిని అర్ధాంగిగా స్వీకరించారు. వీరికి కుమార్తె తన్వి, కుమారుడు కార్తికేయలు ఉన్నారు. శ్రీ రాజేశ్వర్ రావు కూకట్‌పల్లి సమీపంలోని వివేకానందనగర్‌లో ఉంటూ రియల్ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. •




# గిరిజనుల ఆశాజ్యోతి కమలామనోహర్ రావు

## (శతజయంతి సంచిక ఆవిష్కరణ సభలో వక్తలు...)

గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపడానికి తన జీవితాన్నే దారపోసిన మహనీయులు, మానవతామూర్తి శ్రీ కమలా మనోహర్ రావు అని పలువురు వక్తలు కొనియాడారు. గిరిజన సంక్షేమ శాఖ వ్యవస్థాపక సంచాలకులు శ్రీ కమలా మనోహర్ రావు శతజయంతి సందర్భంగా డిసెంబర్ 20న రవీంద్ర భారతిలో "జర్నీ ఆఫ్ కమలామనోహర్ రావు" ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ జరిగింది.

గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కొరకు శ్రీ పొట్లపల్లి కమలామనోహర్ రావు చేసిన కృషి మరువలేనిదని తెలంగాణ బిసి కమీషన్ మాజీ ఛైర్మెన్ బి.ఎస్. రాములు అన్నారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాములు ప్రొఫెసర్ ట్రామన్ డ్రాఫ్‌తో కలిసి కమలామనోహర్ రావు గిరిజనుల జీవన విధానం, వారి అభివృద్ధి అంశాలపై పరిశోధన చేశారని గుర్తు చేశారు. 1942లో వారి గూడేల్లోకి వెళ్లి, అక్కడి సమస్యల్ని, ఆచార వ్యవహారాల నివేదికలని నాటి నిజాం రాజుకు అందజేసి చర్చించారు. వారి సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వానికి ఎన్నో ప్రతిపాదనలు పంపించడం వలన నేడు గిరిజనులకు అనేక ప్రత్యేక హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ట్రైబల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధించి వారు చేసిన సూచనలు కీలకమైనవని అన్నారు. గిరిజన కార్పోరేషన్ ఏర్పాటు చేయడంలో తనవంతు కృషి చేశారన్నారు.

తెలంగాణ జల వనరుల అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ శ్రీ వి.ప్రకాశ్ మాట్లాడుతూ గిరిజనులు, ఆదివాసీల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసిన శ్రీ కమలా మనోహర్ రావు జీవిత చరిత్రను పాఠ్యాంశంగా తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి సేవాతత్పరత స్ఫూర్తి భావితరాలకు అందించాలన్నారు.

అసిఫాబాద్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శ్రీ కోవాలక్ష్మి మాట్లాడుతూ కొమరం భీం జిల్లాలో గిరిజన మ్యూజియంలో గిరిజనులు ఆరాధ్యుడుగా భావించే శ్రీ కమలామనోహర్ రావు




పేరుకు ప్రత్యేకస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మాజీమంత్రి శ్రీ జూపల్లి కృష్ణా రావు అతిథిగా పాల్గొని కమలామనోహర్ రావు వ్యక్తిత్వాన్ని ఘనంగా ఆవిష్కరించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ బాబూరావు వర్మ మాట్లాడుతూ కమలా మనోహర్ రావుతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలను గుర్తుచేస్తూ వారు నిజాయితీకి నిలువుటద్దంగా అభివర్ణించారు. వారితో కలిసి పని చేసినందుకు తనకు గర్వంగా ఉందని అన్నారు.

కమలా మనోహర్‌రావు జ్యేష్ఠ పుత్రుడైన శ్రీ పొట్లపల్లి మనోహర్ రావు ప్రసంగిస్తూ తన తండ్రిని ఓ మంచి సంస్కర్తగా చెప్పుకోవడానికి వెనుకాడనని అన్నారు. ఎందుకంటే ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో వారు ఎన్నో సంస్కరణలు తీసుకు రావడం వల్లనే అమెరికా, మెక్సికో, ఇజ్రాయిల్ లాంటి దేశాలు ఆహ్వానించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసే అవకాశం కల్పించాయన్నారు. తన తండ్రి సింప్లిసిటీని ఇష్టపడేవారని వారికి టూర్స్ అధికంగా ఉండడం వలన కాకీప్యాంట్, జీబు ప్రయాణం సాగుతూ ఉండేదని గుర్తు చేసుకున్నారు. ఓ రకంగా వీరు కూడా తండ్రి ఆశయాలకు అనుగుణంగానే నడుచుకుంటున్నట్లు తెలిపారు.


డా॥ వినోద్ వాఖ్యానంలో జరిగిన ఈ సభ ప్రారంభంలో అతిథులంతా మనోహర్ రావు చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. ఇంకా ఆనాటి సభలో శ్రీ తాంద్ర సుధాకర్ రావు, శ్రీ పొట్లపల్లి గోపాల్ రావు, అఖిల భారత వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, వెలమ వైజయంతి దివాకర్ రావులతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం గావించారు.

teamtegra
DIGITAL PRINTING & FINISHING

- BUSINESS CARDS (on Textured, Metalic and Nontearable Papers)
- LETTER HEADS • BROCHURES
- ID CARDS • POSTERS
- PHOTO BOOKS
- WEDDING INVITATIONS (Personalised of Regular & Special Papers)
- MARKETING COLLATERALS • MENU CARDS
- ADVERTISING PROOFS • BOX MAKING
- CUSTOMIZED PRINTING ETC.

Opp. Karvy, Road No. 10, Lane Beside Bank of Baroda, Banjara Hills, Hyderabad - 500034, Contact No: +91 83095 02344
marketing@tegradigital.com | www.tegradigital.com

RAM MOHAN RAO DHARANIPATHI



# ఎడారి పువ్వు

- దేవీప్రసాద్ జువ్వాడి
98499 96099

నిస్సారమైన ఎడారి ఒడిలో
భూమి పగుళ్ళలో, ముళ్ళ పొదల్లో
జన్మించిన నేను ఒక ఎడారిపువ్వు
ఎండమావుల బాటసారిని, ఎవరూలేని ఒంటరిని

నాపై ఎవరూ ప్రేమ చూపరు
కనీసం జాలి పడరు
బ్రతుకంతా బాధ, జీవితమంతా వ్యధ
నా హృదయం సేద తీరడానికి

కనీసం నీటి చుక్క కూడా అందించరు
నేను సీతాకోకచిలుకను ఆకర్షించను
ఏ పక్షీ నా గురించి పాడదు
ఏ మబ్బూ నాకోసం కన్నీరు కార్చదు


ఏటవాలు కిరణం ముద్దాడితే వికసించుకుంటాను
పిల్ల తెమ్మెర బుగ్గ గిల్లితే పరవశిస్తాను
కనీస పోషణలో బంగారు తీగలాగా దగదగలాడుతుంటాను
కాని ఏడారిలో వికసించిన నాకు ఇవేమీ అడిగే హక్కు లేదు

నేనొక నిరుపయోగమైన పువ్వును
పూజకు పనికిరాని పరిమళరహిత పుష్పాన్ని
అందుకే నన్నందరూ నిర్లక్ష్యం చేస్తారు
నేను అంత అందంగా లేనని అంటారు

మరి ప్రతిసారి నన్నెందుకు కోస్తారు
నన్ను త్రుంచి ఎందుకు హింసిస్తారు
నేను విసిరివేయబడ్డ పువ్వే అయినా
సైతిక సరోవరంలో రాజహంసను

అవహేళనలే ఆశీర్వాదాలుగా
అవరోదాలే సోపానాలుగా
అడ్డంకులే ఆహ్వానాలుగా
అపజయాలను ఆలంబనగా

కూర్చుకుంటూ
ఎవరి సహాయం లేకుండా సొంతంగా జీవిస్తా
ఎడారిలో ఎండమావి జీవితంలో
విజయం నాదే




*వెంట్రుక వాసిలో 900వ వంతు పరిమాణం గల కరోనా వైరస్ నేడు 780 కోట్ల ప్రపంచ జనావళిని వణికిస్తుంది. మహమ్మారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించే నాటికే పదుల సంఖ్యలో దేశాలను చుట్టబెట్టేసిన వైరస్ ఇప్పుడు 141 దేశాలకు, లక్షన్నరకు పైగా కేసులకు విస్తరించింది. ఇలాంటి తరుణంలో మనం కొన్ని జాగ్రత్తలతో ఈ మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవచ్చు. అవి... చేతులను శుభ్రంగా కడుక్కోవడం, తప్పనిసరిగా పరిశుభ్రత, భౌతికదూరం పాటించడం, కరాచలనం, కౌగిలించుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలి. ఎక్కువ జనసందోహం ఉన్న చోటకు వెళ్ళకపోవడం వంటి కొన్ని నియమాలతో పాటు వ్యక్తిగత శుభ్రతతో దీని బారిన పడకుండా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు.*

# నీలగిరి దివాకర్ రావు దాతృత్వం అభినందనీయం



పుట్టిన ఊరును, కన్నతల్లిదండ్రులను, చిన్ననాటి స్నేహితులను మరువకూడదన్న నానుడిని నిజం చేశారు శ్రీ నీలగిరి దివాకర్‌రావు అలియాస్ ప్రదీప్ రావు. చిన్ననాడు తనతోపాటు చదువుకున్న మిత్రులతో కలిసి పైడిమడుగు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (పోసా)ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ మధ్య తమ పాఠశాల అభివృద్ధికి కృషి చేసి తనకు విద్యనిచ్చిన విద్యాలయం ఋణం తీర్చుకోవాలన్న కాంక్షతో తన మనసులోని మాటను మిత్రులతో చెప్పి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని సంప్రదించి అవసరానికి తగ్గ ఆర్థిక సాయం అందజేయుటకు తన సంసిద్ధతను వ్యక్తపరిచారు.

గత నెలలో జిల్లా జాయింట్ కలెక్టర్ కోరుట్ల మండలం పైడిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా 'పోసా' సభ్యులు ప్రస్తుత విద్యార్థులతో పాటు సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు గావించి అందులో 'శ్రీ జగత్ స్వప్న రియల్‌టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్' శ్రీ నీలగిరి ప్రదీప్ రావు (దివాకర్ రావు) రూ 1.50 లక్షల చెక్కును 'పోసా' సభ్యులు జయింట్ కలెక్టర్ చేతులమీదుగా ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 'పోసా' కృషిచేయడం ఎంతో అభినందనీయమని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీ రాజేశం పేర్కొన్నారు.

ఇంకా ఈ సమావేశంలో పాల్గొన్న జిహెచ్‌ఎంసి అసిస్టెంట్ కమిషనర్ శ్రీ శంకరయ్య, పోసా అధ్యక్షులు శ్రీ స్వామి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకట్రాంజీ తదితరులు పాల్గొని శ్రీ నీలగిరి దివాకర్ రావును అభినందించారు.

గతంలో శ్రీ నీలగిరి ప్రదీప్ రావు (దివాకర్ రావు) అఖిల భారత వెలమ సంఘంలో రెండు పర్యాయాలు కార్యవర్గ సభ్యులుగా ఉండడమే కాకుండా శ్రీశైలం తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ సబ్ కమిటీ కన్వీనర్‌గా ఇతోధిక సేవలందించారు. తన చిన్ననాటి పాఠశాల అభివృద్ధికై ఉదారస్వభావంతో విరాళమిచ్చిన వీరిని వెలమ వైజయంతి 'ఐవా' కార్యవర్గం తరపున అభినందనలు తెలియజేసింది.






# మాజీ మంత్రివర్యులు శ్రీ చల్మెడ ఆనంద రావు గారి...
# 90వ తిరునక్షత్రోత్సవం

శ్రీ చల్మెడ ఆనంద రావుగారి 90వ తిరునక్షత్రోత్సవం సందర్భంగా కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం పూర్వ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ప్రవీణ్ రావు, శ్రీ దేవేందర్ రావు, శ్రీ జువ్వాడి అమరేందర్ రావు, శ్రీ భీమ్‌రావు, శ్రీ ప్రభాకర్ రావులతో పాటు ఇతర మాజీ కార్యవర్గ సభ్యులు ఇందులో పాల్గొని, శ్రీ ఆనంద రావుగారు మంచి ఆరోగ్యంగా ఉండి సంతోషకరమైన జీవితాన్ని గడిపి శతాధిక జన్మదినోత్సవాన్ని ఇంతకంటే గొప్పగా, ఘనంగా జరుపుకోవాలని కోరుకున్నారు. •


JD Rao
9989781888



(FREE SERVICE ONLY)

**GAAYATHREE**

**Velama Marriage Bureau**

*'Iam not a Creator just Introducer'*

**# 10-3, Plot No. 14, East Maredpally, Mahendra Hills, Sec-bad.**

*E-mail: gaayathreemarriagebureau@gmail.com*




బేకరీ అంటే బెంగళూరు బేకరీసే అనుకుంటారు చాలా మంది. కానీ అంతకంటే మెరుగైన, మేలైన బేకరీస్ తెలంగాణవి ఉన్నాయి. అవేవో ఇప్పటికిప్పుడు వెలిసినవి కావు. ఇరవై ఏడేళ్ళ క్రితమే హైదరాబాద్ కేంద్రంగా ఆవిర్భవించాయి. అలాంటి వాటిలో మొదటిది కంట్రీ ఓవెన్. కస్టమర్ ఫ్రెండ్లీగా హైదరాబాద్‌లో స్టార్ట్ అయి న్యూజెర్సీ, వర్జీనీయాలోనూ కమ్మని రుచిని అందిస్తున్న కంట్రీ ఓవెన్ ఇండియాలోనే మొదటి ఈకామర్స్ బేకరీ. కస్టమర్స్‌కి సొంతింటి బేకరీగా నాణ్యమైన సహజమైన ఐటమ్స్‌తో మెప్పిస్తున్నది కంట్రీ ఓవెన్. అమీర్‌పేట గ్రీన్‌పార్కు హోటల్‌కి అపోజిట్‌లో ఉంటుంది కంట్రీ ఓవెన్ బేకరీ. కంట్రీ ఓవెన్‌కు మేయిన్ గిరాకీ ఆన్‌లైన్ కస్టమర్లు. కంట్రీ ఓవెన్ గురించి ఇప్పుడు మనకు తెలియదు కానీ.. 27 సంవత్సరాల క్రితం కంట్రీ ఓవెన్‌కు సంబంధించిన ఫీచర్స్ రెగ్యులర్‌గా ప్రతి తెలుగు, ఇంగ్లీషు పత్రికలలో వస్తుండేవి. అంతలా ఆకట్టుకున్న ఈ కంట్రీ ఓవెన్ ఐడియా గురించి, దాని ఆవిర్భావం గురించి తప్పక చెప్పుకోవాలి. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ బెకరీ వ్యవస్థాపకులు మన వెలమ సామాజిక వర్గానికి చెందిన శ్రీ పొల్సాని సుధాకర్ రావు కావడం మనందరికీ గర్వకారణం. వారి కృషి, పట్టుదలతో ఈ వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించారు.

ఇప్పుడు మనకో కేక్ కావాలంటే ఆన్‌లైన్‌లో ఆర్డరిస్తే ఆరగంటలో మన ముందు ఉంటుంది. ఐదు నిమిషాల్లో బిల్ పే అవుతుంది. కానీ 1999లో ఈ అవకాశం ఉందా? ఈ యాప్స్, సైట్స్ ఉన్నాయా? ముందు మొబైల్స్ ఉన్నాయా? బిల్ డెస్క్‌లు ఉన్నాయా? లేవు కదా.. ఇప్పటిలాంటి ఆధునిక టెక్నాలజీ ఏదీ అందుబాటులో లేని సమయంలో ఈ కామర్స్ సైట్‌ను ప్రారంభించి ఓ చరిత్ర సృష్టించిన బేకరీ కంట్రీ ఓవెన్ ఇండియాలోనే తొలి ఈ కామర్స్ ఫెసిలిటీని కల్పించిన సంస్థ. అంటే ఆన్‌లైన్ ద్వారా కేక్స్‌ను ఆర్డరిచ్చే అవకాశం అన్నమాట. ఇండియాకు ఈ సిస్టంను పరిచయం చేసి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది కంట్రీ ఓవెన్. అంతేకాదు మనం ఇప్పుడు ఆర్డరు ఇచ్చి ఐటమ్స్‌ను ఇంటికి ఎలా తెప్పించుకుంటున్నామో అలా 1998లోనే కంట్రీ ఓవెన్ ఈ అవకాశం కల్పించింది.

హోం డెలివరీ అంటే ఎవరికీ తెలియని సమయమది. అలాంటిది హోమ్ డెలివరిని పరిచయం చేసి మన ఇప్పటి వసతులకు ఆనాడే బాటలు వేసింది. ఇదంతా ఒక తెలంగాణ వ్యక్తి అందులో మన వెలమ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి సాధించిన విజయంగా చెప్పుకోవచ్చు. కంట్రీ ఓవెన్ యజమాని కరీంనగర్ జిల్లాకు చెందిన డా॥ పొల్సాని సుధాకర్ రావు.

**కంట్రీ ఓవెన్ ఆవిర్భావం:** అమీర్‌పేటలో అప్పుడప్పుడే విస్తరిస్తున్న అపార్ట్‌మెంట్



కల్చర్. ఒక అపార్ట్‌మెంట్‌లో కేక్ ఆర్డర్ డెలివరీ కోసం అమెరికా నుండి ఆన్‌లైన్ బుకింగ్ అడ్రస్ ఆధారంగా డెలివరీ బాయ్ అపార్ట్‌మెంట్‌కు వెళ్ళి అమ్మ కేక్ అని అంటాడు. ఏయ్ ఎవరయ్యా బాబు ఈ కేక్ ఏంటీ? అని కోప్పడింది ఆ పెద్దావిడ. లేదమ్మా! అమెరికాలో ఉండే మీ అబ్బాయి ఆర్డర్ చేశాడు అనగా అమెరికా నుండి మీకు ఎలా చెప్పాడు అంటూ గొడవ పెట్టుకుందట. హోమ్ డెలివరీ గురించి అప్పుడు ఇండియాలో పరిచయం లేదు. అందుకే కంట్రీ ఓవెన్ బెకరీ అప్పుడు ప్రధాన వార్తలకెక్కింది. ఇప్పుడైతే అడుగడుగునా హైటెక్ బెకరీలే. కానీ 1998లో హైదరాబాద్‌లో ఉన్న ఒకే ఒక్క హైటెక్ అండ్ హైజీయన్ బెకరీ ఇదే. 1998లో ప్రారంభమైన కంట్రీ ఓవెన్ ఇప్పుడు అంచెలంచెలుగా అభివృద్ధి సాధిస్తూ అమెరికాలో మూడు బ్రాంచ్‌లు, హైదరాబాద్‌లో 10 బ్రాంచ్‌లు, వరంగల్‌లో మూడు బ్రాంచ్‌లుగా విస్తరించింది. కస్టమర్లకు తన పట్ల ఉన్న నమ్మకాన్ని నిజాయితీని నిలబెట్టుకుంటూ ముందుకు వెళుతున్నది.

**కస్టమర్ ఫ్రెండ్లీ :** ఫుడ్ బిజినెస్‌లో ఒక్కో ఐటెంకు కస్టమర్ల దృష్టిలో ఒక్కో స్థానం ఉంటుంది. దానిపట్ల ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. కంట్రీ ఓవెన్ కేక్‌లు కావచ్చు, బిస్కెట్లు కావచ్చు. ఇతర బెకరీ ఐటమ్స్ కావచ్చు... వీటి రుచి భిన్నంగా ఉంటుంది. మొదట్నుంచి అదే కొనసాగుతున్నది. తెలంగాణ వంటకాలు అంటే ప్రజల్లో ఎంతటి క్రేజ్ ఉందో కంట్రీ ఓవెన్ ఉత్పత్తులకు అదే క్రేజ్ కొనసాగుతున్నది. ఒక తెలంగాణ వ్యక్తిగా డా॥ సుధాకర్ రావుకు మన రుచి, అభిరుచి ఎంటో తెలుసు కాబట్టి మనకు నచ్చే ఫ్లేవర్స్‌లో బేకరీ ప్రోడక్స్ అందిస్తున్నారు.

కంట్రి ఓవెన్ ఐడియా క్రెడిట్ డా॥ సుధాకర్‌రావు సతీమణి శ్రీమతి పొల్సాని రమాదేవిది. మెడికల్ కోర్స్ చేసిన డా॥ సుధాకర్ రావు అబ్రాడ్‌లో డాక్టర్‌గా పని చేశారు. ఆ సమయంలో రమాదేవి వివిధ దేశాల ప్రజల ఆహారపు అలవాట్లను, జీవనశైలిని అధ్యయనం చేసేవారు. టెక్నాలజీని ఏవిధంగా వాడుకుంటున్నారో తెలుసుకున్నారు. ఈ ట్రెండ్‌ను ఇండియాలో అప్లికెట్ చేస్తే బాగుంటుందని అనుకున్నారు. ఇండియా వచ్చాక కంట్రీ ఓవెన్‌కు శ్రీకారం చుట్టారు. ఈ కామర్స్ సేవల్ని ఇండియా, అమెరికాలోకి కలిపి ఇప్పటి వరకు 175 నగరాల్లో అందిస్తున్నారు. అమీర్‌పేట, మాదాపూర్‌లలో కంట్రీ ఓవెన్ ఉత్పత్తులు తయారవుతాయి. రత్నదీప్, మోర్, విజేత, పివిఆర్, సిని ప్లానెట్ వంటి మాల్స్, ఒరాకిల్, ఐఎస్‌బి, హెక్సాగాన్, మొలిప్ వంటి ఎమ్మెన్సీ కంపెనీ బెకరీస్‌లో కంట్రీ ఓవెన్ ప్రోడక్ట్స్ అందుబాటులో ఉంటాయి. కంట్రీ ఓవెన్ సంవత్సరానికి మంచి లాభదాయకమైన ఆదాయాన్ని సంపాదిస్తుంది.

**పిల్లలు అదేబాటలో:** సామాజిక కోణంలో అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, ఆహారం అందించాలనేది డా॥ సుధాకర్ రావు ఆలోచన. డాక్టర్ వెల్చాల కొండల్ రావు సలహాలు, సూచనలతో 1983లో కరీంనగర్‌లో వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్‌ని ప్రారంభించారు. హైదరాబాద్ మినహాయించి సిబిఎస్ఇ సిలబస్‌ను అందిస్తున్న తొలి పాఠశాల ఇదే కావడం విశేషం. 1989లో హైదరాబాద్‌లో సిస్టర్ నివేదిత పాఠశాలను ప్రారంభించారు. డా॥ సుధాకర్ రావు, శ్రీమతి రమాదేవి దంపతులకు ఒక పుత్రుడు, ఒక కుమార్తె. ఇద్దరు వ్యాపార వారసత్వాన్ని అందిపుచ్చుకొని సక్సెస్‌ఫుల్‌గా రాణిస్తున్నారు. అమెరికాలోని హాస్పిటల్‌లో మెడికల్ కోడింగ్ సర్వీసెస్, సోలార్ పవర్ ప్లాంట్ ఏజెన్సీలను వీరి పుత్రుడు శ్రీ పొల్సాని కార్తీక్ నిర్వహిస్తుండగా, హెల్త్‌కేర్ ఫోర్టల్, మెడ్ ఈజ్‌ను కూతురు డా॥ నిహారిక నిర్వహిస్తున్నారు. ప్రస్తుత బిజీ జీవితాలకు ఉపయోగపడే విధంగా అప్పటికప్పుడు అన్ని ఆహార పదార్థాలు తయారు చేసుకునేలా ఫుడ్ ఈజ్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు ప్రణాళికలను రచిస్తున్నారు. దీని బాధ్యతలను కూడా డా॥ నిహారిక చూసుకుంటున్నారు.

కోడలు శ్రీమతి స్నేహ, అల్లుడు డాక్టర్ నందు కూడా ఈ కార్యకలాపాల్లో పాలు పంచుకుంటున్నారు. వీటన్నింటినీ పొల్సాని గ్రూఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. డా॥ సుధాకర్ రావు ఈ పొల్సాని గ్రూప్‌కు ఛైర్మెన్‌గా వ్యవహరిస్తున్నారు. వీరు హామ్ రేడియోకు గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా కూడా సేవలందిస్తున్నారు.

28ఏళ్ళ నుండి తన బ్రాండ్‌ను చెక్కు చెదరకుండా కంట్రీ ఓవెన్ కాపాడుకుంటుంది. అంటే ఎంత శ్రమ ఉండాలి? ఎంతటి నిబద్ధత గల యాజమాన్యం ఉండాలి? ఎస్..! కంట్రీ ఓవెన్ యజమాని డా॥ పొల్సాని సుధాకర్ రావు అదే చేశారు. దీనిని ప్రారంభించేప్పుడు ఎంత ఉత్సాహంగా ఉన్నారో ఇప్పటికీ అలాగే పనిచేస్తున్నారు. సంపాదన కంటే నాణ్యతకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. కాబట్టి వారు విజయవంతంగా రాణించగలుగుతున్నారు. 16 బ్రాంచ్‌లను నడిపిస్తున్నారు. స్వతహాగా పిల్లల వైద్యులైన డా॥ సుధాకర్ రావు పిల్లల ఎదుగుదలకు, వయోజనుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎలాంటి ఆహారం అవసరమో అలాంటి పోషకాలన్నింటిని తమ ఉత్పత్తుల్లో ఉపయోగిస్తారు. డా॥ సుధాకర్ రావు కరీంనగర్ జిల్లా లింగాపూర్‌లో వ్యవసాయాధారిత కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటినుండి వారికి సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ. పాఠశాల స్థాయిలోనే ఎలాంటి టెక్నాలజీ అందుబాటులో లేని సమయంలో స్నేహితులతో కలిసి మ్యాగజైన్ రన్ చేసి తమకు సాహిత్యం పట్ల ఎలాంటి అభిరుచి ఉందో నిరూపించుకున్నారు. ఇప్పుడు మనకు ఫేస్‌బుక్ ఉంది కదా! కానీ వీరి చిన్నతనంలోనే ఫేస్‌బుక్‌లాంటి ఓ ఆన్‌లైన్ స్నేహవారధి అయిన కలం స్నేహితుల సంఘం ఏర్పాటు చేసి కొత్త చరిత్ర సృష్టించారు. అంతకు ముందే విద్యార్థి జ్యోతి అనే రిజిస్టర్డ్ మ్యాగజైన్‌ని నడిపారు.

**స్వీట్ 2020 :** ఒకవైపు కంట్రీ ఓవెన్‌ను విజయవంతంగా నడిపిస్తూనే ఆ గొడుగు క్రింద ఇలాంటివెన్నో వ్యాపారాలు విజయవంతంగా నడిపిస్తున్నారు. నాణ్యతలో రాజీ లేకుండా మంచి రుచికరమైన ఫుడ్ ఐటెమ్స్ అందిస్తున్నారు. తెలంగాణ వాళ్ళు బెకరీ ఫీల్డ్‌లో ఉన్నారని ఎంత మందికి తెలుసు? మన నేటివిటి, మన ఇంట్లో చేసుకునే ఫ్లేవర్స్, మన ఇంటి కమ్మనైన కంట్రీ ఓవెన్ కేక్‌లతో ఈ నూతన సంవత్సరాన్ని గడుపుదాం. ఇక్కడ లభించే ఫ్రెష్ అండ్ డిఫరెంట్ ఫ్లేవర్స్ క్రీమ్ కేక్స్, కుకీస్, చికెన్ లాలీ పాప్స్, స్వీట్స్, చాక్లెట్ బొకెట్స్, మిల్లెట్ కేక్స్, సుగర్ ఫ్రీ కేక్స్, బెల్లంతో చేసిన కేక్స్, వేగన్ కేక్స్ వంటివి ఆర్డర్ చేసుకోవాలనుకుంటే ఆన్‌లైన్ ద్వారా కంట్రీ ఓవెన్‌ను సంప్రదించవచ్చు. •

# ఎందరో మహానుభావులకు జన్మనిచ్చిన జాతి నా వెలమ

తేనెలొలుకు తెలుగుభాషలో 'గేయధార' నా వెలమ
ఆంధ్రభాషకే అర్థం చెప్పిన 'సూర్యరాయాంధ్ర' నా వెలమ

వెలుగోటివారు వెలుగుతున్న పురి 'వెంకటగిరి' నా వెలమ
చెన్నప్పనాయుని పేర వెలసిన 'చెన్నై నగరం' నా వెలమ

మామిడిరసాల మాధుర్యంలో ఎదురేలేని 'నూజివీడు' నా వెలమ
నాట్య నాటక గాయక నిలయం 'మైలవరం' నా వెలమ

చదువుల తల్లి సరస్వతీ పీఠం 'పిఠాపురం' నా వెలమ
కోడిపందెమున కొమ్ములు తిరిగిన 'బొబ్బిలి కోట' నా వెలమ

పౌరుషానికి మారుపేరు 'పల్నాటియుద్ధము' నా వెలమ
ఆదర్శపురుషుడు పల్నాటి కృష్ణుడు 'బ్రహ్మనాయుడు' నా వెలమ

చిన్ననాటే శత్రుసేనతో చెడుగుడు ఆడిన 'బాలచంద్రుడు' నా వెలమ
శత్రువు గుండెలో పులిగాండ్రింపు 'తాండ్రపాపయ' నా వెలమ

వీరతిలకము నుదుట దిద్దిన 'మగువ మాంచాల' నా వెలమ
ప్రాణాలొడ్డి ఘన తెలంగాణ సాధించిన 'కేసిఆర్' నా వెలమ

పిండారీలకు ఫిరంగి గుళ్ళతో పిండం పెట్టిన నా వెలమ
సొంత ఇంటి కల సులభం చేసిన 'మైహోం నేత' నా వెలమ

– రచన :

**డా॥ సముద్రాల దశరథ**
తిరుపతి

శ్రీమతే రామానుజాయ నమః

# స్మృతిపథంలో...



## స్వర్గీయ సముద్రాల అనసూయ గారు

జననం: 1924 మరణం: 15-01-2020

**సముద్రమంత నిండు హృదయంతో,**
**సరిపోయినంత ప్రేమను పంచి వెళ్లిన**
**సముద్రాల అనసూయమ్మగారి స్మృతిపథంలో...**

### కొడుకులు-కోడళ్ళు

సముద్రాల పుష్ప-స్వర్గీయ మురళిమనోహర్ రావు
సముద్రాల విజయరంగారావు-లక్ష్మి
సముద్రాల అశోక్ రావు-శాంత
సముద్రాల రమాదేవి-స్వర్గీయ సత్యనారాయణ రావు
సముద్రాల సురేందర్ రావు-సుభాషిణీ
సముద్రాల హనుమంతరావు-సుకన్య

### కూతుళ్ళు- అళ్ళుల్లు

చెప్యాల సుజాత-స్వర్గీయ ప్రకాశ్ రావు
నీలగిరి శోభారాణి-స్వర్గీయ సత్యనారాయణ రావు
జోగినిపల్లి వసుమతి-నర్సింగ రావు
నడిపల్లి అలివేలి మంగ-లక్ష్మినర్సింహా రావు

### మనువళ్ళు, మనువరాళ్ళు

చెప్యాల రామేశ్వర్ రావు-వనజ, నీలగిరి వెంకటేశ్వర్ రావు-నాగదీప్తి, సముద్రాల మదుకర్ రావు-హరిదివ్య, జోగినిపల్లి మంజు-రఘునందన్ రావు, నీలగిరి రాజేశ్వర్ రావు-అమరేశ్వరీ, పూస్కూరు సత్యప్రియ-రంగారావు, బల్మూరి శ్రీష్మ-అంజిత్ రావు, మెట్‌పల్లి శ్వేత-సుశాంత్, లింగాల మాధవి-సతీష్ సముద్రాల సంతోష్-కావ్య, నడిపల్లి శ్రీమాన్-సాహితి, సముద్రాల వంశీ-రష్మి, గోన వందిత-ఆనంద్ క్రిష్ణ, జోగినిపల్లి అనిరుధ-రమణా రావు, కఠారి ప్రతిమ-అభిలాష్, డా॥ నడిపల్లి శ్రీకర్, సముద్రాల అనురాగ్, సముద్రాల మణిదీప్

### ముని మనువళ్ళు, మనువరాళ్ళు

కేశవ్, వైష్ణవి, మిత్ర, అమోఘ, భువన, జయని, హర్షిత్, భుషిత, స్పనయ వేద, శ్రీనిఖేష్, శ్రీహన్, మేహ స్మిత, అవిఖ, శ్రీతన్య, దివిష, రియా, అనన్య, జయవీర్, ఆరాధ్య, నిత్య, భాన్వి, ఆరవ్, రిధి, కొవిధా



# స్వర్గీయ కొండపల్లి అచ్యుత రావు గారి
## సంక్షిప్త జీవిత చిత్రము

స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత (2010) శ్రీ కొండపల్లి అచ్యుతరావు 1930లో స్వర్గీయ కొండపల్లి రంగారావు, శ్రీమతి రాజక్క పుణ్యదంపతులకు జగిత్యాలలోని దోనూరు గ్రామంలో జన్మించారు. రంగారావు దంపతులు వందేళ్ళకు పైగా జీవించి సమాజసేవలో తరించిన ధన్యజీవులు. ఎనమండుగురు సంతానంలో ఒకరైన శ్రీ అచ్యుతరావు బాల్యం నుండే సమిష్టి జీవనంలోని బరువు బాధ్యతలను బాగా ఆకళింపు చేసుకున్నారు.

స్వగ్రామంలో విద్యాసౌకర్యం లేకపోవడం వల్ల వారి ప్రాథమిక విద్యాభ్యాసం వారి ఊరికి కిలోమీటర్ దూరంలో ఉన్న బీర్‌పూర్ అనే గ్రామంలో జరిగింది. తన ఇద్దరు తమ్ముళ్ళను తనతో తీసుకువెళ్తూ వారి ఆలన పాలనా గమనించేవారు. చిన్నప్పటినుండే సహనశీలత అలవర్చుకున్న వీరికి ఈ సౌశీల్యం ముందుముందు ఎంతగానో ఉపయోగపడిందని చెప్పవచ్చు. 4వ తరగతి నుండి అచ్యుత రావు విద్యాభ్యాసం వారి తాలూకా కేంద్రమయిన జగిత్యాలలో కొనసాగింది.

గాంధీగారి ప్రబోధన పట్ల చిన్ననాటి నుండే ఆకర్షితులయినారు వీరు. అయిదవ తరగతి చదువుతున్న పిన్నప్రాయంలోనే వీరు డా॥గుప్త అనే గాంధేయవాది వద్దకు తరచూ వెళ్తుండేవారు. ఖద్దరు దోవతి గాంధీ టోపి ధరించేవారు. ఆ రోజుల్లో నిజాం ఇలాఖాలో (ఒకప్పటి హైదరాబాద్ సంస్థానం) ఖద్దరు దరించుట రాజకీయ నేరంగా పరిగణించబడేది. అయినా శ్రీ అచ్యుత రావు గారు నెహ్రూ షర్టు, ఖద్దరు ధోవతి, గాంధి టోపీ ధరించుట మానలేదు. రోజూ వీరు డా॥ గుప్త క్లినిక్‌లో వెళ్ళి కూర్చొని ఎన్నో ప్రాపంచిక, రాజకీయ విషయాలపై చర్చించుకునేవారు. అస్పృస్యతా నివారణ, మద్యపాన నిషేధం, జంతు బలులను నిరసిస్తూ వీరిరువురూ ఎందరినో ప్రభావితం చేయగలిగారు.

1942లో శ్రీ అచ్యుత రావు 6వ తరగతిలో చేరారు. అప్పుడే గాంధీ దేశానికి 'క్విట్ ఇండియా' పిలుపునిచ్చారు. డా॥ గుప్త మరి ఇంకొందరు స్నేహితులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి గాంధీ సిద్ధాంతాన్ని ప్రచారం చేసేవారు. జగిత్యాల్‌లో గాంధీ సిద్ధాంతాలను తెలిపే కరపత్రాలను పుస్తకాలను కూడా పంచేవారు. దేశానికి 15 ఆగష్టు 1947న స్వాత్యంత్ర్యం సిద్ధించినా హైదరాబాద్ సంస్థానానికి మాత్రం స్వాత్యంత్ర్యం రాలేదు. హైదరాబాద్ సంస్థాన పాలకుడైన నిజాం తాను స్వాతంత్ర్యుడనని, భారతదేశంలో విలీనం కాబోనని ప్రకటించాడు. ఖాసీం రజ్వీ అనే రజాకారు నాయకుడు నిజాంకు తోడై ఢిల్లీలోని లాల్‌ఖిల్లాపై నిజాం పతాకాన్ని ఎగురవేస్తానని ప్రగల్భాలు పలికేవాడు. ప్రజలను నిజాం పేరున హింసలకు గురిచేసేవాడు. ఆనాటి భారతదేశ హోం మంత్రి శ్రీ వల్లభ బాయిపటేల్ నిజాం పట్ల అహింసా సిద్ధాంతం పనిచేయదని గ్రహించినవాడై హైదరాబాద్ సంస్థానంలో మిలటరీ శిక్షణా క్యాంపులకు తన మద్దతు పరోక్షంగా పలికేవాడు. యువకులకు అట్టి శిక్షణ మరియు ఆయుధాల శిక్షణ ఇచ్చేవారు. నాగాపూర్, విజయవాడ, షోలాపూర్, చాందా క్యాంపులలో తన వంతుగా శ్రీ అచ్యుతరావుగారు 15





–20 మంది యువకులను చాందా క్యాంపుకు పంపాడు. పోలీసుల నిర్బంధం పెద్ద అడ్డుగా ఉండే ఆ రోజుల్లో వారు పెద్దపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషనులలో వీరిని అడ్డుకునేవారు. కార్యోత్సాహం గల శ్రీ అచ్యుత రావు మరో పది మందితో కలిసి కాలినడకన చాందా వెళ్ళి ఒక నెల సుశిక్షుతుడై ఆయుధాలతో రాత్రులు నడిచి జగిత్యాల చేరుకున్నారు.

ఆయుధాలపై శిక్షణ, అవగాహన పెరిగిన అచ్యుత రావు పల్లె ప్రజలను చంపి లూటీ చేస్తున్న రజాకారులను నిలువరించేవారు. వీరు రజాకారులను నిలువరించటమే కాక పోలీసు స్టేషనులపై దాడి చేసేవారు. ఆగష్టు 1948లో వీరు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి స్టేషన్ను ధ్వంసం చేశారు. వీరి ధాటికి ఆగలేక పోలీసులు చుట్టు ప్రక్కల గ్రామాలకు పారిపోయారు. అదే రాత్రి రావుగారి బృందం ఒక గ్రామంలో తలదాచుకున్నారు. మరుసటి రోజు పోలీసు బలగం వీరిని అరెస్టు చేసింది. వెంట ఉన్న ఆయుధాలను స్వాధీనపరుచుకుని వీరిపై క్రిమినల్ కేసులు మోపి జగిత్యాలలో జ్యుడిషియల్ కస్టడీలో ఉంచారు. 1948లో కేసు విచారణ ఉండగానే నిజాం కేంద్ర ప్రభుత్వానికి తన మద్దతు ప్రకటించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించాడు. కస్టడీలో ఉన్న శ్రీ అచ్చుత రావు, వారి బృందం విడుదల కావటమేకాకుండా చాందా క్యాంపులో పాల్గొన్న వారందరినీ స్వాతంత్ర్య సమరయోధులుగా ప్రకటించింది. స్వాతంత్ర్య పోరాట ఉద్యమం పోలీసువారి అరెస్టుల వల్ల వీరి చదువుకు అంతరాయం ఏర్పడింది. అయినా 1951లో మెట్రిక్ పరీక్ష పాసయ్యారు. ఆ తర్వాత శ్రీ అచ్యుత రావు హైదరాబాద్ వచ్చి ఇంటర్మీడియెట్ పరీక్షను వివేకవర్ధినీ కాలేజ్ ఆఫ్ కామర్స్ నుండి ఉత్తీర్ణులయ్యారు. వీరికి విద్యాభ్యాసానంతరం సమీప బంధువైన విమలాదేవితో వివాహం జరిగింది. వివాహం తరువాత హైదరబాద్‌లోని గవర్నమెంట్ ప్రెస్‌లో 'జూనియర్ రీడర్'గా చేరి అతి త్వరలో సీనియర్ రీడర్‌గా ప్రమోషన్ పొందారు. ఉద్యోగ బాధ్యతలు నచ్చక వాలంటరీ రిటర్మెంట్ తీసుకొని అడ్వకేటు కావాలన్న ధ్యేయంతో బి.కామ్, లా ఉస్మానియా యూనివర్సిటీ వారి నిజాం కళాశాలలో చదివారు. 1981లో అడ్వకేటుగా నమోదయ్యారు.

వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు. వీరి ధర్మపత్ని శ్రీమతి విమలాదేవి 2002లో కాలం చేశారు. అప్పుడు వీరి వయసు 75 సంవత్సరాలు. అప్పటి నుండి శ్రీ అచ్యుత రావు గారు తమ కుమార్తె దగ్గరే ఉంటున్నారు.

**శ్రీ అచ్యుతరావు సేవా కార్యక్రమాలు :** సర్వే నెంబర్22లో గల అసీఫ్‌నగర్ స్మశానఘాట్, అసీఫ్‌నగర్ దోబీఘాట్, ఆసీఫ్‌నగర్ దేవుని కుంట దాదాపు 16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయి. ఇవి సుమారు వంద ఏళ్ళ నుంచి ఉన్నాగాని, అబ్దుల్ కరీం బొగాడి అనే వ్యక్తికి నిజాం ఫర్మానాతో ఇవ్వబడ్డాయి. పట్టాపొందాక బొగాడి నిరంకుశత్వంగా హిందూ సమాధుల్ని ధ్వంసం చేసి చాకలివారిని ఘాట్‌లోకి రానివ్వలేదు. ఇంతేకాక వారిపై కేసులు బనాయించి వారిని బెదిరించాడు. ఈ విషయాన్ని గమనించి శ్రీ అచ్యుత రావు గారు 1979లో దోబీఘాట్ చాకలి వారిని సమాయత్త పరిచి స్మశాన కమిటీ, దోబీఘాట్ కమిటీలను ఏర్పరిచారు. కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. అన్యాయంగా, చట్టవిరుద్ధంగా బొగాడికి ఇచ్చిన పట్టను రద్దు చేయాలని కోరారు. శ్రీ రావుగారి వినతి మేరకు జిల్లా కలెక్టర్ స్థలాన్ని సందర్శించి వివాదాస్పద భూమి సరిహద్దులను పరిశీలించి, ఆన్యాయంగా ఇవ్వబడ్డ పట్టాను 1981లో రద్దు చేపించగలిగారు. అంతటితో వీరి సేవానిరతి సంతృప్తి చెందలేదు. చందాల రూపంలో కొంత, గౌరవనీయులు శ్రీ బండారు దత్తాత్రేయ గారి ఎంపి నిధుల నుండి



కొంతమేర సేకరించి దక్షిణం మరియు తూర్పు దిక్కులలో కంపౌండ్ గోడ నిర్మాణం చేపించారు. తర్వాతి కాలంలో ఎంపి శ్రీ అంజనికుమార్ సాయంతో 30 లక్షలు సేకరించి స్మశాన ఘాట్‌లో రోడ్లు, విద్యుద్దీపాలు, బాత్రూంలు, మరుగుదొడ్డిల సౌకర్యం కల్పించారు.

**విజయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్:** 1956లో విశాలాంధ్ర ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హైదరాబాద్‌లో ఆవాస సౌకర్యాలు కల్పించటానికి విజయనగర్ కాలనీని ఏర్పరిచారు. రాష్ట్రవాసులందరికై ఉద్దేశించబడినా, ఎక్కువగా ఆంధ్రులకే ఇవ్వబడ్డాయి. ఇది గమనించిన శ్రీ రావుగారు అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడిగా సమన్యాయం చేకూర్చారు. 30 ఏళ్ళ వరకు జాయింట్ సెక్రటరీగా, సెక్రటరీగా, ప్రెసిడెంట్‌గా తన సేవలందించారు. 1969-71 కాలానికి సెక్రటరీగా పనిచేస్తున్న కాలంలో కాలనీవాసుల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కల్పించి, కాలనీ వాసుల మన్ననలకు పాత్రులయ్యారు. సెక్రటరీగా అసోసియేషన్‌కు తన సేవలందించే క్రమంలో రెండు అంతస్థుల భవనాన్ని 1971లో నిర్మింప జేశారు. గ్రౌండ్ ఫ్లోర్ ఆనాటి రాష్ట్ర హోం మంత్రి శ్రీ జలగం వెంగళ రావు ప్రారంభించగా, మొదటి అంతస్థును ఆనాటి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ప్రారంభించారు. ఇవే కాకుండా అసోసియేషన్‌కు శాశ్వతంగా నెలనెలా 50 వేల రూపాయలు సమకూర్చే వనరుల్ని సమీకరించారు. కాలనీలోని రోడ్లను ఆధునీకరించడం, వీధి దీపాలను నిర్వహించటం, మునిసిపల్ అధికారులతో చర్చించి వీధిదీపాల ఆధునీకరణకు సుమారు 60 లక్షల విలువ చేసే విధి దీపాలను సమకూర్చి కాలనీని నిత్య దీపావళిగా వెలుగొందేందుకు ఎనలేని కృషి చేశారు.

**విజయనగర్ కాలనీ స్కూల్:** ఈ కాలనీలో మొదట్లో పాఠశాల లేకపోవడం వల్ల కాలనీ వాసులు ఇబ్బంది పడేవారు. 1964లో శ్రీ అచ్యుత రావుగారి కృషి వలన 1 నుండి 10వ తరగతి వరకు చదువుకునేలా ప్రభుత్వ పాఠశాలను స్థాపించబడింది. అనతికాలంలోనే అది విద్యార్థులతో కిక్కిరిసిపోయింది. వీరు తన పట్టుదల, దీక్షతో ప్రభుత్వం నుండి పాఠశాల గురించి 2 ఎకరాల స్థలాన్ని పొందగలిగారు. మొదట ఎకరం స్థలంలో పాఠశాల స్థాపించాలని నిర్ణయించారు. శ్రేయాంసి బహువిఘ్నాని అన్నట్లుగా రావుగారి అవిరళ కృషికి ఆనాటి జాగీర్దారులు అడ్డుతగిలారు. కోర్టు కేసులు, చిక్కుముడులు ఎన్నో ఎదురయ్యాయి. అయినా పట్టువదలని దృఢదీక్షతో కోర్టులో కేసులన్నీ కొట్టివేయడంతో విజయం సాధించారు. వీరి కృషి వలన ఈ కాలనీ పాఠశాల ఇప్పటికీ అన్నింటిలోకెల్లా ఉత్తమ, ఆదర్శ పాఠశాలగా నిలిచింది.

**ఆంధ్రప్రదేశ్ వెలమ సంఘం మరియు హాస్టల్:** 15 ఏప్రిల్ 1974లో శ్రీ అచ్యుత రావుగారి కృషివల్ల విజయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చొరవ వల్ల అసోసియేషన్ సమావేశంలో వెలమ అసోసియేషన్ స్థాపనకు అంకురార్పణ జరిగింది. 200 మంది ప్రముఖులు హాజరైన ఈ మీటింగుకు మాల్యాల ఎమ్మెల్యే అధ్యక్షత వహించారు. అప్పట్లో సెక్రటరీగా పని చేస్తోన్న శ్రీ రావు గారు వెలమలకో

వెలమ అసోసియేషన్ మరియు హాస్టల్ ఉండాలని, జంట నగరాలలో వెలమ కమ్యూనిటీకి ఇది గొప్ప అవసరం అని సమావేశానికి విన్నవించగా సభ్యులం దరూ అచ్యుతరావుగారి ప్రపోజల్‌కు ఏక గ్రీవంగా అమోదించి, ఆనాటి టిటిడి ఛైర్మెన్ శ్రీ చెలికాని అన్నారావు గారిని ప్రెసిడెంట్‌గా, ఆనాటి హోం మినిష్టర్ స్వర్గీయ జలగం వెంగళ రావు గారి పిఏ అయిన శ్రీ పి.శ్రీనివాస రావు గారిని సెక్రటరీగాను ఉపస్థితులైన సభ్యుల ఆమోదంతో శ్రీ రావుగారు కోశాధికారి గా ఎన్నుకోబడ్డారు. శ్రీ జె. భాస్కర్ రావు టాక్స్ కన్సల్టెంట్ బాచిలర్ క్వార్టర్స్ మొజంజాహీ మార్కెటు గారి ఆఫీసు కేంద్రంగా అసోసియేషన్ తన పనిని ప్రారంభించింది. నగరం నడిబొడ్డు అయిన హిమాయత్‌నగర్‌లో ఒక పెద్ద భవనం అమ్మకానికి ఉందని తెలిసి శ్రీ అచ్యుత రావుగారు నడుం బిగించారు. స్వర్గీయ జెవి నర్సింగ రావు పూర్వ డిప్యూటి ముఖ్యమంత్రిగారి పూనికతో స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు గారి ఆర్థిక సహకారంతో ఇప్పుడున్న భవనం వెలమ అసోసియేషన్ పేరిట రిజిష్టర్ కావించబడింది.

వెలమ అసోసియేషన్ మొదటి సర్వ సభ్య సమావేశంలో శ్రీ అచ్యుత రావు గారి సేవలను మరియు వారి సారథ్యం లోని విజయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారాన్ని ఏ.పి. వెలమ అసోసియేషన్ వేనోళ్ళ కొని యాడింది.

సంఘ సేవకుడు, స్వాతంత్ర్య పోరాట యోధుడు, నలుగురి బాగుకు పాటుపడే శ్రీ అచ్యుతరావు గారిని భారతదేశమే గుర్తించింది. వీరు చేసిన అమోఘమైన, ఆపూర్వమైన సేవలకు 9 ఆగష్టు 2010లో ఆనాటి భారత రాష్ట్ర పతి అయిన శ్రీమతి ప్రతిభా పాటిల్ గారి దివ్యహస్తాల మీదుగా, "క్విట్ ఇండి యా"ఉద్యమానికి వందేళ్ళ సందర్భంగా శ్రీ కొండపల్లి అచ్యుత రావు గారిని ఘనంగా సన్మానించటం శ్రీ రావుగారి జీవితంలో మరుపురాని మధుర ఘట్టం.

ఇంతటి మహోన్నత సేవలందించిన శ్రీ కొండపల్లి అచ్యుత రావుగారు జులై 5, 2019న పరమపదమొందారు. అఖిల భారత వెలమ అసోసియేషన్ కార్యవర్గం మరియు వెలమ వైజయంతి వారి ఆత్మకు శాంతికలుగాలని ఆ భగ వంతున్ని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపింది. •



### ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

# ఐక్యతకు నాంది పలికే కార్తీక వనభోజనాలు




వెలమ జాతి ఐక్యతతో సంఘటిత శక్తిగా ఏర్పడినప్పుడే వెలమ జాతిలోని నిరుపేదలకు ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా అభివృద్ధి చెందడానికి వీలవుతుందని ఎన్‌పిడిసిఎల్ సిఎండి శ్రీ అన్నమనేని గోపాల్ రావు ఉద్భోదించారు.నవంబర్ 24, 2019 ఆదివారం రోజున వెలమ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు అధ్యక్షతన బోగవెల్లి సీనియర్ సిటీజెన్స్ సెంటర్ (వృద్ధాశ్రమం) అమ్మవారిపేటలోని ఆవరణలో కార్తీక మాస వనభోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ అన్నమనేని గోపాల్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించి ప్రసంగించారు. అసంఘటితంగా ఉన్న వెలమ బంధువులను కార్తీక మాస వనభోజన కార్యక్రమం ఒకటిగా చేయుటకు వీలవుతుందని, అందుకు ఈ చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష పాలకవర్గాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారందరు ఒకరికొకరు తమ ఆత్మీయతలను పంచుకోవడానికి వీలు ఏర్పడుతుందని పేర్కొన్నారు. వెలమ జాతిలోని యువతకు సంక్షేమ సంఘం ద్వారా నైపుణ్యాలను పెంపొందించడానికి తగు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. అందుకుగాను సంఘ నాయకులు పట్టుదలతో కృషి చేస్తూ ముందుకు పోవాలన్నారు.

కార్తీకమాస వన భోజన సమావేశానికి ముందుగా వెలమ బంధువులందరూ మహిళలు, పురుషులు కలిసి వృద్ధాశ్రమ ఆవరణలో ఉసిరికచెట్టు వద్ద దీపారాధన చేసి పూజలు నిర్వహించారు.

సమావేశ కార్యక్రమంలో భాగంగా వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు ప్రారంభోపన్యాసం చేస్తూ కార్తీక మాస ప్రత్యేకత, ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఏటా వెలమ బంధువులందరూ పవిత్రమైన కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో దీపారాధనలు, పూజలు



చేసుకొని సుఖశాంతులతో సంతృప్తికర జీవనాన్ని కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలలో హాజరైన వారందరూ పాల్గొని ఆనందించాలన్నారు. ఇటు వంటి కార్యక్రమాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వెలమ యువతకు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని పెంచుటకు కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలని భావించారు. ఈ విషయానికి సంబం ధించి గతంలో వెలమ సంక్షేమ సంఘం తరపున కాకతీయ యూనివర్సిటీ ప్రొఫె సర్ దయాకర్ రావు చేసిన కృషిని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా ఆ అవసరం ఉందని అందుకు శ్రీ దయాకర్ రావు సహకరించాలన్నారు. ఈ విషయమై ప్రొఫెసర్ దయాకర్ రావు ప్రతిస్పందిస్తూ నేను ఎళ్ళవేళలా అందుబాటులో ఉండి వెలమ యువతకు నైపుణ్య పెంపు కార్య క్రమాలను అందరి సహకారంతో నిర్వ హిస్తామని అన్నారు.

వెలమ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పూస్కూరి మోహన్ రావు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని మన వృద్ధా శ్రమ ఆవరణలో నిర్వహించి ఇక్కడకు వచ్చిన మన వెలమ బంధువులందరికీ వృద్ధాశ్రమ భవనం, ఇతర పరిసర వాతా వరణాన్ని చూపించినట్లయినదని దీనికి కారణమైన అధ్యక్ష పాలకవర్గానికి కితాబి చ్చారు. వృద్ధాశ్రమాన్ని ప్రత్యేక పరిస్థితు లలో నిర్మించుకున్నామని అందుకు ఇబ్బందికరంగా జీవిస్తున్న వృద్ధులు, ఇతర వేర్వేరు కారణాల వలన ఆశ్రమం లో ఉండగలిగే వెలమ బంధువులు నిర్మోహమాటంగా ఈ అవకాశాన్ని సద్వి నియోగపరుచుకోవలన్నారు.

వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి శ్రీ బొంపెల్లి వెంకట్రావు మాట్లాడుతూ దక్షణాయనం లో కార్తీకమాస పవిత్రతను వివరిస్తూ ఈ సమయంలో సాధారణంగా జలాశ యాలు నిండి పంట పొలాలు పచ్చ దనంతో ఆహ్లాదన్నిస్తాయి. ఈ మాసంలో సంతోషంగా ఉసిరిక చెట్ల వద్ద దీపారాధ నలు చేయడం మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. గతంలో వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వ ర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వ హించడం జరిగింది. కొన్ని కారణాల వల్ల ఆ కార్యక్రమాన్ని కొనసాగించలేక పోవటమైనది. ఆగిపోయిన ఈ కార్యక్ర మాన్ని వెలమ సంక్షేమ సంఘం కమిటి నిర్ణయానుసారం శ్రీ పల్లెపాటి వెంకటే శ్వర్ రావు ఆధ్వర్యంలో తిరిగి డిసెంబర్ 2019 నుండి కొనసాగించుటకు నిర్ణ యం జరిగిందని తెలుపుచున్నాము. అదేవిధంగా వచ్చే సంక్రాంతికి ముందు గత సంవత్సరంలో వలె మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలుపు టకు సంతోషిస్తున్నాము. ఈ కార్యక్రమం లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయ వంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి హాజరైన ముఖ్య అతిథి శ్రీ అన్నమనేని గోపాల్ రావును, వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరం గల్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పూస్కూరి మోహన్ రావును, విశిష్ట అతిథులు వెలమ సంక్షేమ సంఘం, హుజురాబాద్ అధ్యక్షులు శ్రీ బోయినపల్లి రామారావును, వెలమ సంక్షేమ సంఘం ములుగు అధ్యక్షులు శ్రీ దివాకర్ రావు ను, వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కమిటి సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. వృద్ధాశ్రమ ఆవరణలో ఆశ్రమ నిర్వాహకులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పల్లెపాటి విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో చేసిన వనభోజన మహోత్సవ ఏర్పాట్లు బాగున్నాయని అభి నందించారు.

కార్తీక మాస వన భోజన కార్యక్రమం లో సుమారు 750 మంది వెలమ బంధువులు హాజరై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆటలు, పాటలు, సాంస్కృతిక నృత్యాలు నిర్వహ ణలో భాగంగా అనుభవమున్న యాంక ర్‌ను నియమించుకొని కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మహిళలు ఉత్సాహం గా, చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమా లలో విజేతలకు బహుమతులు ప్రధా నం చేయడం జరిగింది.

కార్యక్రమాల తదనంతరం హాజరైన ముఖ్య అతిథి, విశిష్ట అతిథులు, ఆహ్వాని తులు వివిధ గ్రామాల నుండి హాజరైన వెలమ బంధువులు అందరికీ, శ్రేయోభి లాషులకు కార్యక్రమం విజయవంతం అవడానికి దోహదపడిన నిర్వాహకులకు వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరం గల్ జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీ తక్క ళ్ళపల్లి శ్యాంసుందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. •



# రెడ్‌క్రాస్ సొసైటీకి రెండవసారి కటికనేని



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్రానికి రెండవసారి ప్రధాన కార్యదర్శిగా మరియు చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా శ్రీ కటికనేని మదన్‌మోహన్ రావు నియమితులయ్యారు. రెడ్‌క్రాస్ సొసైటీలో చేరిన నాటి నుండి వారి బాధ్యతాయుతమైన పనితీరును అంకిత భావాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి మరో మూడేళ్ళు సేవలందించే అవకాశం ఇచ్చింది. నిజానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు నిర్వహించాల్సిన ఈ బాధ్యతను వీరిపైనున్న నమ్మకంతో మరోసారి అప్పగించారు. రాష్ట్ర గవర్నర్ అధ్యక్షతన నడుస్తున్న ఈ సంస్థలో పని చేస్తున్న శ్రీ మదన్‌మోహన్ రావు గతంలో ఆశించిన దానికంటే అధికంగా హెల్త్ క్యాంప్స్, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ అరేంజ్ చేయించి నిర్వహించడం, ముఖ్యంగా అంతకు ముందున్న దానికంటే రెట్టింపు రక్తాన్ని సేకరించడానికి చేపట్టిన చర్యలు అభినందనీయం. అందుకే ఉన్నతాధికారుల ప్రశంసలు, అవార్డులు పొందగలిగారు.

'తెల్లనిరంగు దానిపైన ఎర్రని క్రాస్' చిహ్నమే రెడ్‌క్రాస్ సేవలను గుర్తు చేస్తుంది. ఒకానొక సందర్భంలో అనుకోకుండా గాయాలపాలై చికిత్స అందక అవస్థలు పడుతున్న వారిని చూసి ఒక వ్యక్తి (హెన్రీ డ్యూనంట్) చలించి వారికి అత్యవసర చికిత్సకొరకు సాయపడినప్పుడు, ఇటువంటి సమయంలో ఆదుకోవడానికి ఒక సేవాసంస్థను ఏర్పాటు చేయాలన్న సంకల్పం కలిగి 1864లో ఇది ఏర్పడింది. ఇది అంతర్జాతీయ, జాతీయ సంస్థగా పేరొంది సేవలందిస్తున్నది. ఇందులో మానవత్వం, సేవాతత్వం స్పష్టంగా కనిపింపజేసి ప్రభుత్వ సహాయకపాత్ర పోషిస్తుంది. ఈ సంస్థ సేవలకుగాను ఇప్పటి వరకు ఏ వ్యక్తిగాని, సంస్థకుగాని దక్కని అరుదైన గౌరవం దక్కింది. అంటే నాలుగు సార్లు నోబుల్ బహుమతులు అందుకుంది.

గతంలో ఈ సంస్థ కొంతవరకు డొనేషన్స్ పైనే ఆధారపడి ఉండాలి. అయితే స్వతహాగా ఇన్‌కమ్ సోర్స్ గురించి ఆలోచించి జనరిక్ మెడికల్ షాప్స్ ఏర్పాటు చేస్తూ నిర్వహిస్తున్నది. అంతేకాకుండా ఓల్డ్‌ఏజ్ వారికి సేవలందించడానికి కొందరికి శిక్షణ ఇప్పించి అవసరమైన వారికి పంపించడం జరుగుతుంది. ఈ విషయంలో ఈ సిఇఓ తరచుగా మెడికల్ షాప్స్‌ను విస్తరించడం, నర్సింగ్ సేవలు అందించడంలో ఈ రాష్ట్రం అగ్రస్థానంలో ఉండేవిధంగా కృషి చేశారు. ఈ మధ్యనే భారతదేశ అధ్యక్షులు హైదరాబాద్ వచ్చి దీనికి సంబంధించిన ఒక యాప్‌ను ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సంప్రదించి సేవలు పొందవచ్చును. ఇందులో సభ్యత్వం పొందగోరువారు రూ 1000/- చెల్లించి పొందవచ్చును. కొత్తగా వచ్చిన గవర్నర్ శ్రీమతి తమిళసై ప్రోత్సాహానికి శ్రీ మదన్‌మోహన్ రావు కృషితోడై 33 జిల్లాల్లో 15 లక్షల సభ్యులను చేర్పించగలిగారు. ప్రస్తుతం ఇది ఒక ప్రపంచ రికార్డుగా నిలిచిపోయింది.

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన ఈ కటికనేని ఒక కళాశాల లైబ్రేరియన్‌గా ఉద్యోగ ప్రస్థానం గావించి ప్రమోషన్‌తో లెక్చరర్ అనిపించుకొని ఆ తర్వాత గ్రూప్స్ రాసి, రెవెన్యూశాఖలో చేరి తహసీల్దార్‌గా, ఆర్‌డిఓగా, డిఆర్ఓగా చేసి పదవీ విరమణ పొంది, ప్రస్తుతం ఈ రకమైన సేవలందించడం అభినందనీయమని చెప్పవచ్చు. •



# కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంఘం సంక్షిప్త వార్తలు





**సంక్రాంతి ముగ్గుల పోటీ & పతాకా విష్కరణ :** పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా పద్మనాయక కళ్యాణ మండపంలో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 70 మంది స్త్రీలు పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సొలేషన్ బహుమతులు ప్రధానం చేశారు. 71వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాలికల వసతి గృహం, పద్మనాయక కళ్యాణ మండపం, ఇరుకుల్లలోని వృద్ధాశ్రమంలో సంఘ అధ్యక్షులు శ్రీ జువ్వాడి రంగారావు జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ వేడుకలలో ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్ రావు వెలమ బంధువుల పాల్గొన్నారు. బాలికల వసతి గృహ విద్యార్థిని తానిపర్తి హరిత వేసిన భారత మాత చిత్రపటం ఆకర్షణీయంగా ఉండటం వల్ల బహుమతి ప్రధానం చేశారు.

**క్యాలెండర్ ఆవిష్కరణ :**

పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో 2020 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐవా మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, కరీంనగర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జువ్వాడి రంగారావు, ఉపాధ్యక్షులు శ్రీ బుద్దినేని నర్సింగ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్ రావు, సంయుక్త కార్యదర్శి శ్రీ గంద్ర కమలాకర్ రావు, కోశాధికారి శ్రీ బుద్ధినేని గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

**బాలుర వసతి గృహం మూసివేత :**

ఇరుకుల్ల గ్రామ పరిధిలోని పద్మనాయక బాలుర వసతి గృహంలో విద్యార్థులు ఆశించిన మేరకు చేరకపోవడం వల్ల ఈ వసతి గృహాన్ని మూసివేసి ఇట్టి భవనాన్ని గురుకుల పాఠశాలకు అద్దెకు ఇచ్చినట్లు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరు ప్రసాద్‌రావు తెలిపారు. అయితే ఈ భవనానికి అదనంగా రెండు అంతస్థులు నిర్మించాలని సంకల్పించామన్నారు. ఈ సముదాయ నిర్మాణాన్ని దాతల సహకారంతో నిర్మించతలపెట్టామని, ఒక గదికి 3లక్షల విరాళం ఇచ్చేవారు సూచించిన పేరిటా శిలాఫలకాన్ని పెడతామని చెప్పారు. ఇప్పటివరకు న్యాయవాది శ్రీ కాసుగంటి మాధవ రావు 3 లక్షలు, శ్రీమతి బూరుగుపల్లి సుమతి వెంకటేశ్వర్ రావు 3 లక్షలు, శ్రీమతి వెన్నమనేని ఉమా జగన్మోహన్ రావు 3 లక్షల రూపాయలు విరాళంగా అందించారని శ్రీ బల్మూరి ప్రసాద్ రావు తెలిపారు. ●



# జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు



## క్యాలెండర్ ఆవిష్కరణ:

డిసెంబర్ 27, 2019 శుక్రవారం రోజున పద్మనాయక కళ్యాణ మండపం జగిత్యాల్‌లో వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ జిల్లా 2020 సంవత్సర క్యాలెండర్‌ను జగిత్యాల్ శాసన సభ్యులు డా॥ మకునూరు సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలమలు ఇతర కులాలకు ఆదర్శంగా ఉండాలని, సామాజిక అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచించారు. మాజీ శాసన మండలి సభ్యులు శ్రీబండారి కమలాకర్‌రావు మాట్లాడుతూ వృద్ధాశ్రమ నిర్మాణం కొరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనంద్‌రావు, ఉపాధ్యక్షులు శ్రీ చిట్నేని రవికుమార్ రావు, శ్రీ సాగి రామారావు, కోశాధికారి శ్రీ అయిల్నేని రవీందర్ రావు, సంఘటన కార్యదర్శులు శ్రీ సాగి శ్రీధర్ రావు, శ్రీ బండారి దివాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ మెన్నేని శ్రీనివాస రావు, శ్రీ వక్రాల శ్రీనివాస్ రావు, శ్రీ అల్లాల హరిక్రిష్ణా రావు, శ్రీ అయిల్నేని రవికుమార్, శ్రీమతి కొండపల్కల వినిత, శ్రీమతి మేన్నేని మంజుల, మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్నమనేని రాజేశ్వర్ రావు, శ్రీ ముప్పాళ్ళ రాంచందర్ రావు, ఉత్సవ కమిటి అధ్యక్షులు శ్రీ మాదాడి సుధాకర్ రావులతోపాటు పెద్ద ఎత్తున వెలమ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు :

జనవరి 11, 2020 శనివారం రోజున వెలమ సంక్షేమ మండలి జగిత్యాల్ ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు, భోగి మంటలు, గంగిరెద్దుల ఆటలతో ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. ముగ్గుల పోటీలలో దాదాపు 100 మంది మహిళా సభ్యులు పాల్గొన్నారు. రంగవళ్ళులను అందంగా తీర్చిదిద్దిన సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి శ్రీమతి కొంపల్లి సాహితి, ద్వితీయ బహుమతి శ్రీమతి యాచమనేని పవిత్ర, తృతీయ బహుమతి శ్రీమతి ఐల్నేని మౌనిక, ప్రోత్సాహక బహుమతులు శ్రీమతి ఐల్నేని కవిత, శ్రీమతి వంగపల్లి లక్ష్మిలకు అందివ్వగా జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి అల్లాల అనూష, ద్వితీయ బహుమతి బియ్యాల అశ్రిత, తృతీయ బహుమతి అల్లాల రశిత మరియు ప్రోత్సాహక బహుమతులు మానస, సిరిచందనలు గెలుపొందారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు





గా జగిత్యాల్ శాసన సభ్యుల సతీమణి శ్రీమతి రాధిక సంజయ్ కుమార్, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ గంద్ర రాఘవేందర్ రావులు హాజరుకాగా సంఘ అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయిని పల్లి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీ సాగి రామా రావు, కోశాధికారి శ్రీ ఐల్నేని రవీందర్ రావు, సంఘటన కార్యదర్శులు శ్రీ సాగి శ్రీధర్ రావు, శ్రీ బండారి దివాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ మెన్నేని శ్రీనివాస్ రావు, శ్రీ వక్రాల శ్రీనివాస్ రావు, శ్రీ అల్లాల హరిక్రిష్ణ రావు, శ్రీ ఐల్నేని కరుణాకర్ రావు, శ్రీ మిట్టపల్లి రాజేందర్ రావు, శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీమతి కొండపల్కల వినిత, శ్రీమతి మెన్నేని మంజులలు పాల్గొన్నారు.

అలాగే ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా శ్రీమతి పైడిపల్లి విజయ, శ్రీమతి బల్మూరి సరళ, శ్రీమతి చిట్నేని విజయలక్ష్మి, శ్రీమతి పొనుగోటి శ్రీలత, శ్రీమతి దొనకంటి వర్మ, శ్రీమతి నన్నపునేని శ్రీలతలు వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలను సన్మానించారు. •

### ప్రపంచ ప్రసిద్ధ మైక్రోసాఫ్ట్ సంస్థలో ఇంటర్న్ షిప్‌కు...

# పుల్లూరి వైష్ణవి ఎంపిక



మొగ్గగా ఉన్నప్పుడు ఆకుల మాటున అణిగిమణిగి ఉండి విరబూయగానే, తన పరిమళంతో నలుగురికి ఆహ్లాదం పంచుతుంది. పూవు. పెద్దపల్లి వాస్తవ్యులైన శ్రీ పుల్లూరు చంద్రశేఖర్ రావు, శ్రీమతి రమాదేవి దంపతుల పుత్రిక చి॥ పుల్లూరి వైష్ణవి. ఈ చిరంజీవి విద్యాభ్యాసం నిమిత్తం ఆమె తల్లిదండ్రులు పెద్దపల్లికి తమ మకాం మార్చారు. శ్రీ చంద్రశేఖర్ రావు ఒక ప్రయివేట్ సంస్థలో ఉద్యోగం చేస్తుండగా తల్లి శ్రీమతి రమాదేవి గృహిణి.

సెయింట్ ఆన్స్ హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చదివిన వైష్ణవి ఆది నుండే తన ప్రతిభ కనబరుస్తూ వచ్చింది. హైదరాబాద్‌లోని నారాయణ జూనియర్ కాలేజ్‌లో ఎంసెట్, జెఇఇ మెయిన్స్‌లో మంచి మార్కులు సాధించింది. చైతన్య భారతి ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు కంప్యూటర్ సైన్స్ (వెబ్ డెవలప్‌మెంట్ & పైథాన్)లో కొన్ని ప్రాజెక్టులను చేసి తన ప్రతిభా పాటవాలతో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన "మైక్రోసాఫ్ట్" సంస్థలో శిక్షణ (ఇంటర్న్‌షిప్)కు ఎంపికయింది. శిక్షణ పూర్తి అయ్యాక ఆ సంస్థవారే చి॥ వైష్ణవిని తమ కంపెనీలో పూర్తి స్థాయి ఉద్యోగినిగా చేర్చుకోవటం వీరి ప్రతిభా పాటవాలకు నిదర్శనం.

కాంపిటీటివ్ కోడింగ్ (సాఫ్ట్‌వేర్), ఆటలు, సినిమాల యందు ఆసక్తిగల వైష్ణవికి కొత్త విషయాలు తెలుసుకోవాలన్న ఆసక్తి మెండు. ఎంబిఏ చేయాలనుకుంటున్న ఈ నిత్యవిద్యార్థి తన తల్లి దండ్రులకు, బంధుమిత్రులకు, ప్రత్యేకించి తనకు ఆర్థిక సహాయమందించిన ఐవాకు తన కృతజ్ఞతలు తెలిపింది.

ప్రపంచ ప్రసిద్ధ మైక్రోసాఫ్ట్ కంపెనీలో ఉద్యోగం సంపాదించిన చిరంజీవి పుల్లూరు వైష్ణవి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలనందుకోవాలని ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి ఆకాంక్షిస్తుంది. •

# స్మృత్యాంజలి



## స్వర్గీయ కాసుగంటి విజయ రామారావు

జననం: 15-08-1948 మరణం : 01-02-2001

నిజామాబాద్ జిల్లా, బాద్గున వాస్తవ్యులు...

---

**భార్య : కాసుగంటి సువర్ణ**

**కొడుకు-కోడలు**

కాసుగంటి కళ్యాణ్ రావు - లక్ష్మి

**కూతుళ్లు - అల్లుళ్లు**

మెసినేని లత - శ్రీనివాస రావు

చెప్యాల లావణ్య - రాధాకిషన్ రావు

మనవల్లు & మనవరాళ్లు : కాసుగంటి గ్రీష్మ, కాసుగంటి అర్జున్ విజయ రామారావు,
మెసినేని కీర్తన, మెసినేని ధర్శన, చెప్యాల వేద, చెప్యాల వరుణ్...

### ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# ఘనంగా కార్తీక వనసమారాధన



ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 24, 2019న మద్దులపల్లి పద్మనాయక వెలమ కళ్యాణ మండపం స్థలంలో వికారినామ సంవత్సర కార్తీక వన సమారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమానికి వెలమ బంధువులు పెద్ద ఎత్తున హాజరైనారు. కార్తీకమాసంలో జనాలంతా వనాలకెళ్ళి ఆ వనాలలోని ఉసిరిచెట్టును పూజించి, దాని నీడలో వన భోజనాలను ఆరగించుట ఉత్తమమని మన పురాణాలు చెబుతున్నాయి. దానిలో భాగంగానే కార్తీకమాసంలో వన భోజనాలకెళ్ళుట ఆచారమైయున్నది.

కార్తీకమాస వనసమారాధనలో భాగంగా ఉదయం 10 గంటలకు ఉసిరి, తులసి మొక్కల దగ్గర శ్రీ గుడిపుడి ప్రభాకర్ రావు శ్రీమతి సుమతి, శ్రీ నడిపల్లి జగదీప్ శ్రీమతి సృజన దంపతులు శ్రీ గండికోట నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించుట జరిగినది. పూజానంతరం హాజరైన బంధువులంతా ఉసిరి, తులసి మొక్కలకు ప్రణమిల్లి శర్మగారి ఆశీర్వాదములు పొందుట జరిగినది.

స్వాగత వచనాలలో భాగంగా శ్రీ గుండపునేని వెంకట రాంమోహన్ రావు మాట్లాడుతూ యాంత్రిక జీవనము గడుపుతూ ప్రేమాభిమానాలకు దూరమౌతున్న నేటి యుగంలో అంతాకలిసి వనాలలో భోజనం చేసినట్లయితే వనభోజనాలు మనలోని ఒత్తిళ్ళను తొలగించి, మనలో ఆధ్యాత్మిక భావనను, సంతోషాన్ని కలిగిస్తూ బంధుత్వాలను, స్నేహాలను పెంపొందించుటతో పాటు, పదిమందిలో మెలిగే పద్ధతుల్ని, గౌరవ మర్యాదలను తెలియజేస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు.

ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావుని, ఐవా కార్యవర్గ సభ్యులు, ఖమ్మ జిల్లా వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రామడుగు సీతారామారావు, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత, జిల్లా కోశాధికారి శ్రీ పయిడిమర్రి వెంకటేశ్వర్ రావు మరియు జిల్లా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్‌బాబులను వేదికపైకి ఆహ్వానించుట జరిగినది. అనంతరం వేదికపైన ఆసీనులైన పెద్దలంతా స్వర్గీయ జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు.

జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ సంఘం స్థాపించిన నాటి నుండి ఐవా షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తూ వస్తున్నామని, ఎంతో మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు ఐవా





మరియు కెప్టెన్ జలగం రామారావు సతీమణి స్వర్గీయ జలగం శిరీష మెమోరియల్ ద్వారా ఉపకార వేతనాలు ఇప్పించుట జరుగుతున్నవని, ఈ సంవత్సరం శిరీష మెమొరియల్ ఉపకార వేతనాలను సత్తుపల్లిలో జలగం వెంగళ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌరవనీయులు కెప్టెన్ రామారావు గారు మరియు శ్రీ జలగం ప్రసాదరావు చేతుల మీదుగా ఇప్పించినారని తెలిపారు. సభ్యులంతా ఇతోధిక ఉత్సాహంతో కళ్యాణ మంటపం కొరకు ఆర్థిక సహాయం చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం క్యాలెండర్ బదులుగా ఖమ్మం జిల్లా అసోసియేషన్ సభ్యులందరి పూర్తి చిరునామా మరియు మొబైల్ నంబర్లతో ప్రింట్ చేయించిన బుక్‌లెట్‌ను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి ప్రతి సంవత్సరం ఆర్థిక చేయూత నందిస్తున్న శ్రీ రాంపల్లి రంగారావు–శ్రీమతి జయదుర్గ దంపతులు వారి పిల్లలు చి॥ అంజనా, పద్మజ మరియు చి॥ లోహిత్‌రాయ్‌ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతారామారావు మాట్లాడుతూ ఐవాలో మన జిల్లా అసోసియేషన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, అదంతా మీ అందరి సహాయ సహకారాల వల్లనే సాధ్యమైనదని, సంఘం ద్వారా, శిరీష మెమొరియల్ ద్వారా ఉపకార వేతనాలు పొందిన పిల్లలంతా కష్టపడి చదువుకొని, ఉన్నతంగా ఎదిగి సమాజానికి, సంఘానికి సహాయపడాలని, అడాప్ట్ ది స్టూడెంట్ స్కీమ్ కింద ఈ సంవత్సరం ఎక్కువ మందికి అవకాశం కల్పించే అవకాశమున్నదని పేద విద్యార్థినీ విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.

ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత మాట్లాడుతు పెద్దఎత్తున హాజరైన వెలమ బంధువులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఐవా మరియు శిరీష మెమోరియల్ ద్వారా సహాయం పొందిన పిల్లలంతా బాగా కష్టపడి చదువుకోవాలని, అదేవిధంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘ పురోభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఆర్థికంగా ఉన్నవారంతా మన సామాజిక వర్గ పేద పిల్లలకు సహాయ సహకారాలందించి వారంతా చక్కగా చదువుకొనసాగించుటకు సహకరించాలని కోరారు.

జిల్లా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు మాట్లాడుతు సంఘం ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు చక్కగా నిర్వహించుట జరుగుతున్నదని, ప్రతి ఒక్కరూ సంఘ పురో





భివృద్ధికి తోడ్పడాలని మరియు కళ్యాణ మంటపం స్థలం కొరకు సభ్యులంతా ఆర్థికంగా సహాయపడాలని కోరారు.

శ్రీ రాంపల్లి రంగారావు కుమార్తె చి॥ అంజనా పద్మజ మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ ద్వారా అన్ని కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తూ, సామాజిక వర్గములో పేద పిల్లలకు ఐవా మరియు శిరీష మెమోరియల్ ద్వారా స్కాలర్‌షిప్స్ మరియు అడాప్ట్ ది స్టూడెంట్ స్కీమ్ ద్వారా వారిని చదివించి, వారి ఉన్నతికి తోడ్పాటునందించటం చాలా అభినందించాల్సిన విషయమని కొనియాడారు.

ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ సంకినేని శ్రీనివాస రావు, శ్రీ రామడుగు రవీందర్ రావు, శ్రీ నేలవెల్లి అరుణాకర్ రావు, శ్రీ బచ్చుపల్లి రవికుమార్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంఘ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలందించాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి శ్రీ రాంపల్లి రంగారావు కుటుంబం, శ్రీ రామడుగు రవీందర్ రావు, శ్రీ మేడవరపు చిట్టి బాబు, శ్రీ సంకినేని శ్రీనివాస రావు, శ్రీ కొత్తపల్లి రామ్మోహన్ రావు, శ్రీ బచ్చుపల్లి రవికుమార్‌లతో పాటు మరికొందరు దాతలు కూడా విరాళాలు అందించుట జరిగినది. అధ్యక్షులు వారందరికీ ధన్యవాదాలు తెలియజేయుట జరిగినది.

అనంతరం సభ్యులంతా ఆనందోత్సాహాల మధ్య వనభోజనాలను ఆరగించుట జరిగినది. తర్వాత సోదరీమణులకు ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించుట జరిగినది. శ్రీ శెట్టిపల్లి శ్రీనివాస రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగించుట జరిగినది.

– చెలికాని హనుమంత రావు




### ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికారి నామ సంవత్సర సంక్రాంతి సంబరాలను జనవరి 12,2020న బురహాన్‌పురంలోని మద్రు కాంప్లెక్స్ మైదానంలో ఘనంగా నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై తీరొక్క రంగవల్లులతో మైదానమును తీర్చిదిద్దుట జరిగినది.

ప్రకృతి సోయగమంతా ముత్యాల ముగ్గాయె అన్నట్లుగా చుక్కల అంచులతో భూమాత రంగురంగుల చీరను కట్టిందా? లేక తంగేడు, మోదుగ, బంతి, చేమంతి, మల్లె, మందారం వంటి ప్రకృతి పూలన్నీ కలిసి ముగ్గుల్లో రంగులై మెరిశాయా అన్నట్లుగా కనువిందు చేశాయా ముగ్గులు, సంప్రదాయ దుస్తుల్లో రంగవల్లులను పరిచేందుకు వచ్చిన మహిళలు, బుడుగుల కేరింతలు, సందర్శకుల కోలాహలంతో మైదానమంతా అంబరాన్నంటె సంక్రాంతి రంగవల్లుల సందడే.

సంక్రాంతి అంటే రంగవల్లులు మాత్రమే కాదు హరిదాసులు పాడే రామ కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, కోడి పందాలు, గాలిపటాలు, పాడిపంటలు, భోగిపళ్ళు, పులగాలు, పరమాన్నాలతో కూడిన పంచభక్ష్యాలు ఇంకా, ఇంకా... మరెన్నో... ఈ పోటీలలో ఒకే ఇంటి నుండి నానమ్మ,కోడలు, మనుమరాలు, అమ్మమ్మ, బిడ్డ, మనుమరాలు మూడు తరాల వారు పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దుట చాలా సంతోషించవలసిన విషయం. సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నట్లుగా వారిని చూసిన వారంతా కొనియాడుట జరిగినది.



స్వాగత వచనములలో భాగంగా శ్రీ గుండపునేని రామ్మోహన్ రావు ముఖ్య అతిథిగా ప్రముఖ పిల్లల వైద్యులు డా॥ పంచినేని బాపురావు వేదికపైకి ఆహ్వానించుట జరిగినది. సభాధ్యక్షులుగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, పూర్వ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్‌బాబు, శ్రీమతి పంచినేని శిరీష, శ్రీమతి పులిగుండ్ల స్వర్ణలత, శ్రీమతి గుడిపుడి విజేత, శ్రీమతి పేరాల రాణిలను వేదికపైకి ఆహ్వానించుట జరిగినది.

జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, సంఘ సభ్యులు అందరూ కలిసి శ్రీ వద్దినేని లక్ష్మణ రావు కుమార్తె స్వర్గీయ



వద్దినేని శ్రీజ ఆత్మశాంతి కొరకు నివాళులు అర్పించుట జరిగినది. ప్రతి యేడు మాదిరిగానే ఈ ఏటా కూడా స్వర్గీయ శ్రీజ జ్ఞాపకార్థం వద్దినేని బ్రదర్స్




ఈ సంక్రాంతి సంబరాలకు స్పాన్సర్ చేయటం జరిగినదని అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు తెలియజేశారు. పాల్గొన్న సోదరీమణులకు మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే వేదికపై గల పెద్దల చేతులమీదుగా ఖమ్మం జిల్లా వెలమ అసోసియేషన్ నూతన క్యాలెండర్ 2020ను ఆవిష్కరించడం జరిగింది.

సోదరీమణులంతా సంస్కృతి, సంప్రదాయాలకు పట్టం కడుతూ రంగవల్లులను పాడిపంటలు,కోడిపందాలు,గొబ్బెమ్మలు, భోగిమంటలు మొదలైన ఇతివృత్తాలను ఎన్నుకొని సామాజిక చైతన్యం వెల్లివిరిసేలా తీర్చిదిద్దారని కొనియాడుట జరిగినది. ఈ సంవత్సరం ముఖ్య అతిథి డా॥ బాపురావు సూచన ప్రకారం తరతరాల నుండి వేస్తున్న వైకుంఠ ద్వారాలు, రథాలు మొదలైన ముగ్గులను వేసిన వారికి కూడా బహుమతులు ఇవ్వటం జరిగిందన్నారు అధ్యక్షులు.

మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు మాట్లాడుతూ మనమంతా చాలా కోలాహలంగా రంగురంగుల ముగ్గులతో, గొబ్బెమ్మలు, భోగిపళ్ళు, పిండి వంటలతో చాలా ఆనందదాయకంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని తెలిపారు. పల్లె వాతావరణాన్ని పట్నాలలో ఉన్న నేటి తరాలకు తెలియజేయటం చాలా సంతోషంగా ఉందని, ఇది మనందరి బాధ్యత అని తెలియజేశారు.

శ్రీమతి పులిగుండ్ల స్వర్ణలత మాట్లాడుతూ ఈ సారి పోటీలలో పెద్దలతో పాటు యువతులు, పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొనుట సంతోషించవలసిన విషయమని, ముగ్గులు మహిళల్లోని ప్రతిభకు నిదర్శనమని తెలియజేశారు. శ్రీమతి పంచినేని శిరీష మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గుల పోటీలతో మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీయటమేగాక, రంగవల్లులతో ఎంతో సైన్స్‌తోపాటు, సోదరీమణుల ఆరోగ్యం కూడా ముడిపడి ఉన్నదని తెలిపారు.

ముఖ్య అతిథి డా॥ పంచినేని బాపు రావు మాట్లాడుతూ ప్రతి ఏటా సంఘం ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్నారని, అన్ని కార్యక్రమాలకు ముఖ్యంగా ఇటువంటి కార్యక్రమాలకు సోదరీమణులందరిని ఆహ్వానించి, రంగవల్లుల వంటి పోటీలు నిర్వహించి వారిలో సంఘటిత శక్తిని పెంచుతాయనుటలో సందేహం లేదని తెలియజేశారు. సంప్రదాయ ముగ్గులకు కూడా ఈ సంవత్సరం బహుమతులు అందజేయుట సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి శ్రీమతి పొనుగోటి నీరజ మురళి, ద్వితీయ బహుమతి శ్రీమతి తూముల సరిత సుధాకర్ రావు, తృతీయ బహుమతి శ్రీమతి రామడుగు సరళ వేణుగోపాల్ రావులకు అందజేయటం జరిగింది. పోటీలలో చుక్కలు లేకుండా సంప్రదాయ ముగ్గులు వేసిన బహుమతిని శ్రీమతి మ॥ ఉమ సతీష్‌కు ఇవ్వటం జరిగింది. బహుమతి ప్రధానంతరం అహుతులందరికీ సంప్రదాయ పిండివంటలతో అల్పాహారాలను అందించుట జరిగినది.

శ్రీమతి గుడిపుడి విజేత వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

**- చెలికాని హనుమంత రావు**



## దండుమైలారం వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# పద్మనాయక వెలమ కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సవం



హైదరాబాద్ నగరానికి 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న దండుమైలారం (రాచకొండ) గ్రామంలో దాదాపు 10 వేల జనాభా ఉంది. ఇందులో 40 కుటుంబాలు వెలమ సామాజిక వర్గానికి చెందినవారివి ఉన్నాయి. ఇక్కడి యువత చక్కటి విద్యావంతులై ఆర్థికంగా స్థిరపడి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలలో నివసిస్తున్నారు. నగరానికి చేరువలో ఉండుట వలన తరచూ గ్రామానికి వచ్చి పోతుంటారు. అలాంటి సందర్భంలో పద్మనాయక వెలమ కుటుంబాలకు చిన్న చిన్న కుటుంబ వేడుకలు జరుపుకోవడానికి ఒక చక్కటి కమిటీ హాలును నిర్మించుకోవడం సముచితంగా ఉంటుందని ఒక చక్కటి ఆలోచనతో చేశారు స్థానిక పెద్దలు. అనుకున్నదే తడవుగా కొంత మంది ప్రముఖులు, యువకులతో గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకొని కమ్యూనిటీ హాలు నిర్మించాలని నిర్ణయించారు. వెనువెంటనే ఇందుకుగాను ఒక కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ సంఘాన్ని వెంటనే రిజిష్టర్ చేయడం జరిగింది. గ్రామంలో కొంత మొత్తాన్ని చందాలుగా వసూలు చేసి ఒక హాలు నిర్మాణం చేయబడింది.

అనతి కాలం తరువాత నూతన కార్యవర్గానికి శ్రీ యల్లపురి స్వామిరావు అధ్యక్షులుగా, శ్రీ సందినేని తిరుమల రావు కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. వీరితో పాటు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కార్యవర్గం ఏర్పడిన తరువాత కమ్యూనిటీహాలును పూర్తిస్థాయిలో అన్ని వసతులతో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామంలోని స్థానికులు నగరంలో స్థిరపడిన గ్రామస్తులను ప్రత్యేకంగా కూకట్‌పల్లిలో స్థిరనివాసాలు ఏర్పర్చుకొన్న దండుమైలారం వాస్తవ్యులే కాక అక్కడే స్థిరనివాసముంటున్న స్థానిక వెలమ బంధువులనుండి పెద్ద మొత్తంలో విరాళాలు సేకరించారు.

సహృదయులు, శ్రీశైలం వెలమ చౌల్ట్రీ అన్నదాత శ్రీ కుర్మయ్యగారి కొండల్ రావు, శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కూకట్‌పల్లి శాసనసభ్యులు శ్రీ మాధవరం కృష్ణారావులతోపాటు మరెందరో ప్రముఖులు ఇతర






సామాజిక వర్గానికి చెందినవారు కూడా ఇతోధిక ఆర్థిక సాయమందించారు. దానితో కార్యవర్గ సభ్యులు నిరంతరం శ్రమించి గత 2 సంవత్సరాలలో కమ్యూనిటీ హాలు పూర్తి చేయడం జరిగింది.

అధిక మొత్తంలో ఆర్థిక సహాయాన్ని సమకూర్చిన శ్రీ అరిసెనపల్లి వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు వారి తాతగారైన స్వర్గీయ అర్శనపల్లి రామయ్య గారి పేరుతో ఒక గది నిర్మించాము.

దాదాపు 30 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటి హాలును గౌరవనీయులు శ్రీ కుర్మయ్యగారి కొండల్ రావు కరకమలములచే 2020, జనవరి 27వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత వెలమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరి శ్రీకాంత్ రావు, స్వర్గీయ వద్దేపల్లి నర్సింగ రావు గారి కుమారుడు శ్రీ వద్దేపల్లి రాజేశ్వర్ రావు తదితర ప్రముఖులు, దాతలు, గ్రామస్థులు, మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన పెద్దలు శ్రీ కుర్మయ్యగారి కొండల్ రావు దండుమైలారంలోని వెలమ బంధుమిత్రులు అందరూ ఒకేతాటిపై ఉండి కృషి చేయడంవలనే ఈనాడు ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణం జరిగిందని కొనియాడారు.

అఖిల భారత వెలమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ దండుమైలారం గ్రామంలో వెలమ సంఘ కమ్యూనిటీహాల్ నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయం. వద్దేపల్లి కుటుంబంతో ఉన్న బంధం, అనుబంధాన్ని పంచుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. శ్రీ కుర్మయ్యగారి కొండల్‌రావు, శ్రీ వద్దేపల్లి రాజు శ్రీశైలం వెలమ చౌల్ట్రీకి, వివిఎస్‌ఆర్ హోంలకు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివి.

దండుమైలారం పద్మనాయక వెలమ సంఘం నూతనంగా నిర్మించిన వెలమ కమ్యూనిటీ భవనానికి ఆర్థిక చేయూతనందించిన అక్షర విద్యా సంస్థల ఛైర్మెన్, ప్రముఖ విద్యావేత్త శ్రీ అరిసెనపల్లి జగన్ మోహన్ రావు మరియు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఐవా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతృత్వం గల దాతలందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు.

కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రముఖులందరినీ సముచితంగా సన్మానించడం జరిగింది. అలాగే అతిథులందరికీ చక్కటి విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ●



## వెలమ సంక్షేమ సంఘం హైదరాబాద్ ఈస్ట్ ఆధ్వర్యంలో...

# కార్తీకమాస వనభోజన సమారాధన



వెలమ సంక్షేమ సంఘం హైదరాబాద్ ఈస్ట్ వారిచే విజ్ఞానభారతి ఇంజనీరింగ్ కళాశాల, ఘట్‌కేసర్ ఆవరణంలో పచ్చని చెట్ల మధ్య సంఘ సభ్యులు కుటుంబ పరివారంతో 17 అక్టోబర్ 2019న కార్తీక వనభోజన కార్యక్రమం జరుపబడింది. కార్యక్రమంలో అంతర్భాగంగా ఉసిరి చెట్టు వద్ద దీపాలతో, పూజా ద్రవ్యాలతో భక్తి శ్రద్ధలతో పూజగావించారు.

తదనంతరం కాలేజీ ఏసి ఆడిటోరియంలో ముఖ్య అతిథులు, సభ్యుల పరివారం సమక్షంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. సభాధ్యక్షులుగా సంఘ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు, ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, విశిష్ట అతిథిగా రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ వుజ్జిని భాస్కర్ రావు, ప్రత్యేక అతిథులుగా ఉస్మానియా కళాశాల రిటైర్డ్ కులపతి శ్రీ తక్కళపల్లి తిరుపతి రావు, విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మెన్ శ్రీ నెమరుగొమ్ముల గౌతంరావులను వేదికపైకి ఆహ్వానించి వారి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించబడింది.

శ్రీ జకిలేటి గోపాల్‌రావు స్వాగతోపన్యాసంతో అసోసియేషన్ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ముఖ్య అతిథులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యఅతిథి పరిచయం, వారు సమాజానికి అందిస్తున్న విశిష్టమైన సేవలను వివరించారు. వెలమ సంక్షేమ సంఘం హైదరాబాద్ ఈస్ట్ స్థితిగతులు సభ్యత్వం వివరాలు అవగతం చేస్తూ ప్రాంతీయ సమావేశాలతోపాటు ఉగాది పంచాంగ శ్రవణం, కార్తీక వనభోజనాలు, వార్షిక సమావేశాలు ఇతర ములు జరుపుతున్నట్లు తెలియజేశారు.

ఉపాధ్యక్షులు డా॥ పుల్లూరు సత్యనారాయణ రావు ప్రసంగిస్తూ సంఘ అవరణ నుండి అన్ని వేళలా వెన్నంటి ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ప్రోత్సహిస్తున్న ఐవా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్‌రావు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.


అతిథులు జస్టిస్ ఉజ్జిని భాస్కర్ రావు, శ్రీ తక్కళపల్లి తిరుపతి రావు, శ్రీనెమరుగొమ్ముల గౌతంరావు స్వయంగా సంఘ సభ్యులైన వీరు అసోసియేషన్ కార్యక్రమాల గురించి గొప్పగా శ్లాఘించారు. ముఖ్య అతిథి ఐవా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు ప్రసంగిస్తూ వెలమ సంఘం హైదరాబాద్ ఈస్ట్ వారి వివిధ కార్యక్రమాలలో గత నాలుగు సంవత్సరాలుగా పాల్గొంటున్నట్లు తెలియజేస్తూ క్రమం తప్పకుండా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కార్యవర్గాన్ని అభినందించారు.

తదుపరి కార్తీక వనభోజన విందులో పాల్గొన్నారు. పిల్లలకు, పెద్దలకు వివిధ ఆటపోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడమైనది.

**- జకిలేటి గోపాల్ రావు**




# భారతదేశం శక్తివంతం కావాలంటే!



*డిజిటల్ విధానం ప్రవేశంతో ఫార్మల్ విద్యతో పాటు ఓపెనింగ్ లెర్నింగ్, దూర విద్య విధానం వల్ల విద్యను పొందేవారి ఎన్‌రోల్‌మెంట్ పెరుగుతుంది. విద్యావ్యాప్తికి తోడ్పడటానికి భారతదేశం టెలివిజన్, ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసిటి)లను ప్రాంతీయ భాషలలో, ఇంగ్లీష్ భాషలను పూర్తిగా వినియోగిస్తుంది. ఇప్పుడు దేశంలో అన్ని వయసుల వారు విద్యను పొందేందుకు మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు (మూక్స్) వైపు అడుగులు వేస్తున్నారు. మొత్తంగా ప్రాచీన భారతం నుంచి నవభారతం వరకు విద్యను వివిధ మార్గాల్లో ఆయా స్థానిక పరిస్థితులను బట్టి అందించడం జరుగుతూనే ఉంది. ప్రాచీన భారతంలో ఋషులు విద్యను అందిస్తే, ఇప్పుడు వివిధ కోర్సులతో పాటు మాసీవ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్స్‌ల ద్వారా విద్యను అందిస్తున్నాయి.*

దక్షిణ ఆసియాలో ఉపఖండంగా ఉన్న భారతదేశం ప్రాచీన కాలం నుంచి గొప్ప సంస్కృతి, జ్ఞానం, విద్యకు నిలయంగా ఉండేది. భారతదేశంలో అనేక భాషలు మాట్లాడే, రాసేవారున్నారు. ఇప్పుడు నూతన టెక్నాలజీల ప్రవేశం కారణంగా ప్రాచీన భాషలు మరుగున పడే పరిస్థితులు ఏర్పడినా, వాటి భాషల గొప్పదనాన్ని ఎవరూ మరువలేరు. ఒకే ఉపఖండంలో అనేక భాషలు ఉన్నా ఖండంలోని దేశాల మధ్య స్థానికంగా జీవించే ప్రజల మధ్య ఎన్నడూ సంబంధాలు విచ్ఛిన్నం కాలేదు. అప్పట్లో 1652 భాషలు, మాండలికాలకు అతి పెద్ద నిలయం భారతదేశం. వీటిలో 150భాషలలో అత్యధిక జనాభా మాట్లాడుకునేవారు. మౌఖిక సాహిత్యాన్ని, తర్వాత లిఖిత పూర్వక సాహిత్యాన్ని సృష్టించినారు. చాలా వరకు సాహిత్య రూపంలోకి వచ్చాకే ఆయా భాషలు రక్షించబడ్డాయి. కానీ పాలకులు మారిన చోటనే, పరాయి భాషలు రుద్దబడిన చోటనే స్థానిక భాషలు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితి కారణంగా పాలకులు, ప్రజల మధ్య సంబంధాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అయితే ప్రాచీన భారత దేశంలో భాషలపై ఎన్నో ఆసక్తికరమైన అంశాలు చోటు చేసుకున్నాయి. వాటి మననం ఇప్పటికీ అవసరమే. ప్రపంచంలోని ఇతర నాగరికతల కన్నా భారతదేశంలోనే మొదట మౌఖిక, లిఖిత పూర్వక కమ్యూనికేషన్ ప్రారంభమైంది. క్రీస్తుపూర్వం 1000 సంవత్సరం నుండే తక్షశిల, నలందా, విక్రమాశీల, వల్లభీ, కంచి వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయి. మొదట సంస్కృతం, పాళీ భాషలలోనే విద్యా బోధన జరిగేది. ముస్లీం ఆక్రమణదారుల పాలనలో భారతీయ విద్యావిధానం వరుసగా నాశనం అవుతూ వచ్చింది. తర్వాత బ్రిటీష్ వారు పాలనలో కూడా అదే జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాకే విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు వివిధ కమిటీలను, కమీషన్లను నియమించి వాటి సిఫార్సుల ఆధారంగా సమర్థవంతమైన, సమతుల్యమైన విద్యా వ్యవస్థను రూపొందించారు. ఇప్పుడు ప్రీప్రైమరీ పాఠశాల నుంచి డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ తర్వాత డాక్టరేట్ పరిశోధన వరకు విద్యావ్యాప్తి విధానంలో బాగా నిర్మాణం జరిగింది. విద్యా బోధన ప్రాంతీయ భాషల్లోనూ, ఇంగ్లీష్‌లోనూ కూడా జరగడం వల్ల ఎంతో ప్రయోజనకరంగా ఉంది. కళలు, మానవీయ శాస్త్రాలు, సాంఘీక శాస్త్రాలు, భాషాశాస్త్రం, సైన్స్, ఇంజనీరింగ్, సాంకేతిక విద్యా బోధన సమతుల్యంగా ప్రాంతీయ భాషల్లోనూ, ఇంగ్లీషులోనూ జరుగుతున్నాయి. డిజిటల్ విధానం ప్రవేశంతో ఫార్మల్ విద్యతో పాటు ఓపెనింగ్ లెర్నింగ్, దూర విద్యావిధానం, వల్ల విద్యను పొందేవారి ఎన్‌రోల్‌మెంట్ పెరుగుతుంది. విద్యావ్యాప్తికి తోడ్పడానికి భారతదేశం టెలివిజన్, ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసిటి)లను ప్రాంతీయ భాషలలో, ఇంగ్లీషు భాషలను పూర్తిగా వినియోగిస్తుంది. ఇప్పుడు దేశంలో అన్ని వయసుల వారు విద్యను పొందేందుకు మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు (మూక్స్) వైపు అడుగులు వేస్తున్నారు. మొత్తంగా ప్రాచీన భారతం నుంచి నవ భారతం వరకు విద్యను వివిధ మార్గాల్లో ఆయా స్థానిక పరిస్థితులను బట్టి అందించడం జరుగుతూనే ఉంది. ప్రాచీన భారతంలో ఋషులు

విద్యను అందిస్తే, ఇప్పుడు వివిధ కోర్సులతో పాటు మాసీవ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల ద్వారా విద్యను అందిస్తున్నాయి. విద్యావ్యాప్తికి, అధ్యాపకులకు, అభ్యాసకులకు ఎన్నడూ కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా ఏదో ఒక వ్యవస్థ దోహదం చేస్తూనే ఉంది.




**భారతదేశంలో ఇ-లెర్నింగ్ :** స్థూల నమోదు నిష్పత్తి (బిఇఆర్)ను మెరుగుపరచడం లక్ష్యంగా విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇ-లెర్నింగ్ కోసం కంటెంట్ అభివృద్ధితో అభ్యసాన్ని సులభతరం చేయడానికి భారత ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇతర దేశాలతో పోల్చినప్పుడు భారతదేశం బిఇఆర్ చాలా తక్కువగా ఉంది. ఇది చాలా ఆందోళన కలిగిస్తుంది. ఆల్ ఇండియా సర్వే ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రకారం భారతదేశంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 25.8 శాతం మాత్రమే. ఈ నేపథ్యంలో ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను మెరుగు పరచడానికి, అక్షరాస్యత స్థాయి పెంచడానికి ఉత్తమ మార్గంగా చూడవచ్చు. అధిక అక్షరాస్యత లేకుండా భారతదేశం ఎప్పుడూ పేదరికంతో పోరాడలేదు.

విద్య ప్రతి వ్యక్తికి చేరుకోవాలి. ఆన్‌లైన్ విద్యపట్ల ప్రభుత్వాల ప్రయత్నాలు ప్రతి వ్యక్తికి విజయవంతంగా చేరుతాయి. టెక్నాలజీ ఆధారిత విద్యావిధానం, ఆన్‌లైన్ అధ్యాయనాలు భారతదేశ వృద్ధిని పెంపొందించడానికి ఖచ్చితంగా సహాయపడతాయి. ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్ పిసిలు, మొబైల్స్, ఇంట్రానెట్, ఇంటర్ నెట్, వైర్‌లెస్ టెక్నాలజీల ద్వారా జ్ఞానం, నైపుణ్యాలను సంపాదించడానికి ఇ-లెర్నింగ్ అవసరం.

ఇ-లెర్నింగ్ అనే పదం 1999 నుండి వాడుకలో ఉంది. భారతదేశం తన ప్రత్యేక మంత్రిత్వ శాఖ ద్వారా పదవ పంచవర్ష ప్రణాళికల కాలంలో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా 2002 నుండి ఇ-లెర్నింగ్‌ను ప్రోత్సహించడం ప్రారంభించింది. పాఠశాల స్థాయిలో ఇ-లెర్నింగ్ ఇంప్లిమెంట్ కావడానికి కొంత సమయం పడుతున్నప్పటికీ కళాశాల, విశ్వవిద్యాలయ విద్యాస్థాయిలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతుంది. కారణం ఎక్కువ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వానికి చెందినవి.

ఏదేమైనా పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాలలు డిజిటల్ పాఠశాలలు, టెక్నో పాఠశాలలు మొదలైన వాటి స్థాపన ఫలితంగా కొత్త అభ్యాస పద్ధతులను అనుసరిస్తున్నాయి.

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ తయారు చేసిన 'ఆల్ ఇండియా సర్వే ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ 2017-18' ప్రకారం 90 శాతం విశ్వవిద్యాలయాలు, 81శాతం కళాశాలలు, 78 శాతం స్వాతంత్ర్య సంస్థలు కంప్యూటర్, ఇంటర్నెట్ కేంద్రాలను కలిగి ఉన్నాయి.

విశ్వవిద్యాలయ నిధుల కమిషన్ ఉన్నత విద్య విద్యార్థుల ప్రయోజనం కోసం దాదాపు అన్ని విషయాలలో సిలబస్ ఆధారిత ఇ-లెర్నింగ్ ప్రోగ్రామ్‌లు కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ భారత ప్రభుత్వ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి.


ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉపన్యాసాలను రికార్డ్ చేసి ఇంటర్నెట్ ద్వారా అందుబాటులో ఉండే నేషనల్ ప్రోగ్రామ్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్ (ఎన్‌పిటిఎల్) ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి టెక్నాలజీ ఇ-లెర్నింగ్‌ను చేపట్టింది.

ఇవి కాకుండా అనేక మంది ప్రైవేట్ సంస్థలు కూడా తమ వెబ్‌సైట్ల ద్వారా ఇ-లెర్నింగ్‌ను విస్తరిస్తున్నాయి.

**- ప్రొఫెసర్ వీరనేని జగదీశ్వర్ రావు**
ప్రొఫెసర్, మల్టీ మీడియా,
ఉస్మానియా యూనిర్సిటీ ●

# పిల్లలు లెక్కల్లో ఎందుకు వెనకబడతారు?

– డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు




పిల్లలు లెక్కల్లో ఎందుకు వెనకబడతారు?

**రచయిత:**
డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు

**వెల :** 50/-

**ప్రతులకు :** ఎమెస్కో పబ్లికేషన్స్

పాఠశాల స్థాయిలో చాలా మంది పిల్లలు లెక్కలంటే ఒక కఠినమైన సబ్జెక్టుగా భావిస్తారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2017 ప్రకారం చాలా మంది పిల్లలకు మాథ్స్ ఫోబియా, భయం ఉన్నట్లుగా తేలింది. పై తరగతులకు వెళ్లే కొద్ది మాథ్స్‌లో అచీవ్‌మెంట్ లెవల్స్ తగ్గటాన్ని కూడా గమనించారు. పైగా మాథ్స్ సబ్జెక్ట్ పిల్లలపై విపరీతమైన ఒత్తిడి, భారానికి కారణం అవుతున్నట్లుగా కూడా గుర్తించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు జరిపిన సర్వేల ప్రకారం లెక్కల్లో చాలా మంది పిల్లలు ఆశించిన స్థాయిలో ప్రతిభ చూపలేకపోతున్నారు. సమస్యలు నేరుగా ఇచ్చినపుడు సాధించగలుగుతున్నారు గాని ఎనాలిసిస్, రీజనింగ్ అవసరమైన చోట వెనుకబడుతున్నారు.

పిల్లల్లో మాథ్స్‌లో ఆలోచనాశక్తి, విశ్లేషణశక్తి పెరగాలంటే బేసిక్స్‌పై మంచి పట్టు ఏర్పడాలి. మాథ్స్ కాన్సెప్ట్స్ నేర్చుకునేటపుడు పిల్లల మెదడు ఎలా పని చేస్తుంది? పిల్లల్లో ఆలోచనా శక్తి, విశ్లేషనాశక్తిని ప్రభావితం చేసే అంశాలేమిటి? మాథ్స్‌లో బేసిక్స్‌పై మంచి పట్టు ఏర్పడేలా ఎలా బోధించాలి? అనే విషయాలపై సైకాలజీలో ఎన్నో పరిశోధనలు జరిగాయి. అటువంటి అనేక విషయాలను, పరిశోధనల గురించిన సమాచారాన్ని డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఛైర్మెన్, ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కోసం "పిల్లలు లెక్కల్లో ఎందుకు వెనకబడతారు?" అనే ఈ పుస్తకంలో పొందుపరిచారు.

మాథ్స్ అంటే రకరకాల సూత్రాలు, ఫార్ములాలుగా చాలా మంది భావిస్తారు. కానీ మాథ్స్ అంటే ఒక ఆలోచన సాధనం. మనిషి ఆలోచనలకు మెరుగులద్దే సామర్థ్యం మాథ్స్‌కు ఉన్నది. అందుకే మాథ్స్‌ను అన్ని శాస్త్రాలకు మూలశాస్త్రంగా భావిస్తారు. మాథ్స్‌పై సరైన పట్టు రాకపోతే సైన్స్, టెక్నాలజీ సంబంధమైన సబ్జెక్టులలో రాణించటం కష్టం. నేటి సైంటిఫిక్ యుగంలో పిల్లలకు మాథ్స్‌పై ఎంత పట్టు ఏర్పడితే అంత మంచిది. అందుకే చిన్న వయసులోనే పిల్లలకు లెక్కల పట్ల ఆసక్తిని కలిగించాల్సిన అవసరం ఉన్నది. ఇందుకు సైకాలజిస్టులు సూచించే పద్ధతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

మాథ్స్ అనేది రీజనింగ్‌పై ఆధారపడిన సబ్జెక్టు. కేవలం సూత్రాలు, ఫార్ములాలు నేర్పించటం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. ప్రతి కాన్సెప్ట్ వెనుక ఉండే రీజనింగ్‌ను పిల్లలకు చెప్పాలి. ఇదంతా పిల్లల మానసిక స్థాయిని దృష్టిలో పెట్టుకొని జరగాలి. ఇక్కడే సైకాలజి సబ్జెక్ట్ అవసరం ఉంటుంది. వయసుతో పాటు పిల్లల్లో రీజనింగ్ ఎలా ఏర్పడుతుంది? ఏ వయసులో ఏ మార్పులు వస్తాయి? అనే విషయాల గురించి తెలుసుకోవటం మంచిది. అటువంటి అనేక విషయాలను, పరిశోధనల గురించిన సమాచారాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ పుస్తకం అటు ఉపాధ్యాయులు ఇటు తల్లిదండ్రులతో పాటు పిల్లల చదువుతో సంబంధం కలిగిన ప్రతి ఒక్కరు తప్పక చదవదగినది. ఈ పుస్తకాన్ని ప్రముఖ ప్రచురణ సంస్థ ఎమెస్కో బుక్స్ పబ్లిష్ చేసింది. ప్రతులకు www. emescobooks.comను సంప్రదించవచ్చు. అమెజాన్, ఫ్లిఫ్కార్ట్ వంటి ఆన్‌లైన్ స్టోర్స్‌లలో కూడా లభిస్తుంది.

పిల్లలపై చదువుల పేరుతో పెడుతున్న ఒత్తిడిని తగ్గించి ఆనందదాయకమైన చదువును అందించే పద్ధతులపై శిక్షణను ఇవ్వటానికి ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు గారు డాక్టర్ రావూస్ ఫౌండేషన్‌ను స్థాపించారు. డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ హ్యాపీ లెర్నింగ్‌లో భాగంగా సైకాలజిస్ట్ ఆన్ వీల్స్ పేరుతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి "పిల్లలు చదువుల్లో విజయం సాధించటం

ఏలా?" అనే అంశాలపై శిక్షణ కూడా ఇస్తామని డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 2019-20 విద్యా సంవత్సరంలో 100 పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

పిల్లలే తల్లిదండ్రుల విజయసంకేతాలు. పిల్లలకు సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందినప్పుడు అద్భుతాలు చేయగలరు. ఈ దిశగా పిల్లలు చదువుల్లో విజయం సాధించటం ఎలా? అనే పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పుస్తకాన్ని ప్రముఖ ప్రచురణ సంస్థ ఎమెస్కో బుక్స్ పబ్లిష్ చేసింది. ప్రతులకు www. emescobooks.comను సంప్రదించవచ్చు. అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఆన్‌లైన్ స్టోర్స్‌లలో కూడా లభిస్తుంది.

డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు 'స్మార్ట్ మైండ్స్' పేరుతో హైదరాబాద్‌లో కౌన్సిలింగ్ మరియు ట్రైనింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మ విశ్వాసం పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ స్కిల్స్‌తోపాటు అన్ని రకాల సైకలాజికల్ సమస్యల పరిష్కారం కోసం 9912380754 ఫోన్‌నెంబర్‌పై సంప్రదించవచ్చు.

ఎంసెట్, ఐఐటి, నీట్, సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వెలమ కమ్యూనిటీ విద్యార్థులకు 'ఉచిత కన్సల్టేషన్' అందిస్తున్నారు. •

## డిసిసిబి డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన ...

# శ్రీమతి సురభి దమయంతి



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆమనగల్లులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా చేస్తున్న శ్రీమతి దమయంతి ఇటీవల డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొంది మహబూబ్‌నగర్‌లో పదవీ స్వీకారం పొందారు.

1989 అక్టోబర్‌లో డిస్ట్రిక్ట్ కో ఆపరేటీవ్ బ్యాంక్‌లో క్లర్క్‌గా/క్యాషియర్‌గా ఉద్యోగంలో చేరిన శ్రీమతి దమయంతి అనతి కాలంలోనే తానందించిన సేవలతో అందరి మన్ననలను పొందగలిగారు. అంతేకాకుండా వివిధ రకాల పదోన్నతులు పొందుతూ జిల్లాలో పలు ప్రాంతాల్లో మేనేజర్‌గా చేశారు. ఆ తర్వాత అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా ఆమనగల్లు కో ఆపరేటీవ్ బ్యాంక్‌లో చేరి ఏడున్నర నెలలుగా సేవలందించారు.

తానెక్కడ పనిచేసినా సింగిల్ విండోల బలోపేతానికి తగిన కృషి చేశారు. రైతులకు సకాలంలో పంట ఋణాలు అందించి రైతుల అభిమానాన్ని చూరగొన్నారు. ఆమనగల్లు చుట్టు ప్రాంతాలకు బ్యాంకు ఏజిఎంగా తన చేతనైనంత వరకు సహకరించి సేవలందించారు.

నాగర్ కర్నూల్ జిల్లాలోని మద్రిపల్లి గ్రామ వాస్తవ్యులైన శ్రీ మాధవరం కృష్ణారావు, శ్రీమతి కౌశల్యాదేవి దంపతులకు 1968లో జన్మించిన వీరికి 1989లో కోడేరు గ్రామానికి చెందిన శ్రీమతి సురభి వేనమ్మ, శ్రీ దశరథరావు దంపతుల ప్రథమపుత్రుడైన శ్రీ సురభి వెంకట రమణారావుతో పరిణయమయింది.

శ్రీ సురభి వెంకట రమణారావు ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన తర్వాత తన కున్న నాయకత్వ లక్షణాలతో పలువురు ఉపాధ్యాయులను ఆకట్టుకొని మండల స్థాయిలో పిఆర్‌టియు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. ముఖ్యంగా తన అర్ధాంగి శ్రీమతి దమయంతి ఉద్యోగాభివృద్ధిలో అడుగడుగునా తనవంతు కృషి చేస్తూ ప్రోత్సహించగలిగారు.

ఇక వీరి కుటుంబ విషయానికి వస్తే వీరికి ఇరువురు కుమారులు. పెద్ద కుమారుడు శ్రీ విహారిరాయ్ అమెరికాలో ఎంఎస్ చేసి ఉద్యోగంలో ఉన్నాడు. చిన్న కుమారుడు శ్రీ విరించి రాయ్ ఇండియాలో ఐఐటి చేసిన తర్వాత న్యూయార్క్ యూనివర్సిటీలో రోబోటిక్ పై రీసెర్చ్ చేస్తున్నాడు.

ఈ సందర్భంగా శ్రీమతి దమయంతి భవిష్యత్తులో జిఎంగా పదోన్నతి పొంది ఉమ్మడి జిల్లా కేంద్ర సహకారబ్యాంకు ముఖ్యాధికారిగా బాధ్యతలు చేపట్టగలరని ఆశించవచ్చు. •



# నచ్చినవి తింటూ... బరువు తగ్గవచ్చు..!



Dr. Janaki Srinath Puskuri
Asst. Professor
Prof. Jayasankar Agricultural University
Ph: 040 - 66637910 / 66637920

**నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల ఊబకాయం అనేది ఒక ప్రధాన సమస్యగా కనిపిస్తుంది. ముఖ్యంగా చిన్నపిల్లలో కూడా ఇది ఒక ప్రధాన సమస్యగా మారింది. ప్రతి పదిమందిలో ముగ్గురు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఊబకాయం ఒక వ్యాధి కాకున్నా అనేక వ్యాధులకు దారితీయడానికి కారణమవుతుంది. బరువు తగ్గాలంటే... ఊబకాయంతో వచ్చే రకరకాల సమస్యల్ని అదుపులో ఉంచాలంటే...స్వీట్లు తినడం మానేయాలా..?అన్నం రెండు పూటలే తినాలా..?అవసరం లేదు. అన్నీ తినొచ్చు... కొన్ని షరతుల మేరకు! అందుకు నిపుణులు చెప్పిన ఎన్నో ఆహార విధానాలున్నాయి. అటువంటివే ఇవి. మన శరీరతత్త్వాన్ని బట్టి ఏది అనువైనదో ఎంచుకుని, దాన్ని నిర్ణీత కాలం పాటిస్తే ఆరోగ్యం, ఆనందం సొంతమవుతాయి.**

బీఎమ్ఐ అంటే ఆరోగ్య సూచిక. ఏ షాపింగ్ మాల్‌కి వెళ్ళినా, ఆస్పత్రికి వెళ్ళినా మీ బీఎమ్ఐ ఎంతోతెలుస్తుంది. ఇది 18 కంటే తక్కువగా ఉంటే ఉండాల్సిన బరువు కంటే తక్కువగా ఉన్నారని అదే పాతిక దాటి ముప్పైకి చేరువలో ఉంటే ఊబకాయమని అర్థం. ఊబకాయం అని తెలిసినవెంటనే చేయాల్సిన మొదటి పని, ఆ బరువుని తగ్గించడం అంటే పెరగకుండా స్థిరంగా ఉంచుకోవడం. బరువు తగ్గడానికి మార్గాలు వెతకడం.బరువును వేగంగా తగ్గించే డైటింగ్ విదానాలని మూడు నెలలపాటు పాటించడం చేస్తుంటారు. వాటి వల్ల కొన్ని ఇబ్బందులు ఉంటాయి. డైటింగ్ విషయంలో అరోగ్య సమస్యలున్న వారు నిపుణుల సలహాలు పాటించాలి. మిగిలినవారు కొన్ని సడలింపులు చేసుకోవచ్చు. ఉబకాయంతో బాధపడేవాళ్ళు ఉన్న బరువు కంటే ఐదు నుంచి పది కేజీల బరువు తగ్గితే క్యాన్సర్‌ను యాభై శాతం తగ్గించుకోవచ్చని ఆధ్యాయనాలు చెబుతున్నాయి.

**అల్కలిన్ డైట్:** హాలీవుడ్ తారలు కొందరు ఈ తరహా ఆహార విధానాన్నే పాటించి సన్నగా మెరుపు తీగల్లా కనిపించడంతో ఇది ప్రచారంలోకి వచ్చింది. సాధారణంగా మనం తినే ఆధునిక తరహా ఆహార పదార్థాలతో శరీరంలో ఆమ్లాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి.



అవి కొవ్వులుగా మారి ఊబకాయానికీ, ఆస్టియోపోరోసిస్, కాలేయ సంబంధిత సమస్యలకూ దారితీస్తాయి. అందుకే ఆమ్లాలకు దూరంగా ఉండే ఆహారాన్ని ప్రోత్సహించడమే ఈ డైట్ లక్ష్యం. మాంసం,చక్కెర,కాఫీ,పాల ఉత్పత్తులూ, గోధుమలూ ఇవన్నీ ఆమ్లాలను అధికంగా విడుదల చేస్తాయి. అందుకే వీటికి దూరంగా ఉండాలి. 80 శాతం పండ్లూ, కాయగూరలూ, 20 శాతం ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవాలి. అంటే... అన్ని రకాల పండ్లూ, గింజలూ, మొలకల వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ పద్ధతిలో తక్కువ సమయంలోనే బరువు తగ్గుతారు. శరీరంలో ఆమ్లాల విడుదల తగ్గి, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. అయితే మెనోపాజ్ దశలో ఉన్నవారు పాల పదార్థాలు తీసుకోకపోతే తగినంత కాల్షియం అందదు. దాంతో కొన్ని ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఈ ఆహార విధానాన్ని పాటించే సమయంలో నిపుణుల సలహాతో పాల పదార్థాలు తీసుకోవడం,క్యాల్షియం మాత్రలు వేసుకోవడం చేయవచ్చు.

### మాంసకృత్తులు ఎక్కువగా అందేలా...

కార్బోహైడ్రేట్లు తక్కువగా ప్రోటీన్లు ఎక్కువగా తీసుకోవడం ఈ ఆహార విధానం. దీనితో సులువుగా బరువు తగ్గుతారు. మాంసకృత్తులు అధికంగా ఉండే ఆహారాన్ని ఎంతయినా తీసుకోవచ్చు. మొదటి రెండువారాల్లో తప్పనిసరిగా ఉప్పు తగ్గించి, కొవ్వులేని మాంసం, గుడ్లూ, చేపలూ ఎంతైనా తినొచ్చు. కానీ ఈ సమయంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే అన్నం, గోధుమల వంటివి తీసుకోకూడదు. కాయగూరలూ, పండ్లూ తినకూడదు. ఒక్క మాంసాహారానికే ప్రాధాన్యం. రెండు వారాల తరువాత నెమ్మదిగా అన్నీ పరిమితంగా తినవచ్చు. అయితే ఈ విధానంలో ప్రోటీన్లు తప్ప మరే పోషకాలూ అందకపోవడం వల్ల మలబద్ధకం, అలసట వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పీచు పోషకాలనందించే ఫైబర్ సప్లిమెంట్ మాత్రలూ, కాయగూరలని ఉడికించిన నీళ్లు తాగొచ్చు.

### రెండు రోజులు ఏం తినకుండా...


బరువు పెరిగిపోతాం అన్న భయంతో వారమంతా ఏం తినకుండా ఉండటం కష్టం. అదే వారంలో రెండు రోజులు మాత్రం ఆహార పరిమితి పాటించమంటే తేలిక కదా! వారంలో ఐదు రోజుల పాటు ఎటువంటి ఆహారమైనా తినవచ్చు. ఎంతయినా తినవచ్చు. కానీ రెండు రోజులు మాత్రం ఆహారానికి పూర్తిగా దూరంగా ఉండాలి. అంటే ఉపవాసం తరహా అన్నమాట. దీనివల్ల బరువు త్వరగా తగ్గుతారు. అయితే ఈ తరహా ఆహార విధానం మధుమేహం వంటి ఇబ్బందులున్న వారికి సరిపడదు. నిపుణుల సలహాతో తక్కినవారు పాటించొచ్చు. కానీ రెండు రోజులు ఇలా తినకపోవడం వల్ల డీహైడ్రేషన్, నీరసం వంటివి వచ్చే అవకాశం ఉంది కాబట్టి కాయగూరలు ఉడికించిన నీళ్లూ, కొబ్బరినీళ్లూ, మజ్జిగ, తేనె వేసిన నిమ్మరసం వంటివి తాగాలి.

### శుద్ధి చేయకుండా తినాలి...

ఈ విధానాన్నే పాలియో డైట్ అంటున్నారు. గత ఏడాది గూగుల్ అన్వేషణలో అత్యధిక మందిని ఆకర్షించిన ఆహార విధానం ఇది. ఈ విధానంలో సహజసిద్ధంగా లభించే వాటికే ప్రాధాన్యం. శుద్ధి చేసినవి తినకూడదు. గింజలూ, పండ్లూ, కాయగూరలూ, సముద్ర చేపలూ, మాంసాహార ఉత్పత్తులకే ప్రాధాన్యం. చక్కెరా, ఉప్పులతో పాటూ రెడీ టూ ఈట్, ఫాస్ట్‌ఫుడ్ తరహా పదార్థాలు తినకూడదు. ఈ పద్ధతిలో ఆహార నియమాలను పాటిస్తే మధుమేహం, అధిక రక్తపోటూ, క్యాన్సర్ వంటి ఇబ్బందులొచ్చే ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. జంక్‌ఫుడ్ తినకపోవడం వల్ల సహజంగానే శరీరంలో కొవ్వు శాతం పెరగదు.

### గ్లైసమిక్ తక్కువగా ఉన్న ఆహారం...

గుండె జబ్బులున్న వ్యక్తులు బరువు తగ్గడానికి ఈ విధానం సహకరిస్తుంది. దీన్లో ఎంతయినా తినవచ్చు. ఎన్ని కెలో



రీలయినా తీసుకోవచ్చు. కానీ గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడమే కీలకం అంటే... నిదానంగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. తప్పనిసరిగా వ్యాయామం చేయాలి. బరువు తగ్గడానికి ఈ ఆహార విధానాన్ని ఎంచుకుంటే... ప్రారంభించిన మొదటి రెండు వారాల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే మాంసాహారంతో పాటూ జీఐ విలువ తక్కువగా ఉండే ఓట్స్, పప్పు దినుసులూ, గింజలూ, పనీర్ వంటివి తినవచ్చు.

**కెలోరీల లెక్క చూసుకుని...**

ఇవి ఇంతే తినాలి అని కెలోరీలు లెక్కకట్టుకొని తినడం అంటే ఎవరికైనా కష్టమే. అందుకే కొన్ని దేశాల్లో కెలోరీలు లెక్కకట్టిన ఆహారాన్ని ప్యాకెట్లలో సిద్ధంగా ఉంచి అమ్ముతారు. మనమూ ఒక రోజులో మహిళకు ఎన్ని కెలోరీలు అవసరం అనే దాన్ని ఆధారంగా చేసుకుని... దాని ప్రకారం భోజనంలో ఏమేం ఉండాలో నిర్ణయించుకుని దాన్ని పాటించొచ్చు. ఆహార పదార్థాలూ,సూపులూ, జావలూ, స్నాక్‌లను తీసుకోవచ్చు. ఒక రోజులో ఇన్ని కెలోరీల ఆహారం తీసుకుంటే సరిపోతుంది.అందుకోసం ఈ పదార్థాలను ఎంచుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. అని పోషకాహార నిపుణులు సూచిస్తారు. ఆ వివరాలను ఒకచోట రాసుకుని, తక్కువ కెలోరీలూ, ఎక్కువ పోషకాలూ లభించేలా పన్నెండువారాల పాటు ఆహార నియమాలను పాటిస్తే చక్కని ఫలితాలొస్తాయి. •

### జగిత్యాల జిల్లా ఎనర్జీ క్లబ్ కో-ఆర్డినేటర్ ...

# బోయినిపల్లి ఆనందరావుకు బంగారు పతాకం



జగిత్యాల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన) జగిత్యాల్‌లోని జగిత్యాల్ ఎనర్జీ క్లబ్ బంగారు పతకం సాధించింది. డిసెంబర్ 21, 2019న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఖైరతాబాద్‌లో అవార్డు ప్రధానోత్సవంలో తెలంగాణ గవర్నర్ గౌరవనీయులు డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ క్లబ్ కో-ఆర్డినేటర్ శ్రీ బోయినిపల్లి ఆనంద్‌రావుకు అవార్డును అందజేశారు.

తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డు 2019 పాఠశాల విభాగంలో ఎనర్జీ క్లబ్ కార్యక్రమంలో ఇంధన పొదుపు కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం రావడం వల్ల ఈ అవార్డు రావడమైనది.

శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు ప్రస్తుతం జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శిగా సేవలందించడమే కాకుండా వెలమ వైజయంతి సంపాదక మండలిలో సభ్యులుగా ఉన్నారు. వీరు ఒకవైపు ఉపాధ్యాయుడిగా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతూనే మరోవైపు వెలమ సామాజిక వర్గ పురోభివృద్ధికి కూడా పాటుపడుతున్నారు. వీరు కృషి, పట్టుదలకు దక్కిన ఈ గౌరవానికి ఐవా కార్యవర్గం అభినందనలు తెలిపింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జగదీశ్ రెడ్డి, టిఎస్ ట్రాన్స్‌కో ఛైర్మెన్ శ్రీ సయ్యద్ అబ్దుల్ ఆలం, ట్రాన్స్‌కో పి. జానయ్య, శ్రీ అజయ్ మిశ్ర పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల ఎనర్జీ క్లబ్‌ను శాసన సభ్యులు డా॥ మకునూరు సంజయ్ కుమార్ అభినందించారు. •



# ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రీయ, ఆధునిక వాస్తు శాస్త్ర పండితుడు

## వాస్తు ఆచార్య డా. వీరమనేని వేణుగోపాల్ రావు

హైదరాబాద్‌లో నివసిస్తున్న వాస్తు ఆచార్య డాక్టర్ వీరమనేని వేణుగోపాల్ రావు అత్యంత విశ్వసనీయమైన వాస్తు, జ్యోతిష్యశాస్త్ర సలహాదారుగా అంతర్జాతీయ ఖ్యాతిని పొందారు.ప్రముఖ ఔషధ పరిశ్రమలో నూతన ఆవిష్కరణల విభాగంలో శాస్త్రవేత్తగా 21 సంవత్సరాల పాటు ఉద్యోగం చేశారు. ఆయన పరిశోధించి రాసిన సుమారు 45 పరిశోధనా పత్రాలు జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించారు. నవరత్న శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి, రసాయన శాస్త్రంతోపాటు వాస్తు మరియు జ్యోతిష్య శాస్త్రాలలో డాక్టరేట్ చేశారు. వాస్తు మరియు జ్యోతిష్య శాస్త్రం వరుసగా వాస్తు సంప్రదాయంలో 39 సంవత్సరాల నైపుణ్యం కలిగి ఉన్నారు. ఇప్పుడు వీరమనేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ వాస్తు సైన్సెస్, ఇనిస్టిట్యూట్ ఫర్ ఇండియన్ ట్రెడిషనల్ ఆర్కిటెక్చర్ (ఐఐటిఏ) స్థాపించి దేశ విదేశీయులకు వాస్తును నేర్పిస్తున్నారు.

భారతీయ సాంప్రదాయ, ఆధునిక వాస్తు శాస్త్ర సూత్రాలు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా అనుసరిస్తున్నారు. పురాతన భారతదేశంలో దాని శాస్త్రమూలాన్ని తీసుకొని 'సైన్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్'గా ఉద్భవించింది. ఇది గ్రామ, పట్టణ, నగర నిర్మాణాలతో పాటు నివాస, వ్యాపార,




వాణిజ్య, పరిశ్రమల నిర్మాణాలలో ఉపయోగిస్తారు. వేదకాలములో పరాశరుడు గర్గునుకి, గర్గుడు బ్రూహదర్థకు, తరువాత విశ్వకర్మకు బ్రహ్మావాస్తు సూత్రాలను అందించారని తెలుస్తుంది. అటువంటి శాస్త్రకళలో రాణించడం, శాస్త్రీయ విధానాన్ని ప్రస్తుత అవసరాలకు ఉపయోగించటము కొద్దిమందికి మాత్రమే అవకాశం ఉంటుంది. వారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన డా॥ వీరమనేని వేణుగోపాల్ రావు ఒకరు. వాస్తు సూత్రాలలోని శాస్త్రీయతను అర్థం చేసుకొని విజ్ఞానాన్ని గృహనిర్మాణంలోనూ, సమస్యల పరిష్కారం ఉపయోగించటంలో జాతీయ, అంతర్జాతీయ వేదికల నుంచి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. దాదాపు 72 సన్మానాలు పొందారు. మెరుగైన జీవనం కోసం శాస్త్రీయ వాస్తు ద్వారా పరిష్కారం అందించటంలో ఉత్సాహభరితమైన ఆర్కిటెక్ట్స్, సివిల్ ఇంజనీర్లు, ఇంటీరియర్ డిజైనర్లకు ఈ అద్భుతమైన జ్ఞానాన్ని హైదరాబాద్‌లోని తన ఇనిస్టిట్యూట్‌లో సౌకర్యాలు కల్పించటం ద్వారా దేశ, విదేశీయులకు అందిస్తారు.

భారతదేశంలోని ప్రధాన పట్టణాలు, నగరాలలో మరియు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 36 దేశాల ప్రజలకు వాస్తు, జ్యోతిష్యశాస్త్రంలో విలువైన సలహాలందిస్తున్నారు. సాంప్రదాయ, అధునాతన

వాస్తుసూత్రాల ప్రకారం నివాస, వ్యాపార, వాణిజ్య మరియు పరి శ్రమల కోసం కొత్త భవనాల ప్రణాళికను ఇచ్చునప్పుడు పంచభూతాలు, 16 దిశలు, 32 ద్వారాలను మరియు 45 దైవిక శక్తులను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. పంచభూతాల సమతుల్యత సిద్ధాంతాన్ని, 'సరైన స్థలంలో సరైన కార్యక్రమాలు' అనే సూత్రాన్ని ఉపయోగించటం ద్వారా ప్రస్తుత భవనాలలో వాస్తు లోపాలను సరిదిద్దడం ద్వారా అనుభవిస్తున్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఆరోగ్యం, సంపద, సంబంధాలు మరియు వృత్తి, వ్యాపార పరమైన సమస్యలకు ఉత్తమ పరిష్కారాలను అందిస్తున్నారు. జ్యోతిష్కులు, వాస్తుశిల్పులు, భవన నిర్మాణ నిపుణులకు, సివిల్ ఇంజనీర్లు, ఇంటీరియర్ డిజైనర్లకు మరియు వాస్తును వృత్తిగా ప్రారంభించాలనుకునే వారికి సాంప్రదాయ మరియు శాస్త్రీయ వాస్తు శాస్త్రాలను 6 రోజులలో పూర్తిగా నేర్చుకునే విధంగా శిక్షణ అందిస్తున్నారు.

**వ్యాపార / వాణిజ్య అవసరాలకు ప్రత్యేక సలహాలు:**

- కంపెనీ/వ్యాపార సంస్థలకు పేర్లను సూచించడం.
- వ్యాపారం/విజిటింగ్ కార్డ్ డిజైన్ & లోగో డిజైనింగ్‌లో సహాయం.
- డిస్‌ప్లే బోర్డులు&బ్రోచర్‌లతో సహా మార్కెటింగ్ సామాగ్రి రూపకల్పన.
- వ్యాపార భాగస్వాములు, యజమాని & ఉద్యోగుల మధ్య అనుకూలతలను సరిచూడుట.
- వాస్తు సూత్రాల ప్రకారం కార్పోరేట్ కార్యాలయం రూపకల్పన.
- ఉద్యోగుల ఉద్యోగి బాధ్యతలు బట్టి కార్యాలయాలలో పనిచేయడానికి స్థల నిర్ణయం.
- వ్యాపారస్థులు/పారిశ్రామిక వేత్తల పేర్లు&పుట్టిన తేది ఆధారంగా వ్యాపార అనుకూలతను సూచించడం.
- వ్యాపారాన్ని ప్రారంభించడానికి తగిన తేదీలు&సమయాలను సూచించడంలో సహాయం చేయడము.
- వ్యాపార సమస్యలకు, వ్యాపారంలో పురోగతికి ఉత్తమ పరిష్కారాలను అందించటం.




శ్రద్ధాంజలి

మీరు మమ్మల్ని వదిలి వెళ్ళి సంవత్సరం గడుస్తున్న
ఇంకా మా తలంపులలో మీరు సజీవంగానే ఉన్నారు.
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం...
చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం...
మీరే మాకు మార్గదర్శి... మాకు వెలుగు నిచ్చి జీవన జ్యోతిగా
ఆఖరి వరకు దారి చూపావు. అలసి సొలసిపోయి
విశ్రమించిన మీ పాద పద్మాలకు
మా హృదయ పూర్వక అశ్రునివాళులు అర్పిస్తూ...

భార్య : జువ్వాడి విమలాదేవి
ఇరుకుల్ల గ్రామం, కరీంనగర్ మండలం & జిల్లా

స్వర్గీయ జువ్వాడి పాపారావు
జననం: 13-5-1933
మరణం: 15-12-2018

### చెదరని ఆత్మవిశ్వాసం – తరగని ఉత్సాహం ...

# వెలమ ఆణిముత్యం గండ్ర స్మిత



*సామాన్య, మధ్య తరగతి కుటుంబంలో పుట్టి, అత్తవారింటి గడపతట్టి, ఆత్మవిశ్వాసమే ఆలంబనగా, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ, భర్త సహకారం, అందించిన ప్రోత్సాహం, తరగని ఉత్సాహంతో శ్రీమతి గండ్ర స్మిత ఫార్మసీ రంగంలో పిహెచ్‌డి పూర్తి చేసింది. ప్రతిష్టాత్మక జెఎన్‌టియూ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డినందుకొన్న శ్రీమతి స్మిత మరట్వాడ మిత్ర మండలి ఫార్మసి కళాశాల పుణెలో బోధకురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తుంది. ఈ సందర్భంగా శ్రీమతి స్మిత మహారాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని రాజీవ్ గాంధీ సైన్స్ అండ్ టెక్నాలజీ కమీషన్‌కు సమర్పించిన పరిశోధనా పత్రానికి తాను పనిచేసే కళాశాలకు గ్రాంటు వచ్చేలా చేయడం విశేషం. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం కళాశాల చరిత్రలో గ్రాంటు సాధించిన ధీరవనిత శ్రీమతి గండ్ర స్మిత.*

శ్రీ గండ్ర రంగారావు, శ్రీమతి అరుణ దంపతుల కుమార్తె శ్రీమతి గండ్ర స్మితకు ఫార్మసీ రంగంలో పరిశోధన చేయాలనే తపన ఉండేది. అయితే ఒక పక్క తల్లిగా,భార్యగా, బోధకురాలిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే తన లక్ష్యసాధన దిశగా వడివడిగా అడుగులు వేసింది. భర్త శ్రీ దినకర్ ఇచ్చిన ప్రోత్సాహం శ్రీమతి స్మితను కీర్తి శిఖరాలను చేరేటట్లు చేసింది. ఫార్మసీలో పనిచేసిన ఆమె జెఎన్‌టియూ నుండి ఫార్మసీలో పిహెచ్‌డి పూర్తి చేసింది. ఫార్మసీ రంగంలో పరిశోధన చేయడమంటే ఒక ఛాలెంజింగ్ లాంటిది. అది కూడా వివాహానంతరం పూర్తి చేయడం ఎంతో క్లిష్టమైనది. మహారాష్ట్ర మిత్ర మండలి ఫార్మసీ కళాశాల పుణెలో ఉద్యోగంలో చేరిన అనంతరం మహారాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని రాజీవ్ గాంధీ సైన్స్ అండ్ టెక్నాలజీ కమీషన్‌కు కళాశాల ద్వారా సమర్పించిన పరిశోధనా పత్రానికి స్పందించిన ఆర్‌జిఎస్‌టిసి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకోసం గ్రాంటు మంజూరి చేసింది.కళాశాలకు వన్నె తెచ్చిన శ్రీమతి గండ్ర స్మితను కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. శ్రీమతి స్మిత భర్త శ్రీ దినకర్ హైదరాబాద్‌లోని మల్టీనేషనల్ కంపెనీలో పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు అక్షర, రుత్వికలున్నారు. శ్రీమతి స్మిత సోదరి అమెరికాలోని నార్త్ కరోలినాలో స్థిరపడింది. ఈ గ్రాంటు సాధించిన స్మిత తన అంతరంగాన్ని వివరిస్తూ నా తల్లి ఒడే మొదటి బడి అని చెప్పింది. మా తల్లి శ్రీమతి అరుణ నేర్పిన నైతిక విలువలు, క్రమశిక్షణ వల్లే తానీ విజయం సాధించానని ఉద్వేగంగా చెప్పిన శ్రీమతి స్మిత వెలమ జాతిరత్నం. వీరు సాధించిన విజయాన్ని ఐవా కార్య వర్గం, వెలమ వైజయంతి అభినందించింది.●

## అమెరికాలోని ప్రతిష్టాత్మక ఆస్టిన్ విశ్వవిద్యాలయం టెక్సాస్‌లో ఎంబిఏ ప్రవేశం పొందిన బి. శ్రీగౌతమి



ప్రతిష్టాత్మక గౌతమీ విద్యాసంస్థల అధినేత, సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన శ్రీ బోయినిపల్లి లక్ష్మణ్‌రావు, గౌతమీ విద్యాసంస్థల ప్రిన్సిపల్, డైరెక్టర్ శ్రీమతి రజనీ దంపతుల కుమార్తె శ్రీగౌతమి ప్రపంచస్థాయి 18వ ర్యాంకు సాధించి యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఆస్టిన్‌లో రెండేళ్ళ కాలపరిమితికి సంబంధించిన ఎంబిఏ కోర్సులో ప్రవేశం పొందింది. ఈ కోర్సు పూర్తి చేయడానికి విశ్వవిద్యాలయం నుండి 60వేల డాలర్ల స్కాలర్‌షిప్‌ను పొందిన ఘనత కూడా శ్రీగౌతమికి దక్కించుకొంది. అంతకుముందు పోస్టుగ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్‌లో ప్రతిష్టాత్మక ఐఎస్‌బిలో సీటు సాధించిన శ్రీగౌతమి తన సీటును రద్దు చేసుకుంది. వెలమఆణిముత్యం శ్రీ గౌతమిని వెలమవైజయంతి అభినందిస్తుంది. విద్యావేత్తల కుటుంబంలో జన్మించిన శ్రీగౌతమికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐవా కార్యవర్గం ఆకాంక్షిస్తుంది.●

**Classic Den**
INTERIROR DECORATORS
9849098808 / 040-66833330
H.NO: 6-3-712/116, PANJAGUTTA,
OPP: NEXT GALLERIA MALL.

D'DECOR®
Furnishings

Curtains
Mattress
Carpets
Sofa Cloth
Wall Papers
Roller Blinds
Frosted Films
Window Blinds
PVC Floorings
Vertical Blinds
Roman Blinds
Artificial Grass
Wooden Flooring
Sun Control Films
Motorized Curtains

# IN LOVING MEMORY



**Sri Kalvakuntla Anantha Laxmikantha Rao** B.com., L.L.B.

**Special Public Prosecutor & Legal Adviser (ACB) Retd.**

(D.O.B.: 25 - 06 - 1932 D.O.D.: 28 - 01 - 1997)

*Unflinching in your principles*
*Untiring in your devotion to work*
*Uncompromising in your ideals*
*You stood tall in the world of achievers*
*Caring loving father your memory will live on forever*

## Professor Kalvakuntla Jeevan Rao & Family Members


**KALVAKUNTLA**

Villa 12 A, Giridhari Villa Onyx, Kismatpur,
Rajendranagar, Hyderabad - 500 086
9652596105 / 9948043048 / 040-29888277




**RNI NO. APTEL/2002/8960** **BOOK-POST** **PRINTED MATTER**

**If Undelivered Please Return to:**
**VELAMA VAIJAYANTHI**
**ALL INDIA VELAMA ASSOCIATION**
3-6-432, Himayath Nagar,
Hyderabad - 500 029.
Ph: 2763 7694